# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారము , సెప్టెంబర్ 27, 2003

11వ శా. స. XI స. వాల్యూం -- II నంబరు -- 2

శక సంవత్సరము - 1925, ఆశ్వీజము - 5

**SATURDAY, THE 27th SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- II No. - 2**
**5 - Asvin , 1925 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| | | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| | | |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | | |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పదకొండవ సమావేశము : ఆరవరోజు )**

**శనివారము, సెప్టెంబరు 27, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(అనుబంధము - 1)

3. సభా సమక్షంలో పెట్టిన పత్రములు

4. లఘు చర్చ

కృష్ణానది జలాలపై చర్చ

--------::---------

## సభా కార్యక్రమము

(కృష్ణా జలాలపై చర్చ జరగాలని, బిగ్‌బాస్‌పై విచారణ చేయాలని కాంగ్రెసు సభ్యులు పాంప్లెట్లు ప్రదర్శిస్తూ అంతరాయం కలిగించారు.)

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం): కావాలని ఇది ప్రొలాంగ్ చేస్తున్నారు. వాళ్లకు కృష్ణా జలాలపై మాట్లాడాలనే ఆలోచన లేదు.

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Sri K. Hari Babu and others regarding the manufacture of fake bio-chemical fertilizers, pesticides and shortage of seeds in the State has been disallowed.

డా. కె.హరిబాబు(విశాఖపట్నం)ః వరంగల్‌లో నకిలీఎరువులు, నకిలీ విత్తనాలు, పురుగుమందుల గురించి ఈనాడు పేపరులో పట్టుబడిన తరువాత దాడులు చేశారు. విత్తనాల కరువు వల్ల రాష్ట్ర రైతాంగ నాయకులు ఆత్మహత్య చేసుకున్నారు. విత్తనాల శాఖా మంత్రి గారు దీని గురించి ప్రకటన చేస్తామన్నారు.

(అంతరాయం)

శ్రీ ఎమ్.ధర్మారావు(హన్మకొండ)ః నకిలీ మందులు, నకిలీ విత్తనాల గురిచి ఈనాడు పేపరులో పుంఖానుపుంఖాలుగా ప్రతి రోజు వస్తున్నా అధికారులు స్పందించడం లేదు.

MADAM SPEAKER: Let us go to Question-Hour. After that there is Short Discussion on Krishna Waters. Please co-operate with the Chair.

శ్రీ అయ్యాజి వేమ, మానేపల్లి (నగరం)ః ప్రభుత్వం వెంటనే స్పందిచి దీని మీద స్టేట్‌మెంట్ ఇప్పించాలి.

శ్రీ ఎం. ధర్మారావుః రాష్ట్ర ప్రభుత్వం దీని గురించి ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్ః ఈ రోజు కృష్ణా జలాలపై చర్చ ఉంది. క్వశ్చన్ అవర్ అయిన తరువాత.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి(ప్రొద్దుటూరు)ః వాట్ అబౌట్ బిగ్ బాస్?

డా. కె.హరిబాబుః వరంగల్ కేంద్రంగా నకిలీ పురుగుమందులను, విత్తనాలను నిరాటంకంగా తయారు చేస్తున్నారు. రైతులను తక్షణమే ఆదుకోవాలి.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ)ః నిన్నటి తీర్మానం గురించి చిన్న క్లారిఫికేషన్.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః అధ్యక్షా, ............

(అంతరాయం)

MADAM SPEAKER: Please co-operate with the Chair. After Question-Hour let us take up Discussion on Krishna Waters.

శ్రీ ఎమ్.ధర్మారావుః నకిలీ పెస్టిసైడ్స్‌ను పత్రికల వారు పట్టుకునే వరకు ప్రభుత్వానికి తెలియదా? దీని మీద వెంటనే స్పందించి కోట్లాది రూపాయలు, లక్షలాది రూపాయలు యధేచ్ఛగా మార్కెట్ చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోదు? దీని మీద వెంటనే ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ఈ బాధలను చూసి భారత కిసాన్ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల రెడ్డి గారు ఆత్మహత్య చేసుకున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి దీని గురించి స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్ః నిన్న కూడా క్వశ్చనవర్ లేదు. Let us now go to Question-Hour.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః స్మాల్ క్లారిఫికేషన్ . రెజల్యూషన్‌కి శాంక్టిటీ రావాలంటే యునానిమస్‌గా పోవాలి. Yesterday's Resolution is very important. We want to seek clarifications. How could you pass that Resolution? What is the sanctity to that Resolution when 50% of the Members opposed it?

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి(మడకశిర)ః నిన్నటి రోజున చేసిన రెజల్యూషన్ గురించి చిన్న క్లారిఫికేషన్.

మేడమ్ స్పీకర్ః మీరు అడిగేది అడిగారు. వారు చెప్పేది చెప్పరు. దటీజ్ ఆల్‌రెడీ ఓవర్. ప్లీజ్ కోపరేట్ విత్ ది ఛైర్. నిన్ననే ఆ బిజినెస్ అయిపోయింది. Now, let us go to Question-Hour. After Question-Hour let us go to Discussion on Krishna Waters. Please co-operate. మనకు ఇంకా రెండు రోజులే ఉంది. ఇంకా కృష్ణా వాటర్ పైన, డ్రౌట్ పైన చర్చించాలి. ఇలా అయితే ఏమి చేయాలి?

శ్రీ పి.లక్ష్మణ్ః దేశానికే ఆద ర్శవంతమైన తీర్మానం ప్రవేశ పెట్టాము. ప్రతిపక్షాలను అడగకుండానే చేశారు. ఎలాగండీ? సుప్రీంకోర్టు జడ్జి చేత .................

(అంతరాయం)

శ్రీ ఎమ్.ధర్మారావుః రైతులు ఇబ్బంది పడుతున్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పెస్టిసైడ్స్‌పై వెంటనే ప్రభుత్వం చేత స్టేట్‌మెంట్ ఇప్పించాలి.గత మూడు మాసాల నుండి ఇవన్నీ పత్రికల వారు బయట పెట్టే వరకు ప్రభుత్వానికి తెలియ కుండా ఉంది.

ఉ.8.40

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః ఈ వెన్ వరల్డ్ బ్యాంక్ వారు కూడా చెబుతున్నారు. కరప్షన్ మీద ఫై ట్ చేయమని అంటున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చింది. We want clarification from the Government.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అపొజిషన్ ఎందుకు ఉంది? మేము సూచన ఇస్తాము. వారు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. ఏదేదో చేస్తున్నారు. చిన్న అమెండ్‌మెంట్ సూచిస్తాము. It is not controversial.

SRI K.R. SURESH REDDY: We want to seek a small clarification from the Government. The World Bank is your Bible. It also said. It has come in 'The Times of India'. The World Bank says that there is wide-spread corruption. We will seek a small clarification. It is a very important issue.

MADAM SPEAKER: It is already over. Now, let us go to Question-Hour. Please co-operate with the Chair. క్వశ్చనవర్ అయిన తరువాత కృష్ణాజలాలపై చర్చ చేద్దాము. Resolution is already passed. That is over. It is not unanimous. It is voice-vote. Yesterday's business is over. Now, let us take up Question-Hour. After that we will take up discussion on Krishna Waters. Please co-operate with the Chair.

శ్రీ ఆర్. శ్రీనివాసు (మిర్యాలగుడ): నీళ్లన్నీ సముద్రం పాలు, నిధులన్నీ తెలుగుదేశంపాలు. అసెంబ్లీలో ఏమి చర్చ జరుగుతుందని రాష్ట్రం అంతాచూస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం అంతా చూస్తున్నారు. ప్రజలకు నీళ్లు ఇవ్వరా? చెప్పండి. ఈ రాష్ట్రాన్ని సస్పెన్స్ సినిమా చూసినట్టు ఉంది.

శ్రీ పి.లక్ష్మయ్య: ఇంకా 45 నిమిషాలుంది. బిగ్‌బాస్ గురించి చెప్పమనండి.

MADAM SPEAKER: Please co-operate with the Chair. Let us go to Question-Hour. After that let us take up Discussion on Krishna Waters. Please co-operate. Please resume your seats.

శ్రీ ఆర్.శ్రీనివాస్:మీరు మమ్మల్ని కోప్పడితే ఎలా? స్పీకర్‌గారు ఏమి చేస్తారా అని ప్రజలంతా చూస్తున్నారు.

శ్రీ కాగిత వెంకట్రావు:అధ్యక్షా, కృష్ణా జలాల మీద వారికి ఇంట్రస్ట్ లేదు. కృష్ణా జలాల మీద మాట్లాడకుండా చేయడం కోసం ఇలా చేస్తున్నారు. ................

శ్రీ గద్దె బాబురావు(చీపురుపల్లి):అధ్యక్షా............

(అంతరాయం)

డా. కె.హరిబాబు: ఇది రైతుల సమస్య . దీని మీద స్టేట్ మెంట్ ఇవ్వమనండి.

శ్రీ ఆర్.శ్రీనివాస్: నీళ్లన్నీ సముద్రం పాలు, నిధులన్నీ తెలుగుదేశం పాలు.

శ్రీ ఎన్.శివప్రసాద్(సత్యవేడు): వాళ్లే పెద్ద బిగ్‌బాస్‌లు . (కాంగ్రెసు సభ్యులనుద్దేశించి)

(ఈ సమయంలో తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ కాగిత వెంకట్రావు, శ్రీ గద్దె బాబురావు మొదలైన వారు పేపర్ కటింగ్స్ చూపిస్తూ బిగ్‌బాస్ ఎవరో చదువుకోండి అని అన్నారు.)

MADAM SPEAKER: Please co-operate. Let us go to Question-Hour.

శ్రీ ఎమ్.ధర్మారావు : మీ పేపర్ కటింగ్స్‌ను స్పీకర్‌గారికి పంపించండి.

శ్రీ కాగిత వెంకట్రావు: స్పీకర్ గారికి మేము పంపించాము. మీరు కూడా పంపించండి.

శ్రీ ఎమ్.ధర్మారావు : మేము కూడా పంపించాము. రికమండ్ చేయించండి.

శ్రీ ఆర్.శ్రీనివాస్:నీళ్లన్నీ సముద్రం పాలౌతున్నాయి. నిధులన్నీ తెలుగుదేశం పాలౌతున్నాయి.

(ఈ దశలో కాంగ్రెసు సభ్యులు షేమ్ అని అరిచారు.)

SRI N. RAGHUVEERA REDDY: Who is Big Boss? Let the Government say.

ఉ.8.50

(అంతరాయం)

MADAM SPEAKER: Please co-operate with the chair.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్): మేడమ్, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

డా. కె. హరిబాబు: అధ్యక్షా, ప్రభుత్వ స్పందించాలి, నిన్న విత్తనాల కొంత వల్ల దువ్వూరు గ్రామంలో కృష్ణయ్య అనే రైతు మృతి చెందాడు . ఈ విషయం చాలా తీవ్రమైనది. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

అయ్యాజి వేమ, మానేపల్లి : అధ్యక్షా, మంత్రి గారు వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

యం.ధర్మారావు : మేడమ్, మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

అయ్యాజి వేమ, మానేపల్లి : మేడమ్, మైక్ ఇవ్వండి.

డా. కె. హరిబాబు : వరంగల్‌లో కల్తీ ఎరువుల మీద, కల్తీ పురుగు మందుల మీద ప్రభుత్వం సీజ్ చేసిన ఫ్యాక్టరీల మీద ప్రభుత్వం వెంటనే ఇవ్వాళ స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ప్రభుత్వం స్పందించాలి, స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

SRI N. DIWAKAR RAO(Laxrttipet): Who is Big Boss?

శ్రీ డి. శివరాం(కందుకూరు) : అధ్యక్షా, ప్రజల అవసరాల గురించి మాట్లాడడం వాళ్లకు ఇష్టం లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

శ్రీ ఎన్. దివాకర్ రావు : స్పీకర్ గారు మైక్ ఇవ్వండి.

(ఈ సందర్భంగా రూలింగ్ పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యులు లేచి నిలబడ్డారు)

శ్రీ ఆర్. శ్రీనివాస్ : అధ్యక్షా, తెలుగుదేశం మహిళా సోదరీమణులు లేచి నిలబడ్డారు. నిధులు లేవు, ఏమి లేవు ప్రజలు ఏమి చేయాలి? రాష్ట్రమంతా రాస్తారూకోలు, ప్రజలంతా అట్టుడికిపోతున్నారు.

శ్రీ యం. ధర్మారావు : మేడమ్, మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ ఆర్. శ్రీనివాస్: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రాస్తారూకోలు చేస్తే పట్టించుకునే నాథుడు లేడు. ఎం.ఎల్.ఏ మాట్లాడుతుంటే పట్టించుకునే నాథుడు లేడు. ఏమి చేయాలి? ప్రభుత్వం ఉందా, లేదా అని ప్రజలకు అనుమానం కలుగుతుంది, మంత్రులు ఉన్నారా! లేరా అని ప్రజలకు అనుమానం కలుగుతుంది.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి : మేడమ్, రెండు నిమిషాలు.

శ్రీ యం. ధర్మారావు : మేడమ్, గత మూడు మాసాల నుండి ...

MADAM SPEAKER: Question hour is very important. I will not allow anybody. Please co-operate with the chair.

శ్రీ యం. ధర్మారావు : మేడమ్, మంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

MADAM SPEAKER: Please co-operate with the chair. క్వశ్చన్ అవర్ అయిన తరువాత discussion on the issue of Krishna Water.

DR.M.THIPPESWAMAY(Palamaner): Who is Big Boss?

SRI N.DIWAKAR RAO: Who is Big Boss?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం ): అధ్యక్షా, మా నాయకుడు రెండు సార్లు గెలిచారు. మూడవ సారి కూడా ఇప్పుడు గెలుస్తాడు.

శ్రీ ఆర్. శ్రీనివాస్ : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీలో మంచివాళ్లు ఉన్నారు. కడియం శ్రీహరి గారిని ముఖ్యమంత్రిని చేయమనండి.

శ్రీ యం.ధర్మారావు : ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?

శ్రీ ఆర్ శ్రీనివాస్ : చిత్తశుద్ధి ఉంటే కడియం శ్రీహరిని ముఖ్యమంత్రిని చేయమనండి.

శ్రీ యం.ధర్మారావు : ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా?

శ్రీ ఆర్. శ్రీనివాస్: ఈ రాష్ట్రంలో కల్తీ లేనిదేమిటో ప్రజానీకానికి అర్థం కావడం లేదు. కల్తీ లేనిది ఏమిటో అర్థం కావడం లేదు.

శ్రీ కాగిత వెంకట్రావు: కాంగ్రెస్ పార్టీని క్షమించేదే లేదు.

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : కృష్ణా జలాలపై చర్చ జరగాలి.

శ్రీ ఎన్. దివాకర రావు: కృష్ణా జలాలపై చర్చ జరగాలి మేము డిమాండ్ చేస్తున్నాము.

ఉ.9.00

శ్రీ కాగిత వెంకట్రావుః అధ్యక్షా, కృష్ణా జలాల మీద మాట్లాడే దమ్ము వారికి లేదు.

శ్రీ గద్దె బాబూరావుః  కృష్ణా జలాల మీద మాట్లాడడానికి మీకు భయం .  ఊరకే ఇక్కడ చూపించడానికి మీరు ఆ ప్లేకార్డ్స్ పట్టుకుని మాట్లాడుతున్నారు.

శ్రీ కాగిత వెంకట్రావుః  కృష్ణా జలాల మీద మాకు ఇంట్రెస్ట్ ఉంది, మీకూ ఇంట్రెస్ట్ ఉందా? ఉంటే మాట్లాడదాం, ఇది ప్రజా సమస్య .  నేను కోరేదేమంటే ఈరోజు కృష్ణా జలాల మీద ఖచ్చితంగా చర్చ జరగాల్సిందే.

శ్రీ గద్దె బాబూరావుః  కృష్ణా జలాల మీద చిన్నారెడ్డిగారిని మాట్లాడమని చెప్పండి.

MADAM SPEAKER : I will not allow anybody. Please co-operate with the Chair. Let us go to Question Hour. After Question Hour, let us go for discussion on Krishna Waters. Please co-operate with the Chair.

శ్రీ కాగిత వెంకట్రావుః  కృష్ణా జలాల మీద చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.  కృష్ణా జలాల మీద వివాదాలు సృష్టించి ఈ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు వీళ్లు .  ఖచ్చితంగా ఈరోజు ఈ ఇష్యూ మీద చర్చ జరగాలి.  ఎన్నడూ లేని రాద్ధాంతాన్ని ఈరోజు వీళ్లు సృష్టిస్తున్నారు.

శ్రీ ఆర్. శ్రీనివాస్ః  ఎవరండీ ఈ బిగ్‌బాస్?  బిగ్‌బాస్‌ను తొందరగా ఈ హౌస్‌కు పిలిపించండి.  నిన్న మీరంతా చెప్పారు కదయ్యా మా బిగ్‌బాస్ చంద్రబాబు నాయుడు గారని.

MADAM SPEAKER : Please listen to me. Let us finish first Question Hour and then go for discussion on Krishna Waters. Please co-operate with the Chair.

శ్రీ ఎం . ధర్మారావుః  అధ్యక్షా, రైతులు నష్టపోతున్నారు.  ప్రభుత్వం చేత ఈ నకిలీ మందులకు సంబంధించి ఒక రిప్లై ఇప్పించండి.  రైతులు ప్రభుత్వ సహాయం కోరుతున్నారు.  ప్రభుత్వం స్టేట్‌మెంటు ఇవ్వవలసిన అవసరం వుంది.

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్)ః  అధ్యక్షా, సమయమంతా వృధా అవుతోంది.  ఆ బిగ్‌బాస్ ఎవరో బయట పెట్టండి. పెద్దలు మైకు తీసుకుని మాట్లాడమని చెప్పండి.

MADAM SPEAKER : Please co-operate with the Chair. Already 35 minutes of time is over. Let us go to Question Hour.

SRI. K.R. SURESH REDDY : Madam, let the government react to our proposal. Finally, the government has to react.

శ్రీ ఎం . ధర్మారావుః  అధ్యక్షా, రైతులు ప్రభుత్వ సహాయం కోరుతున్నారు.  ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంటు ఇవ్వాలి.  కనీసం స్టేట్‌మెంటు కూడా ఇవ్వకపోతే ఎలా?  ఉత్తర తెలంగాణా – కరీంనగర్, ఆదిలాబాదు, వరంగల్, నల్గొండ జిల్లా లలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.  నకిలీ మిర్చి విత్తనాలు, నకిలీ బయో పెస్టిసైడ్స్ అక్కడ అమ్ముతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటే ఎలా?  ఈ విషయంపై కనీసం స్టేట్‌మెంటైనా ప్రభుత్వం చేత ఇప్పించండి.

డా. కె. హరిబాబుః  అధ్యక్షా, విత్తనాల కొరత వల్ల రైతులు ఇబ్బందుల పాలవుతున్నారు. విత్తనాల పంపిణీ జరిగిన సమయంలో ఈ కొరత వల్ల తొక్కిసలాట జరిగి అల్లర్లు కూడా చోటు చేసుకున్నాయి. రైతుల సమస్యకు సంబంధించి మొన్న బికెఎస్ లీడర్ వేణుగోపాల్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. రైతుల సమస్యలకు సంబంధించి వ్యవసాయ శాఖా మంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. విత్తనాల కొరత లేకుండా చేస్తామని గతంలో చెప్పారు. వరంగల్‌లో నకిలీ పురుగు మందులు, ఎరువులు తయారు చేసే కార్మాగారాన్ని ప్రభుత్వం మూయించేసింది . అధికారులు ఆ కార్మాగారాన్ని సీజ్ చేయడం జరిగింది. వ్యవసాయ శాఖా మంత్రి దాని మీద స్పందించి ప్రకటన చేయాలని కోరుతున్నాను.

MADAM SPEAKER : According to agenda, after Question Hour, let us go for discussion on Krishna Waters. Please co-operate with the Chair. I will not allow anybody. It is only Question Hour.

శ్రీ ఎం . ధర్మారావుః  ప్రభుత్వం చేత స్టేట్‌మెంటు ఇప్పించండి మేడమ్. అన్నీ నకిలీవి అయితే ఎలా? రైతులు ఎలా బతుకుతారు?

శ్రీ కె. హరిబాబుః  అసలు విషయమేమిటో చెప్పమనండి. క్వశ్చన్ అవర్ తర్వాత ప్రకటన చేస్తామంటే మాకు అభ్యంతరం లేదు.

ఉ.9.10

శ్రీ ఎం. ధర్మారావుః మేడమ్, వ్యవసాయ శాఖ మంత్రిగారు వచ్చారు. రైతుల పట్ల వారికి అపారమైన ప్రేమ ఉంది. చెప్పమనండి.

SRI T. JEEVAN REDDY; Where is big boss?

( బిగ్ బాస్ అండర్‌గ్రౌండ్ అంటు కాంగ్రెస్ పార్టీ సభ్యులు నినాదాలు చెయ్యసాగారు)

(బి.జె.పి కి చెందిన సభ్యులు శ్రీ ఎం. ధర్మారావు, శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి, డా. ఎం.ఎస్. పార్థసారథి, శ్రీ టి. వెంకటరమణా రెడ్డి నకిలీ విత్తనాలు, బయో పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ నుండి రైతులను కాపాడాలి అంటూ నినాదాలు చెయ్యసాగారు.)

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల)ః అమ్మగారూ, ఇది అన్యాయం. ఎంత సేపు నిలబెడతారు?

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఆర్. శ్రీనివాసుః రోజూ కూర్చుంటూనే ఉన్నాము. కూర్చుంటే అపోజిషన్ ఎందుకమ్మా?

శ్రీ ఎం. ధర్మారావుః ప్రభుత్వంతో స్టేట్‌మెంట్ ఇప్పించండి. నకిలీలు తయారుచేసే వారు యధేచ్చగా తిరుగుతున్నారు.

డా. ఎం.ఎస్. పార్థసారథి(కదిరి)ః దీని మీద స్టేట్‌మెంట్ ఇప్పిస్తే, కొంత భయం ఉంటుంది. లేకపోతే విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటారు.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ కానివ్వండి. ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ ఎం. ధర్మారావు: నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు యథేచ్ఛగా మార్కెట్‌లో అమ్ముతున్నారు. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వాలి. కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్‌లలో స్వేచ్ఛగా మార్కెటింగ్ చేస్తున్నారు. కోట్లాది రూపాయలు రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఆదుకుంటుందా? వ్యాపారుల మెడలు వంచి వసూలు చేస్తుందా? ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

డా. ఎం.ఎస్. పార్థసారథి: రైతులకు రు. 1000 వరకూ నష్టం వచే? అవకాశం ఉంది. అన్ని క్రిమినల్ చర్యల కంటే ఇది దారుణమైన క్రిమినల్ చర్య. పార్టీలతో సంబంధం లేదు. రైతుల కోసం చూడాలి. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ ఆర్. శ్రీనివాసు: అంతా అవినీతి మయం అయిపోయింది. ఠాగూర్ సినిమా చూడండి. ఏం జరుగుతుందో తెలుస్తుంది. సి.ఎం గారు ఆ సినిమా చూడాలి. ఒక రోజు అందరికీ చూపించాలని కోరుతున్నాను.

డా. ఎం.ఎస్. పార్థసారథి: నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల నుంచి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ ఎం. ధర్మారావు: రైతులను ఆదుకోవాలి. నకిలీ విత్తనాల నుండి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం ప్రకటన ఇవ్వాలి.

( ఈ దశలో అధికార పార్టీనుండి పలువురు సభ్యులు తమ స్థానాలలో నిలబడి క్వశ్చన్ అవర్ తీసుకోవాలంటూ అడగసాగారు.)

శ్రీ గద్దె బాబూరావు: ఇప్పటికే నాలుగు రోజులయింది. రోజూ ఈ విధంగానే సమయం వృధా అవుతోంది. కృష్ణా జలాల మీద చర్చ ఈ రోజు ఉంది. కృష్ణా జలాలు అంటే వారికి భయం. వారికి ధైర్యం ఉంటే చర్చలో పాల్గొనాలి.

శ్రీఎం ధర్మారావు: ప్రభుత్వాన్ని ప్రకటన ఇవ్వమనండి. రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

( బిజినెస్ జరపాలి అంటూ అధికార పార్టీ సభ్యులు డిమాండ్ చెయ్యసాగారు.)

ఉ.9.20

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి కృష్ణా జలాలపై చర్చ జరగాలి అన్న డిమాండ్)

(అంతరాయం)

డా.ఎమ్.ఎస్. పార్థసారధి:–కృష్ణా జలాలపై చర్చ జరగాలి. దానికంటే ముందు క్రిమినల్ కర్మాగారాల నుంచి రైతులను వెంటనే కాపాడాలి. దీనిపై ప్రభుత్వం వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

(అంతరాయం)

శ్రీ కాగిత వెంకట్రావు:- అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ ఉంది. ప్రజలు అందరూ కృష్ణాజలాల చర్చ గురించి ఎదురు చూస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ ఆర్. శ్రీనివాసు:- కృష్ణా జలాలపై చర్చ జరగాలి.

(అంతరాయం)

(బిజెపి శాసన సభ్యుల నుంచి ''రైతులు లేనిదే రాజ్యం లేదు'' అన్న నినాదాలు)

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి 'బిగ్‌బాస్ రాజీనామా చేయాలి' అన్న నినాదాలు)

(అంతరాయం)

(బిజెపి శాసన సభ్యుల నుంచి ''రైతులను మోసం చేసిన దోషులను శిక్షించాలి. నకిలీల నుంచి రైతులను కాపాడాలి)

(అంతరాయం)

డా. ఎమ్.ఎస్. పార్థసారధి:- టి.డి.పి వారు, కాంగ్రెస్ వారు కృష్ణా జలాలపైన చర్చ జరగాలి అంటున్నారు. మాకు నకిలీ విత్తనాల పైన స్టేట్‌మెంట్ ఇచ్చి తరువాత చర్చ తీసుకోండి.

మేడమ్ స్పీకర్:- క్వశ్చనవర్ జరగాలి కదా.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి ''రైతుల మహిళా జన్మభూమి అంటారు కానీ స్టాంపుల జన్మభూమి, దోపిడీ జన్మభూమి, ప్రజలను దోచుకునే జన్మభూమి, ఇది రాష్ట్రమా, బిగ్ బాస్ బయటకు రావాలి'' అన్న నినాదాలు)

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఆర్. శ్రీనివాసు:- ఒక్క పుల్కాతింటా. రెండు ఇడ్లీలు తింటా, రెండు గంటలు పడుకుంటా. ఇవన్ని ఎవిరికి కావాలి? ఆయన కోట్లకు కోట్లే కాదు, రాష్ట్రాన్నే తింటున్నారు. మీ ముఖ్యమంత్రి ఒక ముఖ్యమంత్రి. మీరు ఎమ్.ఎల్.ఏలు.

(అంతరాయం)

ఉ.9.30

MADAM SPEAKER: The questen hour is over. Now Tea Break for ten minutes.

( The House then adjourned at 9.31 a.m for tea break)

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం 9 గం .56 నిమిషాలకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు )

శ్రీ ఎం .ధర్మారావు : అధ్యక్షా, రైతుల మీద దయ చూపించి, ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : స్పీకర్‌గారూ,

మేడమ్ స్పీకర్ : ప్రొటెస్టా?

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : స్పీకర్‌గారూ, నిన్న సభలో ప్రవేశపెట్టబడిందిగా భావించబడుతున్న తీర్మానం, రాజకీయాల్లో నేరాలను నిరోధించాలని అంటూ ఏకగ్రీవంగా తీర్మానం పెట్టబడి, సభ ముందు ఉంచి తీర్మానం పాస్ చేశామని చెప్పుకుంటున్న తీర్మానం అది ఏకగ్రీవ తీర్మానం ఏమి కాదు. మీరు కూడ స్పెసిఫిక్‌గా చెప్పారు . వాయిస్ ఓటుతో పాస్ అయిందని అనౌన్స్

చేశారు.  సభ ఆర్డర్‌లో లేనప్పుడు ఆ తీర్మానం ప్రవేశపెట్టబడిందని చెప్పారు.  కేవలం ప్రభుత్వం తమ పశు బలంతో తీర్మానం పాస్ చేయించుకున్నదని అనిపించుకున్నది. ఆ తీర్మానం ......

(పశుబలం పద ప్రయోగంపై తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం, అంతరాయం )

పశు బలం అంటే అది ఏ మాత్రం అప్రజాస్వామికం కాదు.  మేము నిన్న చాల సులభతరమైనటువంటి అమెండ్‌మెంట్‌ను ప్రతిపాదించాం.  ముఖ్యమంత్రిగారిని కూడ లోకాయుక్త పరిధిలోకి తీసుకొని వచ్చే కార్యక్రమం చేపట్టవలసిందిగా కోరాం. ఎందుకంటే, మిగిలిన అన్ని రాష్ట్రాలతోపాటు, ప్రక్కనే ఉన్న రాష్ట్ర లోకాయుక్త పరిధిలోకి ముఖ్యమంత్రిని తీసుకొని రావడం జరిగింది. అటువంటి కార్యక్రమాన్ని ఇక్కడ చేపట్టాలని నిన్న కోరడం జరిగింది.  ఎందుకంటే, 'Charity should begin at home' అన్నారు కాబట్టి, మన ఆంధ్రప్రదేశ్  లోకాయుక్త పరిధిలోకి ముఖ్యమంత్రిని తీసుకొని వస్తూ, ఆ తరువాత కేంద్రానికి,  లోక్‌సభ స్పీకర్‌కు ఇటువంటి తీర్మానం ప్రవేశపెట్టబడిందని చెప్పడం సబబుగా ఉంటుందని మేము చెప్పిన మా యొక్క విన్నపాన్ని మన్నించి అమెండ్‌మెంట్ తీసుకొనిరానందుకు నిరశనగా, సుప్రీంకోర్టు జడ్జి ఎంక్వయిరీ యొక్క  టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లోకి కేవలం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన స్టాంపుల కుంభకోణమే కాకుండా, ఆ ఎంక్వయిరీ పరిధిలోకి పిపిఎల అవినీతి, బిగ్‌బాస్‌కు సంబంధించిన అవినీతి, అట్లాగే మద్యం కొనుగోలుకు సంబంధించిన అవినీతి, కాకినాడ పోర్టు కుంభకోణం, ఇండియా సిమెంట్‌కు సంబంధించిన అవినీతిని కూడ సుప్రీంకోర్టు జడ్జి ఎంక్వయిరీ పరిధిలోకి తీసుకొనే వచ్చే విధంగా చర్యలు తీసుకోనందుకు నిరశనగా ......

ఉ.10.00

సుప్రీం కోర్టు జడ్జితో విచారణ ఈ రాష్ట్ర పరిధికి లిమిట్ చేయకపోవడానికి నిరసనగా ఇంత పెద్ద ఎత్తున అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కున్న ముఖ్యమంత్రి  ఇంత జరిగినప్పటికీ ఇప్పటికైనా రాజీనామా చేయకపోవడానికి నిరసనగా కాంగ్రెసు శాసనసభా పక్షం వాకవుట్ చేస్తున్నాం.

( కాంగ్రెసు పక్షానికి చెందిన గౌ. సభ్యులందరూ సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :  అధ్యక్షా, నిన్న హోం మినిస్టరు గారికి , రెవెన్యూ మినిస్టరు గారికి, ముఖ్యమంత్రి గారికి నేను స్పష్టమైన అంశాలను వారి ముందు పెట్టి, వివరణ ఇవ్వమంటే కనీసం పరిశీలనకు కూడా పెట్టలేదు.  పైగా ముఖ్యమంత్రి గారి ఆఫీసు నుంచి దుర్వినియోగం  జరిగిన రోగుల, రొష్టుల సొమ్ము గురించి అడిగితే, వారిని సస్పెండు చేశామంటున్నారు.  ఈ పరిస్థితులలో ఈ ప్రభుత్వం స్కాముల ప్రభుత్వంగా తయారైంది.  స్వర్ణాంధ్రప్రదేశ్ కాదు, ఋణాంధ్రప్రదేశ్‌గా తయారైంది.  ఈ స్కాములతో ఎవరెవరికి సంబంధాలున్నాయో, దానిని గురించి ప్రత్యేకంగా ఎంక్వయిరీ పెట్టమన్నాం.  మంద బలంతో తోసివేయడం అప్రజాస్వామిక చర్య.  మేము కోరిన విధంగా చర్యలు చేపట్టనందుకు నిరసనగా, ప్రభుత్వం అనుసరిస్తున్న  విధానాలకు నిరసనగా మా సిపిఐఎం  పార్టీ  వాకవుట్ చేస్తోంది.

( సిపిఐఎం  పార్టీకి చెందిన గౌ. సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

## నక్షత్రపు గుర్తుగల మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(అనుబంధము -1)

MADAM SPEAKER: All the Starred Questions and Short Notice Questions are deemed to have been answered.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మేము కూడా మా తరపునుంచి క్లారిఫై చేయాలి. నిన్న డిబేట్ జరిగింది. 3 రోజులు జరిగిన డిబేట్ పైన నేను, రెవెన్యూ మినిస్టరు గారు, ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పారు. వాళ్ల క్లారిఫికేషన్సుకు కంప్లీట్‌గా జవాబు చెబుతామని చెప్పాము. గవర్నమెంటులో ఒక ఇష్యూ పైన ముగ్గురం కలిసి మొట్టమొదటి సారిగా సుదీర్ఘమైన వివరణ ఇచ్చాము. మొన్న వాళ్లు ఆల్‌రెడీ మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. మేము వాకవుట్ చేయాలి, ప్రొటెస్టుకి టైమిస్తారా ఇవ్వరా అంటూ ప్రభుత్వం నుంచి ఏం జవాబు చెప్పినా సరే వారా ఉద్దేశంలో ఉన్నారు. వచ్చిన వ్యక్తులు కనీసం ప్రొటెస్టు చేస్తామని అంటే ఎన్నోసార్లు మీరు అవకాశం ఇచ్చారు. అలా కాకుండా ఈ రోజు క్వశ్చనవరు పోయేంతవరకూ చేశారు. ఎంతో కీలకమైన అంశం కృష్ణా జలాలు. దురదృష్టవశాత్తు ఎప్పుడూ లేనట్లు వాటర్ లేని కారణంగా సమస్యలు వస్తున్నాయి. వాళ్లు ఊరు ఊరు రాజకీయం చేస్తున్నారు. దానిని డిస్‌కస్ చేసుకోవాలని మేము రెడీగా ఉంటే ఈ రోజు వారు వాడే పదజాలం చూడండి. 'పశు బలం' అంటారు. డెమోక్రసీలో మెజారిటీ వచ్చిన సభ్యులు ప్రభుత్వాన్ని ఫాం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఎవరికి మెజారిటీ ఉంటుందో వాళ్లు అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని నడిపించడం జరుగుతుంది. దానిని ' పశుబలం ' అని అంటే వారికి అసలు అర్థమై అంటున్నారా, అర్థం కాకుండా అంటున్నారా? రిపీటెడ్‌గా వాడుతున్న పదం అది. దీనిపైన దయచేసి, గట్టిగా తమరు చెప్పాల్సిన అవసరం ఉందని విన్నవించుకుంటున్నాను.

రెండు విషయాలు అధ్యక్షా. కృష్ణా జలాల విషయానికి సిద్ధంగా ఉన్నాం. వారు 'బిగ్‌బాస్' అంటూ తీసుకొచ్చారు. న్యూస్‌పేపర్సులో చూశాం. రకరకాలైన ఆరోపణలు వస్తున్నాయి. సభ బయట ఉన్న విషయాలు, కాగితాలు పట్టుకు వచ్చి అనుమానాలు క్రియేట్ చేసి, వాటికి వివరణ కోరడం ఎంత వరకూ సమంజసం? బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, పత్రికలలో టీవీలలో చెప్పారు. వాళ్లకు జవాబు చెప్పుకోమనండి. (ఇం లెట్ ..) హౌస్‌కి సంబంధం లేని విషయం తెచ్చి, దానిని ఒక ఇష్యూ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనిని మేము తీవ్రంగా నిరసిస్తున్నాము. ఖచ్చితంగా సభా సమయాన్ని వృథా కాకుండా ఇష్యూస్‌ను చేపట్టాలని మా ఉద్దేశం. కృష్ణా వాటర్సు పైన ఇమీడియెట్‌గా డిసైడ్ చేయండి. చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## సభా సమక్షములో పెట్టిన పత్రములు

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

A copy of the Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh Limited (APTANSCO) for the year 1999-2000, in compliance with Section 619-A(3)(b) of the Complanies Act, 1956.

( ఈ సమయంలో కాంగ్రెసు పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సభలో ప్రవేశించారు.)

## లఘుచర్చ

## కృష్ణానది జలాలపై చర్చ

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు(ముదినేపల్లి) : అధ్యక్షా, ఈ కృష్ణా జలాల విషయంలో ప్రత్యేకంగా కృష్ణా డెల్టా గురించి మాట్లాడుతున్నాను. 1855 సంవత్సరం నుంచి 147 సంవత్సరాల పాటు ఏ విధమైన సమస్యలూ లేకుండా జూన్, జులై మాసాలలో నీరు విడుదల చేస్తున్నారు. 13 లక్షల ఎకరాలలో డెల్టా విస్తీర్ణం ఉంది. దీనిలో వరి, చెరకు పంటలతో బాటు, చేపల చెరువులు కూడా ఉన్నాయి. ఇది 4 జిల్లాలలో, 59 మండలాలలో, 2 కార్పొరేషన్లలో, 10 మునిసిపాలిటీలలో, సుమారు 950 గ్రామాలలో 60 లక్షల జనాభాకు నీటిని అందించడానికి ప్రకాశం బ్యారేజి నుంచి కృష్ణా నది నీరు విడుదల అవుతోంది. వంద సంవత్సరాల ఆనకట్ట వరదలకు దెబ్బ తింటే 1954 లో అప్పుడున్న ముఖ్యమంత్రి ప్రకాశం గారు ఈ బ్యారేజీ నిర్మించడం కోసం ప్రాధాన్యం ఇవ్వడం, అప్పటి వరకూ ఉన్న 10 లక్షల 50 వేల ఎకరాలకు ఒక లక్షా 50 వేల ఎకరాలను కలుపుకుని మొత్తం 13 లక్షల ఎకరాల వరకూ పెరిగింది. 2002-03 సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి 5 వేల కోట్ల రూపాయల పంట నష్టాన్ని రాష్ట్ర రైతాంగం చవి చూసింది.

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

2003-04 సంవత్సరంలో సీజను ప్రారంభమైన 90 రోజులు దాటేక రాష్ట్ర ప్రభుత్వం వారు సెప్టెంబరు 2న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కృష్ణా నదీ జలాల మీద చర్చ వచ్చినపుడు సాగునీటికి ప్రథమ ప్రాధాన్యం కల్పించి, డెల్టా పంటలను కాపాడతామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. కాని డెల్టాలో ఈ రోజు 4 లక్షల ఎకరాలలో వరి నాట్లు వేశారు. ఏడున్నర లక్షల ఎకరాలలో వరి నాట్లు వేయడానికి నారు రెడీగా ఉంది. సాగునీరు విడుదల చేయడానికి జాప్యం చేయడం వల్ల డెల్టాలో రైతాంగం నష్టపోవడమే కాకుండా అక్కడున్న వ్యవసాయ కార్మికులు, కూలీలు, దీని మీద ఆధారపడిన వాణిజ్యం అంతా తీవ్రంగా నష్టానికి గురవుతున్నారు. డెల్టా ప్రాంతంలో ఖరీఫ్‌లో వరి తప్పిస్తే వేరే పంటలేవీ పండవు. కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి ఏర్పాటు చేసి, మచిలీపట్నంలో డెల్టాలో సాగునీటిని విడుదల చేయాలని ఆందోళన చేపట్టారు. 6 రోజులు అఖిల పక్షం వారు నిరాహారదీక్షలు చేపట్టారు.

ఉ.10 .10

డెల్టాప్రాంతం నీటి అవసరాల లభ్యత కొరకు తీసుకోవలసిన జాగ్రత్తను కేంద్రప్రభుత్వంతో మానిటరింగ్ కాబడుతున్న లోకల్ కృష్ణా ట్రిబ్యునల్‌తో డెల్టావారికి సంబంధించిన వాదనలు ఈ సభముందు పెట్టవలసిన అవసరం ఉంది . కృష్ణానదిలో 100 సంవత్సరాల కాల పరిధిలో 75 సంవత్సరాలు మిగులు జలాలు అంచనా చేయడం, 2060 టిఎంసి ల లభ్యం అవుతుందని బచావత్ ట్రిబ్యునల్ లెక్క తీసుకున్న ఈ నీటిని మూడు రాష్ట్రాలకు కేటాయించారు . ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 811, కర్ణాటకకు 734, మహారాష్ట్రకు 584 టిఎంసిలు కేటాయించిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిలలో కృష్ణాడెల్టాకు 181 .2 టిఎంసిలు కేటాయించారు . మొత్తం నీరు అంతా ప్రొటెక్టెడ్ యూజ్ కాగా ఇందులో 80 టిఎంసి నాగార్జునసాగర్ నుండి, 101 . 2 నాగార్జునసాగర్ దిగువభాగం, ప్రకాశం బ్యారేజి ఎగువభాగం పరీహాక ప్రాంతం వర్షపాతం నుండి లభించే నీటిద్వారా లెక్క తీసుకోవాలని బచావత్ ట్రిబ్యునల్‌లో లెక్క తేలింది . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వు నెం . 236/1/10/1989 ప్రకారం నాగార్జున సాగర్ జలాశయం వద్ద రాబోయే ఖరీఫ్ సీజన్ మొదటి 45 రోజులకు అవసరమయ్యే నీటిని నిల్వచేసి జూన్ 1 కి నాగార్జున సాగర్‌లో 525, శ్రీశైలంలో 835 అడుగుల నీటిమట్టం తగ్గకుండా చూడాలని ఖరీఫ్ సీజన్ అవసరాలకు తగినట్లుగా నీటిని విడుదల చేయాలనీ, నీటి వినియోగంలో సాగునీటికి ప్రథమస్థానం, విద్యుత్‌కు ద్వితీయస్థానం ఇందులో ఇవ్వడం జరిగింది . రాష్ట్రప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కూడా జనవరి నుండి మే వరకు విద్యుత్‌రంగానికి ఇచ్చి వేల కొలదీ క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వృధాగా వదిలివేయడం జరుగుతున్నది . ఈ డెల్టా సాగునీటి సమస్యకు ప్రధాన కారణం నాగార్జునసాగర్ దిగువభాగం , ప్రకాశం జిల్లా ఎగువభాగం మధ్య పరీవాహక ప్రాంతంలో నిల్వచేసుకునే ప్రాజెక్టులు చేపట్టకపోతే 1992 ఆగస్టు 2 న చారిత్రాత్మక అఖిలపక్షం విజయవాడలో నిర్వహించినపుడు,

అందులో అప్పుడు జడ పి ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వర రావుగారి అధ్యక్షతన , ఈ రోజున వ్యవసాయ శాఖ మంత్రిగా వున్న వడ్డే శోభనాద్రీశ్వర రావుగారు, బిజెపి జాతీయ అధ్యకుడుగా ఉన్న వెంకయ్యనాయుడు వంటి అనేకమంది పెద్దలు ఆ సమావేశంలో వున్న విషయం ఈ సభ దృష్టికి తెస్తున్నాను . ఆ సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు నిర్మించాలనీ, అందులో రైతాంగం తమవంతు ఖర్చు భాగస్వామ్యం వహించడానికి కూడా సిద్ధపడి రాష్ట్రప్రభుత్వానికి తెలియజేస్తే ప్రయోజనం లేకపోయింది . ఈ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సాంకేతిక, పరిపాలన విభాగం, 1986 లో శ్రీ పి వి నరసింహా రావుగారి ప్రభుత్వం ఉన్నపుడు అన్ని రకాలుగా ఆమోదించింది . అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ 7 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ముందుకు రాలేదు . నాగార్జున సాగర్, శ్రీలం, ప్రకాశం మూడు పూర్తిగా సాగునీటి ప్రాజెక్టులయినప్పటికీ విద్యుత్ శాఖవారు దీనిపై అధికారం చెలాయించుతూ, నాగార్టున సాగర్‌లో 530 అడుగులు, శ్రీ శైలంలో 850 అడుగులు ఉంటే నీటిని విడుదల చేయము అని అనడం, కెసి కెనాల్ ఆయకట్టుకు నీరు ఇచ్చిన తరువాత శ్రీశైలం జల విద్యుత్ ఉత్పత్తి చేయాలనీ, అనేకమంది అనేక రకాలుగా కొత్తవాదనలు చేయడం అనేది ఎంతవరకు సమంజసం అనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టు జల విద్యుత్ ప్రాజెక్టు . పోతిరెడ్డి పల్లి హెడ్ రెగ్యులేటర్స్ ద్వారా 135 సంవత్సరాలుగా తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా సాగుచేయబడుతున్న కెసి కెనాల్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం సమంజసం కాదని మనవిచేస్తున్నాను . దీనిని పరిష్కరించడానికి పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం అత్యంత ఆవశ్యకం అని మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం గురించి చర్య తీసుకుంటామని అన్నారు . కానీ మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తావన ఏ మాత్రం తీసురాలేదని మనవిచేస్తున్నాను . బచావత్ ఆవార్డు ప్రకారం కృష్ణానదిలో వచ్చే అదనపు జలాల వినియోగం మన రాష్ట్రంలోని వ్యవసాయానికి ఇవ్వడం జరిగింది . నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజీ మధ్య వున్న నదీ పరీవాహక ప్రాంతంలో పారే నీటిని నిల్వచేసుకోగలిగితే 45 నుండి 60 టిఎంసి నీటిని నిల్వచేసుకోడానికి అవకాశం ఉంటుంది . ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన కృష్ణా డెల్టాలో అదనంగా ఒక్క ఎకరం కూడా సాగులోకి రాదు . నాగార్జున సాగర్ మీద నీటి వత్తిడి తగ్గించి, కుడికాల్వలో కేవలం జూన్‌లోనే ఖరీఫ్‌పంటకు అవసరమైన నీటిని విడుదల చేసుకునే అవకాశం కలుగుతుంది . ఇంతేకాక రాయలసీమ ప్రాంతానికి కొంత నీటిని విడుదల చేసుకునే అవకాశం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం వలన కలుగుతుందని మనవిచేస్తున్నాను . ఈ పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం వలన 7 గ్రామాలు పూర్తింగా, 6 గ్రామాలు పాక్షికంగా మునిగిపోతాయి . 1244 హెక్టార్ల ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములు మునిగిపోతాయి . ఇందులో ఆస్తులు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించి అనువైన ప్రాంతంలో పునరావాసం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . రాష్ట్ర ఉమ్మడి ప్రయోజనాల దృష్ట్యా అన్ని రాజకీయపార్టీలు నిష్పక్షపాతంగా చర్చించి పులిచింతల నిర్మాణంపై సానుకూల వైఖరి అవలంబించి రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం రు 300 కోట్లు విడుదల చేయాలని కోరుతున్నాను . ఈ నిర్మాణం వలన విలువైన నీరు సముద్రం పాలు కాకుండా రాష్ట్రప్రయోజనాలకు వినియోగించుకోవడానికి వీలుంటుంది . గత 15 సంవత్సరాలలో సుమారు 660 టిఎంసి వృధా అయింది . దీనిని సాగునీటి ప్రాజెక్టులు, నీటి పారుదల అజమాయషీ ,నిర్వహణ, నీటిపారుదల శాఖవారు మాత్రమే నిర్వహించాలని కోరుతున్నాను . విద్యుత్ శాఖకు అవసరమయిన నీటిని, వ్యవసాయ శాఖకు అవసరం అయిన నీటితో సంలీనం చేయాలనీ, రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా లభ్యత కలిగిన నీటిని సద్వినియోగం చేసుకోడానికి ప్రాధాన్యత ఇచ్చి వివిధ ప్రాంతాలలో నీటిని విడుదల చేసే విషయంలో ఒక కార్యాచరణ ప్రకారం నడపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . డెల్టా రైతులు ఇప్పటికీ అయోమయ పరిస్థితిలో వున్నారు . సెప్టెంబరు నెలాఖరు వచ్చింది ఈ రోజు వరకు ఖరీఫ్ నాట్లు వేసుకోవాలా, వద్దా అనే విషయం ప్రభుత్వం తేల్చి అధికారికంగా చెప్పడంలేదు . ఫ్లడ్ వాటర్ రిలీజ్ అయినప్పుడు దానిని త్రాగునీరుకు ఉపయోగించుకోవాలని చెబుతూ, కప్పదాటు వైఖరి అవలంబించుతూ, సాగునీటిపై ఏ విషయం తేల్చకపోవడం ఎంతవరకు సబబు, న్యాయం చేస్తున్నారు అనే విషయం ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది . అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే, ఆ వైపు నుండి గౌరవసభ్యులు వాటర్ ఎక్కడ ఉంది అంటున్నారు . సాగర్‌లో 495.6 అడుగులు నీటిమట్టం ఉంటే నీరు ఇవ్వడం కుదరదు అంటున్నారు . గత 10 సంవత్సరాలుగా చూస్తే దాదాపు 4 సంవత్సరాలలో 495, 491, 488, 485 ఉన్నపుడు కూడా డెల్టాకు నీరు ఇవ్వడం జరిగింది . ఆ రోజు ఇచ్చిన నీటిని ఈ రోజు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు ? అనేక ప్రాంతాలలో

అనేక వత్తిడులు వచ్చి న మీదట కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వడం కుదరదని, మీరు సరిగా మైయన్‌టెయిన్ చేయడంలేదనే వాదన ఈ సంవత్సరం కొత్తగా చేస్తున్నారు . ఇంతకు ముందు ఏ రకంగా ఇచ్చారు, ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారనే విషయం ప్రభుత్వం తేల్చిచెప్పవలసిన బాధ్యత ఉంది . రెండవది కృష్ణా డెల్టాకు సంబంధించి రైపేరియన్ రైట్స్ మాకు ఉన్నాయి . డెల్టా ఈ రోజు ఏర్పడింది కాదు . 150 సంవత్సరాల నుండి కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజి తప్పితే, పైనుండి నీళ్లు వస్తే కృష్ణా డెల్టాలో మాత్రమే పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం జరిగింది .
ఉ.10.20

మిగతా వారందరూ కూడా పైనుంచి క్రింది వరకూ ఎక్కడా ప్రాజక్ట్‌లు కట్టలేదు. అటువంటి 150 సంవత్సరాల చరిత్ర కలిగిన డెల్టావారికి హక్కు లేదనే వితండ వాదన తీసుకురావడం ఎంత వరకూ సబబని నేను ప్రశ్నిస్తున్నాను. వీటినన్నిటినీ దృష్టిలో పెట్టుకుని డెల్టావాసులకు జరిగిన అన్యాయాన్ని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ సంవత్సరం మాకు సాగునీరు విడుదల చేయకపోవడానికి వెనుక వున్న కారణాలను మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తాను. మా జిల్లాలో వున్న వ్యవసాయా శాఖా మంత్రి వడ్డే శోభనాద్రీశ్వర రావు గారు, చీఫ్ విప్ కాగిత వెంకట్రావు గారు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి నడకుదుటి నరసింహారావు గారు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారూ మా జిల్లాకు వచ్చి మీకు నీళ్లు ఇస్తున్నా ము, మీరందరూ పంటలు వేసుకోండి అని ఆగ ష్టు మొదటి వారంలో పత్రికా ప్రకటనల ద్వారా చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా కృష్ణా జిల్లా కలెక్టర్ టెయిల్ ఎండ్స్‌కు కూడా నీరు ఇస్తాము, నాట్లు వేసుకోమని చెప్పారు.

ప్రభుత్వం నుంచి అఫిషియల్‌గా ప్రకటన ఇవ్వకపోయినా వీరందరూ రైతుల నుంచి మంచి మార్కులు కొట్టేద్దామనో, లేకపోతే రైతులు తమ ఊళ్లలోకి రానివ్వరనే భయంతోనో లేక అక్కడకు మళ్లీ వచ్చే ఉద్దేశ్యంతోనో గ్రామాలలో నాట్లు వేసుకోమని చెప్పడం జరిగింది. నాట్లు వేసుకున్నపుడు ఫ్లడ్ వాటర్ వచ్చింది, అప్పుడు కొన్ని చోట్ల నాట్లు వేసుకున్నారు. తరువాత నీరు ఇవ్వమని అడిగితే ఇదిగో ఇస్తున్నాము, అదిగో ఇస్తున్నామని అన్నారు కాని ఇవ్వలేదు. తరువాత 1000 క్యూసెక్కుల నీటిని సాగర్ నుంచి ఇస్తున్నాము, నాట్లు వేసుకోమని అన్నారు. అదెంత పరిణామమో, దానికి ఎన్ని ఎకరాలు సాగవుతాయో బహుశా వ్యవసాయ శాఖా మంత్రిగారికి తెలుసేమో కాని మిగతా వారికి తెలియదు. 1000 క్యూసెక్కుల నీటితో 10000 ఎకరాలు మాత్రమే సాగవుతుంది. అటువంటిది 1000 క్యూసెక్కుల నీటిని ఇస్తాము, 13.40 లక్షల ఎకరాలను సాగు చేసువకోమని చెప్పడం ఎంత వరకూ సబబు ?

రైతులను నాట్లు వేసుకోమని చెప్పారు కాని ఆ విధంగా నాట్లు వేసుకున్న తరువాత ఏ విధంగా వాటికి నీరిచ్చి పరిరక్షించాలనే విషయాన్ని చెప్పలేకపోవడం ద్వారా మొత్తం రైతాంగాన్ని మోసపుచ్చారు. కడియం శ్రీహరి గారు జూలై నెలాఖరులో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. డెల్టా వారికి నీరు ఇవ్వడం కుదరదు, మీరు ఆల్టర్‌నేటివ్ పంటలు వేసుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా కృష్ణా డెల్టా ప్రాంతం వారు ఆల్టర్‌నేటివ్ పంటలు వేసుకోవాలి కాని వరి పంట వేసుకో కూడదని చెప్పారు. కృష్ణా జిల్లా కలెక్టర్ గారు ముఖ్యమంత్రి గారికి వీడియో కాన్‌ఫరెన్స్‌లో విన్నవించారు, డెల్టాలో వరి తప్ప ఇంకేమీ పండే అవకాశం లేదు, అందుచేత తప్పనిసరిగా వరి పంటే వేసుకోవాలని చెప్పారు.

అప్పటికీ సి.ఎం.గారు వినలేదు. అప్పుడు మా అందరి అదృష్టవశాత్తు వ్యవసాయ శాఖ డైరక్టర్ గారు అఫిషియల్‌గా ఒక ప్రకటన చేసారు. కృష్ణా డెల్టాలో వరి తప్ప ఆల్టర్‌నేటివ్ పంట పండే అవకాశమే లేదని చెప్పారు. మరి మా మంత్రిగారు, ఆయన మంత్రిగా వుండడం వల్లనో ఏమో మాట్లాడలేకపోవడం జరిగింది. అగ్రికల్చర్ డైరక్టర్‌గారు ప్రకటించిన తరువాత ముఖ్యమంత్రిగారు అందరితోనూ ఆలోచించి కృష్ణా డెల్టా యొక్క ప్రాధాన్యతను గుర్తించి, వారికి ఆల్టర్‌నేటివ్ పంటలు పండవు

కాబట్టి వారిని వరి వేసుకోమని చెప్పారు. మరి నీరిస్తారా అని అడిగితే నాగార్జునసాగర్‌లో నీళ్లు లేవు, మీరు దేవుడికి దండాలు పెట్టుకోండి, వర్షాలు వస్తే మీకు ఇస్తామని చెప్పారు. రెండవ అఖిలపక్ష సమావేశంలో కూడా సేమ్ మాటలే మాట్లాడారు. వీరు కృష్ణా డెల్టాకు కేటాయించిన పరిమాణం వరి సాగుకు సరిపోక, ఇక తప్పనిసరి పరిస్థితులలో రైతాంగం ఆందోళనా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

సెప్టెంబర్ 10వ తారీఖున కృష్ణా జిల్లా కలెక్టర్ గారు కృష్ణా డెల్టా శాసన సభ్యులతో ఒక మీటింగ్ పెట్టారు. దానికి ఇద్దరు మంత్రులూ, చీఫ్ విప్ కూడా వచ్చారు. 10000 క్యూసెక్కుల నీరు రిలీజ్ చేయకపోతే పంట నష్టపోయే పరిస్థితి వుంది, వారు ఖరీఫ్ వేసుకునే పరిస్థితిని కోల్పోతున్నారు కాబట్టి మీరు నీరు ఇవ్వాలని ఆ మీటింగ్‌లో యునానిమస్‌గా తీర్మానం చేసి ప్రభుత్వానికి వర్తమానం పంపడం జరిగింది. కాని ముఖ్యమంత్రిగారు ఇటలీ వెళుతూ 5000 క్యూసెక్కుల నీటిని మాత్రమే ఇస్తున్నామని చెప్పారు. ఈ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోనూ వున్న ప్రజలు త్రాగునీటికీ, సాగునీటికీ ఇబ్బందులు పడుతూ వుంటే కారు రేసుల కోసం మ్యుమంత్రిగారు ఇటలీకి వెళ్లిపోయారు, ప్రజా సమస్యలను పట్టించుకోలేదనే ఉద్దేశ్యంతో రైతాంగం ఆందోళనకు దిగింది, వారిని సమన్వయ పరచడం కోసం ఆ ఆందోళనలోభాగం పంచుకున్నాము. 6 రోజులు నిరాహార దీక్ష చేయడం జరిగింది.

అప్పుడు ఇరిగేషన్ సెక్రటరీగారు వచ్చి కృష్ణా డెల్టా పరిరక్షణ సమితికి సంబంధించిన నాయకులు పిన్నమనేని కోటేశ్వరరావు గారు, కమ్యూనిస్టు నాయకులు ఎ.వి. గోపాలరావుగారు వెళ్లి సెక్రటరీగారితో చర్చించిన తరువాత, ఆ చర్చలలో 80 టి.ఎం.సి.ల నీటిని కృష్ణా డెల్టాకు కేటాయిస్తున్నాము, ఆ నీటిని మీరు ఎప్పుడంటే అప్పుడు, ఇంజనీరింగ్ అధికారులు ఏ రకంగా నిర్ణయించి ఇస్తారో, ఆ ప్రకారంగా మీకు జిల్లా కలెక్టరుగారు మీకు వర్తమానం పంపిస్తారు, ఆ రకంగా మీకు నీటిని ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దాని పర్యవసానంగా మేము మా దీక్షను విరమించుకున్నాము.

అటు తరువాత ముఖ్యమంత్రిగారు ఇటలీ నుంచి రావడం జరిగింది. అప్పుడు ఆయన సెక్రటరీ గారితో ఏమి మాట్లాడారో తెలియదు కాని, తప్పుడు సమాచారం ఇచ్చారని చెప్పారు. ఆ రోజు ఇరిగేషన్ సెక్రటరీగారు విజయవాడలో చర్చించిన తరువాత, ఏ ఏ నెలల్లో ఎంతెంత పరిమాణంలో నీరు ఇవ్వాలని స్టాటిస్టిక్స్ తయారు చేసి పత్రికల వారికి విడుదల చేస్తే, ఆ రోజున అక్కడ వున్న ఆఫీసర్స్ అందరూ కూడా వాటిని పంపించడం జరిగింది. ఈ కాపీని మీకు పంపిస్తున్నాను. సెక్రటరీగారు అబద్ధమే చెప్పారో లేకపోతే నిజమే చెప్పారో మీరే దీనిని చూసి ఆలోచించండి. ఆ రకంగా ప్రజానీకాన్ని మోసం చేస్తూ 5000 క్యూసెక్కుల నీటిని ఇస్తామని చెప్పారు. 5000 క్యూసెక్కుల నీరు ఇస్తే 50000 ఎకరాలు మాత్రమే సాగవుతుంది కాని ప్రభుత్వం ప్రకటించిన అధికార లెక్కలలో కాని, లేక ఆ ప్రాంతంలో వారు చెప్పే లెక్కల ప్రకారంగా కాని 4.5 లక్షల ఎకరాలలో వరి సాగవుతోంది. 4.5 లక్షల ఎకరాలలో వరి సాగుకు 5000 క్యూసెక్కుల నీరు ఏ రకంగా సరిపోతుంది ? అది సరిపోయే పరిస్థితేనా ? కాదు.

మేము అడిగేది ఏమిటంటే, మీరు ఏదైతే నీరు ఈ రోజున విడుదల చేస్తున్నారో ఆ నీటిని ఇప్పుడు ఆపివేయమని చెప్పారు. ఇప్పుడు ఫ్లడ్స్ వచ్చాయి కాబట్టి గత 2 రోజుల నుంచి సాగర్ నుంచి ఇస్తున్న వాటర్ ఆపివేయమని లెటర్ కూడా పంపించారు. సాగర్ వారికి వాటర్ వస్తోందని చెబితే సరిపోతుంది. దానికి ఒక కాగితం పంపించినందువల్ల రేపు మాకు ఫ్లడ్ వాటర్ ఆగిపోయి డెల్టాలో నీరు కావలసి వస్తే మేము మళ్లీ ప్రభుత్వంతో మొత్తుకుంటే, మీరు మళ్లీ అక్కడ, ఇక్కడ చర్చించి నాగార్జున సాగర్‌కు కాగితం పంపిస్తే, వారు అక్కడ నుంచి నీరు రిలీజ్ చేసి, అది ప్రకాశం బ్యారేజ్‌కు వచ్చి, మా ఛానల్‌లో చేరి, అక్కడ నుంచి టెయిల్ ఎండ్స్‌కు వచ్చేసరికి 6 రోజుల టైమ్ పడుతుంది.

అటువంటి పరిస్థితి రాకుండా ఇరిగేషన్ అధికారులకు పూర్తి అధికారాలు కల్పించి, ఎప్పుడు అవసరమైతే అప్పుడు నీరు విడుదల అయ్యేలా మీరు చర్యలు తీసుకోండి. కృష్ణా జిల్లాలో వున్న ఎస్.ఇ. కి నీటిని విడుదల చేసే అధికారాన్ని ఇవ్వండి.

విద్యుత్‌కు అనుమతి ఇవ్వకండి. విద్యుత్ కోసం నీటిని ప్రత్యేకంగా ఇచ్చినట్లయితే ఆ నీరు విద్యుదుత్పాదన తరువాత సముద్రం పాలవడం తప్ప మరొకదానికి ఉపయోగపడదు, కాబట్టి ఆ విధంగా సముద్రం పాలు చేయకండని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం, మా జిల్లాలో అత్యంత నాటకీయ పరిణామం జరిగింది. వీరు ఈ మధ్య ఇంటింటికీ తెలుగుపాలన అని ఒక కార్యక్రమం పెట్టారు. దానికి సంబంధించి మా ముదినేపల్లి నియోజక వర్గంలో మీటింగ్ ఏర్పాటు చేసారు. ఆ మీటింగ్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు " మీరు మాకు వాటర్ రిలీజ్ చేయకపోతే మీ ఇంటింటికీ తెలుగు పాలన కార్యక్రమానికి రావడం లేదని " చెప్పారు. తెలుగుదేశం పార్టీ మీటింగ్‌లో, కన్వీనర్‌గా వున్న ఎర్నేని సీతాదేవి గారు మాట్లాడుతూ, కడియం శ్రీహరి గారు మంత్రి పదవికి అనర్హుడు, ఆయన తెలంగాణా పక్షపాతి, తెలంగాణా పట్ల పక్షపాత ధోరణితో ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఆ తరువాత మంత్రిగారూ, జిల్లా పరిషత్ అధ్యక్షులూ అక్కడకు వచ్చారు. వారందరూ చెప్పినా కార్యకర్తలు వినలేదు. ప్రభుత్వం ఆ తరువాత అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఆ తరువాత ఎర్నేని నాగేంద్రనాథ్ గారు మాతోపాటు 6 రోజులు నిరాహార దీక్షలో పాల్గొన్న విషయాన్ని కూడా తమరికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
ఉ.10.30

ఎందుకంటే, ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు ఎప్పుడు వచ్చినా కూడా మీరు రాజకీయం చేస్తున్నారనే మాట అంటున్నారు. అప్పుడు కూడా రాజకీయం చేస్తున్నారని చెప్పడం జరిగింది.ఈ మాట అంటున్నారని మేము రాజకీయం చేయకుండా జిల్లాలో ఉన్న అన్ని రాజకీయపార్టీలను పిలిచి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసాము. కమ్యూనిష్టు, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీవారందరూ కూడా చెప్పారు. డెల్టా పరిరక్షణ సమితిలో ఆ రోజు కూడా కార్యక్రమాలు తీసుకున్నాము. ఎక్కడా కూడా రాజకీయం చేయలేదు. ఆగష్టు 9న ప్రకాశం బ్యారేజ్ మీద వెళ్లి సత్యాగ్రహం చేస్తూ ఉంటే 8వ తారీఖున ముఖ్యమంత్రిగారు మా జిల్లా కలెక్టర్‌తో డెల్టాని పరిరక్షిద్దాము, వారందరినీ ఆందోళన చేయవద్దని కలెక్టర్ ద్వారా చెబితే మేము ఆందోళన విరమించుకున్నాము. రాజకీయం చేయవలసివస్తే అసలు విరమించుకోవలసిన అవసరం వచ్చేది కాదు. కానీ ఆ రోజు విరమించుకున్నాము. పర్యవసానంగా కలెక్టర్ మాట తప్పి ముఖ్యమంత్రిగారు ఇస్తాను అన్న నీటిని ఇవ్వలేకపోవడంవల్ల ఆగష్టు 25న బ్యారేజ్ తెరవడం జరిగింది. రైతులందరూ స్వచ్ఛంధంగా ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ ఎవ్వరు కూడా ఉద్యమంలోకి రైతులను తీసుకురాలేదు. ముగించేముందు రెండు విషయాలను అడగదలచాను. మాకు డెల్టాకి రైపేరియన్ రైట్స్ ఉన్నాయా, లేవా? అసలు డెల్టాకి నీరు ఇస్తారా? షెడ్యూల్‌లో ఇస్తారా, ఇచ్చే అవసరం ఉందా, లేదా? ఇచ్చేటట్లయితే జూన్, జూలైలో ఇవ్వాలి, ఆ షెడ్యూల్ చెప్పమనండి. దీనికి సంబంధించి అంటే కృష్ణా జలాల మీద ఏ ప్రాంతానికి ఎప్పుడెప్పుడు నీరు విడుదల చేయాలనే విషయాలకుగాను ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయమనండి. ఈ సెషన్ అయ్యేలోపు 30వ తేదీలోపు ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది.

( అంతరాయం )

శ్రీ కాగిత వెంకటరావు: కృష్ణా జలాలపైన పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సీతాదేవి భర్త చిట్టిబాబుగారు అందరూ అఖిలపక్షంలో ఉన్నారని చెప్పడం జరిగింది. అది అఖిలపక్షం కాదు. కాంగ్రెస్‌పార్టీవారు నిర్వహించుకున్నది. చిట్టిబాబుగారికి మాకు ఏ సంబంధం లేదు. కాబట్టి పార్టీపరంగా చేసిందని అఖిలపక్షమని చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. మీటింగ్ పెట్టిన తరువాత మేము అందరం మీటింగ్ నుండి బయటకు వచ్చిన తరువాత 10 క్యూసెక్స్ వాటర్ కావాలని ఒక రెజల్యూషన్ అందరూ పాస్ చేసిన తరువాత మంత్రిగారు వడ్డే శోభనాద్రీశ్వరరావు, నరసింహారావుగారు, శాసనసభ్యులం, మేమంతా ఉండి తరువాత తెల్లవారు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి పరిస్థితి బాగా లేదు, 2,400 క్యూసెక్స్ వాటర్ సరిపోవడం లేదుఅని అంటే, ముఖ్యమంత్రిగారు నేను చేస్తానని వెంటనే 5,600 క్యూసెక్కుల నీటికి వదలడం జరిగింది. నిరాహారదీక్ష అఖిలపక్షం చేపట్టి ఈ విధంగా రాజకీయం చేసి ఈనాడు రాద్ధాంతం చేసి చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. కావాలనే వారంతా రాజకీయం చేసి

మాట్లాడుతున్నారు. మేము ఏదయితే చెప్పామో, ముఖ్యమంత్రి డెల్టా రైతులను కాపాడతామని చెప్పారు. ఆ విధంగానే కాపాడడం జరుగుతోంది.

( అంతరాయం )

పిన్నమనేని వెంకటేశ్వరరావు: వారికి ఇవ్వదలచుకుంటే తరువాత ఇవ్వాలి. మధ్యలో నా ప్రసంగాన్ని ఆపు చేసి తీసుకోవడం ఏమిటి? డెల్టాలో ఉన్న పరిస్థితి కాగిత వెంకటరావుగారి నియోజకవర్గంలో కానివ్వండి, మంత్రి నరసింహారావుగారి నియోజకవర్గంలోకానివ్వండి ఈ రెండు నియోజకవర్గాల్లో పూర్తిగా 5 శాతం కూడా సాగు కాలేదు. వారు ఏ విధంగా మాట్లాడతారో అర్థం కావడం లేదు. సముద్ర తీర ప్రాంతాల దగ్గరలో ఉన్న మల్లేశ్వరం, బందరు, ముదినేపల్లి మొదలగు నియోజకవర్గాల్లో కొన్ని ప్రాంతాలే కానివ్వండి, అక్కడ నీరు విడుదల చేయకపోతే పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. అక్కడంతా చౌడయ్యే ప్రమాదం ఉంది. అందంతా చౌడు కాకుండా ఉండాలంటే తప్పకుండా ఈ నీరు విడుదల చేయాలి. మచిలీపట్టణం దగ్గర నుండి 40 కి.మీ. వరకూ గ్రౌండ్‌లో వాటర్ అంతా ఉప్పునీరుగా వచ్చింది. ఈవిషయంలో ప్రభుత్వానికి మనవిచేసేదేమంటే, క్రింది నుండి గ్రౌండ్ వాటర్ పోయి ఉప్పు నీరు వస్తోంది కాబట్టి దానిని ప్రత్యేకంగా అరికట్టాలంటే ప్రభుత్వం ఒక ఆలోచన చేసి దీనిని అరికట్టే బాధ్యత తీసుకోవాలి. ఎప్పటికప్పుడు వాటర్ విడుదల చేస్తూ ఉప్పు నీరు లేకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. సముద్ర తీర ప్రాంతాల వారిని కాపాడాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ నాటి వరకూ ప్రభుత్వం నుండి మాకు నాగార్జునసాగర్ జలాశయం నుండి కేవలం 8 టి.యం.సి మాత్రమే విడదుల చేశారు. మిగతా 17 టి.యం.సి. పూర్తిగా మాకు వర్షాధారంగా వచ్చింది. దేవుడు మాకు ఇచ్చింది, కానీ నీరు ఇచ్చి పంటలను రక్షించింది కాదు. ఏది ఏమయినా తరువాత వచ్చే రోజులలో అయినా డెల్టా ప్రాంతాన్ని పూర్తిగా ఆదుకోవాలి. డెల్టాకి ఒక హక్కు ఉంది. రైపేరియన్ రైట్ ఉంది. కాబట్టి ప్రభుత్వం తేల్చి చెప్పవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. రాబోయే కాలంలో డెల్టాకి ఎటువంటి నష్టం జరగకుండా చూసే బాధ్యత ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు తీసుకుంటారని ఆశిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాగిత వెంకటరావు: మా ప్రాంతాలకు నీరు చేరని మాట వాస్తవం. నర్సింహారావుగారి నియోజకవర్గం, నాది, అవనిగడ్డ, నిడువోలు, బందరు డివిజన్లకు 20 రోజుల ముందు నీరు చేరని మాట వాస్తవం. అయితే పైన ఉన్న నియోజకవర్గాల్లో అందరూ సాగు చేయడం వల్ల కొంచెం కొంచెం నీరు క్రిందకు రావడం, ఆలస్యమయిన మాట వాస్తవం. కానీ మా ప్రాంతాల్లో నాట్లు జరగలేదన్న మాట వాస్తవం. ఇప్పుడు అందరూ నాట్లు వేస్తున్నారు. పైన అందరూ వారి కాలువల దగ్గర రాత్రిపగలు ఉండి అక్కడున్న అధికారులను మేనేజ్ చేసుకుని, స్వయంగా, పిన్నమనేని కోటేశ్వరరావుగారు లాక్ దగ్గరకువచ్చి లాక్ దించేసి మాకు వచ్చే నీటిని ఆపుచేసిన పరిస్థితులు ఉన్నాయి. నర్సింహారావుగారు చెబుతున్నారు. పైన వారు స్వార్థం కోసం నాట్లు వేసుకొని కావలసిన క్యూసెక్కుల నీరు తక్కువ పంట ఉన్నా ఎక్కువ నీరు తీసుకొని సాగు చేసుకోవడం జరిగింది. నాకున్న పరిస్థితులు ఏమిటంటే, టైల్ ఎండ్‌లో 100 కి.మీ. కృష్ణా నది నుండి నీరు శివారు భూములకు రావాలి. అక్కడ త్రాగునీటికిగాను కొన్ని చెఱువులు నిండాల్సిన పరిస్థితులు ఉన్నాయి. నిన్నా, ఈ రోజు త్రాగునీరు వెళ్లడం జరిగింది. ఉన్న కరువు పరిస్థితిలో ప్రకృతి కనికరించలేదు. యథార్థ విషయాలు మనం గ్రహించవలసిన పరిస్థితి ఉంది.

ప్రభుత్వం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని, కాంగ్రెస్‌పార్టీ వారు ఒక్కో జిల్లాలోఒక్కో విధంగా నిర్ణయం తీసుకొని యాజిటేషన్స్ చేసినా, ముఖ్యమంత్రి డెల్టా రైతులను కాపాడతామని చెప్పినీరు ఇచ్చిన పరిస్థితి ఉంది. అది అర్థం చేసుకోవాలి. అలా కాకుండా అభియోగాలు చేయడం యదార్థం కాదు. మేము రైతులను కాపాడడానికి సిద్ధంగా ఉన్నాము. మా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం ప్రకారంగా ఈరోజు జరుగుతోంది.

( అంతరాయం )

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు కొంత సరయిన అవగాహన లేక ఫిగర్స్ తప్పు చెప్పారు. ముఖ్యంగా 1000 క్యూసెక్కుల నీరు 1 లక్ష ఎకరాలకు వస్తుంది. ఈ సంవత్సరం మొత్తం జూన్ కానీ, జూలై కానీ రెండు నెలల్లో శ్రీశైలం జలాశయంలోకి 10 టి.యం.సి నీరు కూడా రాలేదు.
ఉ.10.40

ముఖ్యమంత్రి గారు కృష్ణా డెల్టాకి అక్కడ ఉన్న ప్రత్యేక పరిస్థితులో నీరు ఇస్తామని చెప్పాడం జరిగింది. కావాల్సిన నీరు తీసుకోండని చెప్పడం జరిగింది. అప్పటికి మూడు లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు వేశారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని నీరివ్వాలని కోరారు. ప్రతి నీటి బొట్టుని వినియోగించుకోవాలన్న అవసరానికి అనుగుణంగా నీరు విడుదల చేసే కార్యక్రమాన్ని చేస్తున్నారు. చిట్ట చివరి ప్రాంతాలకు నీరు వెళుతోంది. తప్పకుండా డెల్టా అవసరాలు తీరే విధంగా డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోడానికి ప్రభుత్వ పక్షంగా చేయాల్సిన సహాయాన్ని ముఖ్యమంత్రి గారు అందిస్తున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఇంతకు ముందు పిన్నమనేని కోటేశ్వరరావు గారి పేరు తీశారు. నన్ను మాట్లాడనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- 40ని.లకు పైగా మాట్లాడారు. దయచేసి కూర్చోండి.

డా. కె. హరిబాబు:- ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి కృష్ణా జలాల సమస్య చాలా సున్నితమైంది. ఆంధ్ర ప్రదేశ్‌ని అన్నపూర్ణగా మార్చిన కృష్ణా నది నేడు సమస్యల వలయంలో చిక్కుకొంది. పచ్చని పొలాలతో కళ కళ లాడే ఆంధ్ర మాత ఈ రోజు వెల వెలబోతోంది. ప్రకృతి మనని కరుణించ లేదు. వర్షాలు రావడం లేదు. కృష్ణా నది నుండి అనేక సంవత్సరాలుగా మనకు లభించిన నీరు నేడు లభించడం లేదు. ఎన్నడూ లేని విధంగా ఈనాడు మనం సమస్యలను ఎదుర్కొంటున్నాము. మన రాష్ట్రంలో ఆధునిక దేవాలయంగా భావించే శ్రీశైలం ప్రాజెక్టు కానీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కానీ, ప్రకాశం బ్యారేజీ క్రింద ఉన్న లక్షలాది ఎకరాలు కృష్ణా నదిపై ఆధారపడి ఉన్నాయి. అక్కడి నీటి సమస్య ఉంది. శ్రీశైలం నుండి తెలుగుగంగ, తుంగభద్ర నుండి రాజోలీబండ డైవర్షన్ స్కీమ్, కె.సి. కెనాల్ నుండి కానీ, ఎస్.ఆర్.బి.సి. కానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులను చూస్తున్నాము. ఈ సమస్యకి కారణమేమిటి? దీనికి ఎవరు బాధ్యులు ? దీనికి రాజకీయ కారణాలు కారణమా? ప్రకృతి వైపరీత్యం కారణమా? అన్న విషయాలను పెద్దగా వివరించాల్సిన అవసరం ఇప్పుడు లేదని భావిస్తున్నాను.

అధ్యక్షా, కృష్ణా నదికి సంబంధించిన విషయాలను పరిశీలిద్దాము. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ తో పోలిస్తే, కృష్ణానదికి 260 టిఎమ్‌సి ల నీరు ఏ విధంగా పంచుకోవాలా అని ఒక అంగీకారరానికి వచ్చాయి. మహారాష్ట్ర ప్రాంతంలో 960 టిఎమ్‌సిలు ఉత్పత్తి అయితే, ఆ రాష్ట్రానికి కేటాయింపు జరిగింది 560 టిఎమ్‌సిలు. మహారాష్ట్ర నుండి దిగువన ఉన్న కర్నాటక వదిలివేసిన నీరు 400 టిఎమ్‌సిలు ఎగువ నుండి 400 టి.ఎమ్.సి.లు కర్నాటక రాష్ట్రం నుండి వస్తే , ఆ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే నీటి పరిమాణం 760 టి.ఎమ్.సి.లు, 1100 టి.ఎమ్.సి.లు కర్నాటకకు వస్తే, బచావత్ ట్రిబ్యునల్ ద్వారా కేటాయించింది 740 టి.ఎమ్.సి.లు. 460 టిఎమ్‌సి లు ఆంధ్ర ప్రదేశ్‌కి వదలాల్సి వచ్చింది. ఎగువ నుండి 460 టి.ఎమ్.సి.లు వస్తే, మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 360 టిఎమ్‌సిలు, కలిపి రాష్ట్రంలో వాడుకొనే నీటి పరిమాణం 800 టి.ఎమ్.సి.లు ఔతుంది. భీమ, కృష్ణా, తుంగభద్ర నదుల ద్వారా కర్నాటక నుండి రాష్ట్రంలో రావలసిన నీటి పరిమాణం 460 టి.ఎమ్.సి.లు. ఈ 460 టి.ఎమ్.సి.లు

వస్తే, మన రాష్ట్రంలో వర్షాల ద్వారా వచ్చిన 360 టి.ఎమ్.సి.లను ఉత్పత్తి చేసుకొంటే ఈ 800 టిఎమ్‌సిలు దాదాపుగా 23 ప్రాజెక్టుల క్రింద ఏ విధంగా ఎంత కేటాయించుకోవాలి, ఏ విధంగా ఉపయోగించుకోవాలని నిర్ధారణై ఉంది.

ఎగువన ఉన్న కర్నాటక నుండి రావాల్సిన 460 టిఎమ్‌సి ల నీరు రావడం లేదు. వర్షాల వల్ల ఉత్పత్తి చేసుకొనే 340 టిఎమ్‌సి లు మన రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదు. ఇది ప్రధానమైన సమస్య. మనం ఎదుర్కొంటున్న సమస్యలు చాలా సున్నితమైనవి. నీరు ప్రధానమైనది. ప్రతి ప్రాంతానికి నీరు రావాలి. కానీ ఇది జరగలేదు. నీరు కావాలని కోరడంలో తప్పులేదు. రాష్ట్ర శాసనసభ, జుడీషియస్‌గా న్యాయంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఆలోచించినప్పుడు మూడు సూచనలు చేయదలచుకొన్నాను.

నీరు తక్కువగా ఉన్నప్పుడు, నీటి ఎద్దడి ఉన్నప్పుడు, వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు, నీటిని ఎట్లా ఉపయోగించుకోవాలా అని ఆలోచిస్తే, మొట్ట మొదటి ప్రియారిటి అన్ని ప్రాంతాలకు మంచి నీటి సమస్య లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. జనవరి, ఫిబ్రవరి, మార్చి ఏప్రియల్ మాసాల్లో అన్ని ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయాలంటే, 50 టిఎమ్‌సిల నీటిని, మంచి నీటి అవసరాలకు ఉపయోగించుకొన్న తరువాతనే మిగతా వాటికి ఉపయోగించుకొవాలి. రెండవ సూచన ఏమంటే, ఈ రోజు చాలా ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చేయాలి. కొన్ని డ్యామ్ లకు సంబంధించిన ప్యారా మీటర్స్ ఉంటాయి. శ్రీశైలం రిజర్వాయర్ యొక్క ఫుల్ లెంథ్ లెవల్ 880 అడుగులు ఉంది. పూర్తి నిలువలో 308 టిఎమ్‌సి ల నీటి నిలువ సామర్థ్యం ఉంది. 25.9.2003న ఉదయం ఆరు గంటలకు నేను శ్రీశైలం రిజర్వాయర్ నీటి మట్టం యొక్క రీడింగ్‌ని ఇంటర్‌నెట్ ద్వారా పరిశీలిస్తే 836.78 అడుగుల ఎత్తు నీటి మట్టం ఉంది. 308 టి.ఎమ్.సి.లు ఉండాల్సిన రిజర్వాయర్ కెపాసిటీ అయితే, మనకు ఉన్న నీరు 111 టి.ఎమ్.సి, డెడ్ స్టోరేజీ లెవల్ 834 అడుగులు ఉంది. ఇది మెయింటేన్ చేస్తే ఆ రిజర్వాయర్‌లో మనం నిలువ చేసుకొనే నీరు 40 టి.ఎమ్.సి.లు. దీని వాడుకోగలిగితే, ఈ రోజు శ్రీశైలంలో అందుబాటులో ఉన్న నీరు 71 టి.ఎమ్.సి.లు. నాగార్జున సాగర్‌ని పరిశీలిస్తే, జలాశయ మట్టం 595 అడుగులు ఉంటే , అక్రాస్ ది రిజర్వాయర్ 403 టిఎమ్‌సిలు ఉండాల్సి ఉండగా, ఈ రోజు నీటి మట్టం యొక్క ఎత్తు 495.5 అడుగులు ఉంది. కాలువల్లోకి నీరు వదలడానికి 510 అడుగులు ఉండాలి.
ఉ. 10.50

160 టిఎమ్‌సిలు, డెడ్ స్టోరేజ్ కెపాసిటీలో ఉండాలి. ఈ రోజు ఉన్న నీళ్లు 178.9 టిఎమ్‌సిలు . అంటే శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ లెవల్ పైకి ఉన్న నీళ్లు 71 టిఎమ్‌సిలు. నాగార్జున సాగర్‌లో మనం వాడుకోవడానికి అవకాశం ఉన్నటువంటి నీళ్లు 20 టిఎమ్‌సిలు మాత్రమే ఉంది. సుమారు 91 టిఎమ్‌సిలు ఈ రోజు మనకు వాడుకోవడానికి అవకాశం ఉంది . అందులో డెడ్ స్టోరేజ్ కెపాసిటీతో మినిమం డ్రా డౌన్ లెవెల్స్ రిజర్వాయర్సుకు ఉన్నాయి. ఇందులో డెడ్ స్టోరేజ్ లెవెల్స్‌ను మనం ఏ విధంగా అయినా కాపాడుకోవలసిన అవసరం ఉంది. రానున్న రోజులలో అసలు వర్షాలు పడకపోతే, వచ్చే సంవత్సరానికి మంచి నీళ్ల సంగతి కూడా మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి డెడ్ స్టోరేజ్ కెపాసిటీ సిస్టం విషయంలో మినిమం డ్రా లెవల్ విషయంలో కూడా ప్రభుత్వం ఒక జ్యుడిషియల్ ఆలోచన చేయవలసిన అవసరం ఉందని నేను సూచన చేస్తున్నాను.

అలాగే రాయలసీమ ప్రాంతం విషయానికొస్తే, ఈ రోజు శ్రీశైలం రిజర్వాయర్ తెలుగు గంగలోకి నీళ్లు వదలడానికి అవసరమైన కనీస మట్టం అయినా రానందున రాయలసీమకు త్రాగు నీటి అవసరాలు తీర్చేందుకు ప్రయత్నాలు చేయాలన్న విషయం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి . పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా కెసి కెనాల్‌కు నీళ్లు ఇవ్వడమా, లేకపోతే మరొక రకంగా ఈ రాయలసీమ ప్రాంతానికి త్రాగు నీరు ఇవ్వడానికి అవకాశం ఉందో లేదోనన్న అవకాశాలను పరిశీలించడమా? ఆ విధంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది .

ఈ రోజు మనకు ఎగువ రాష్ట్రం నుంచి నీరు వచ్చే సమస్య ఎదురవుతున్నది. జలాశయాలకు సంబంధించిన , అంగీకరించబడిన సూత్రాలు, ఏ రిజర్వాయరులో అయినా సరే పూర్తి నిలువ మట్టం 2/3 వంతు మాత్రమే. లెవెల్ స్టోరేజ్ కెపాసిటీకి ఉంచుకునే ఆనవాయితీ ఉంది కానీ నూటికి నూరు శాతం పైన రిజర్వాయరులో నీరు ఉంచుకొని లోయర్ స్టేట్స్‌యొక్క హక్కులను హరించి నీళ్లు కిందకు వదలక పోవడం చాలా తప్పిదం అవుతుంది. ఈ విషయం మీద మనం చాలా సీరియస్‌గా ఆలోచించవలసి ఉంది. మన రిజర్వాయర్‌లలో ఉన్న నీటి మట్టాలకు సంబంధించిన విషయాలను నేను మీ దృష్టికి తెస్తున్నాను. ఈ విధంగా నీళ్లు తక్కువగా ఉంటే కర్ణాటకలో ఉన్నటువంటి ఆల్‌మట్టి లో వారి యొక్క రిజర్వాయరులో ఎఫ్ఆర్ఎల్ 1705 అడుగులు అయితే మొన్న నేను చూసిన వివరాల ప్రకారం ఆరోజు ఆల్‌మట్టిలో 1704.81 అడుగులు నీటి సామర్థ్యం ఉంది . దాని యొక్క పూర్తి కెపాసిటీ 129 టిఎమ్‌సిలు అయితే అందులో ఈ రోజు ఉన్న నీటి కెపాసిటీ 128.66 టిఎమ్‌సి లు. అంటే నూటికి నూరు శాతం వారు నీటిని వారు అక్కడ నిల్వ చేసుకొన్నారు. ప్రాజెక్ట్ కింద ఉన్న ప్రాంతాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నపుడు జనరల్లీ యాక్సెప్టెడ్ ప్రిన్సిపల్ ప్రకారం రిజర్వాయరులో నీటి మట్టం ఏ విధంగా ఉండాలి, ఎంత ఉండాలన్న దాని మీద కేంద్ర జల సంఘం చెప్పిన విధంగా, ఆ సూత్రాలను , గైడ్‌లెన్స్‌ను ఈ రాష్ట్రంలో పాటించే విధంగా ఈ రోజు మనం ఒత్తిడి తేవలసిన అవసరం ఉంది. ఈ విషయమై ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

అలాగే నారాయణపూర్‌లో ఫుల్ రిజర్వాయర్ లెవెల్ 1615 అడుగులు అయితే , డ్రాన్ కెపాసిటీ 37 టిఎమ్‌సిలు అయితే దాని లెవల్ మొన్న 25 వ తేదీ నాటికి 1610 అడుగులు ఉంది. డ్రాన్ స్టోరేజ్ 30.9 టిఎమ్‌సి లు ఉంది. కాబట్టి ఈ విధంగా నిండు సామర్థ్యంతో అక్కడ రిజర్వాయర్స్ ఉన్నాయి. 2/3 వ వంతు లెవల్ స్టోరేజ్ కెపాసిటీని వారు ఉంచుకునే విధంగా మనం ఆ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు రావలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? మన రాష్ట్రంలో సుమారుగా 200 కి.మీ దూరంలో కృష్ణా నదిలో నీరు లేక ఎండిపోతూ ఉంటే, 180 కి.మీ. ప్రక్కన ఉన్నటువంటి గోదావరి నదిలో నీరు వృధాగా సముద్రంలో కలసి పోతున్నది. కృష్ణా నదిలో ఉన్న నీటిని 90 శాతం ఈ రోజు మన ప్రజల అవసరాలకు ఉపయోగించుకో గలుగుతుంటే, ఈ రోజు గోదావరి నదిలో మనకు కేటాయించబడిన 1480 టిఎమ్‌సి నీటిలో 30 శాతం కూడా రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోలేక పోతున్నాము. ఆ 1480 టిఎమ్‌సిల నీటిలో ఈ రోజు మనం 700 టిఎమ్‌సిలకు మించి నీటిని ఉపయోగించుకోకుండా, ఇంకా 780 టిఎమ్‌సిల నీటిని సముద్రంలోకి వదిలే పరిస్థితి ఉంది. ఇదేగాక గోదావరి నదికి ఈ రోజు వరద రూపంలో వచ్చిన నీటిని , ఇంతకు ముందు నేను 1000 టిఎమ్‌సిలు అని చెప్పాను. ఈ సంవత్సరం మొన్నటి వరకు అంటే 15 రోజుల క్రితం వరకూ కూడా 1800 టిఎమ్‌సిల నీరు సముద్రంలోకి వృధాగా పోతూ ఉంటే మన కడుపు ఉసూరుమంటోంది. మరి ఎందుకు ఈ వ్యత్యాసం? ఈ విధంగా రాష్ట్రంలో ఈ ప్రధాన నదులలో ఒక నదిలో నీటిని 90 శాతం ఉపయోగించుకుంటూ ఉంటే, మరొక నదిలోని ఉన్న నీటిలో 30 శాతం కూడా మనం ఉపయోగించుకోవడం లేదు. 1800 టిఎమ్‌సిల నీరు సముద్రంలోకి పోతోంది.

ఒక ప్రక్క నీరు లేక ప్రజలు అలమటిస్తూ ఉంటే , ఒక ప్రక్క గోదావరిలో నీరు వరద రూపంగా వృధాగా సముద్రంలోకి పోతూ ఉంటే ప్రజల ఆలోచనలు ఏ విధంగా ఉంటాయో ఒకసారి మనం అర్థం చేసుకోవాలి. అందువల్ల ఈ విషయమై నేను ప్రభుత్వం దృష్టికి తెస్తున్నది ఏమంటే వృధాగా సముద్రంలోకి పోతున్న నీటిని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఏ విధంగా ఉపయోగించుకోవాలన్న ఆలోచన మనకు ప్రధానమైనది. ఆ ఆలోచన ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారం చూపించగలదని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టుల ద్వారా ఈ నదుల నీటిని ప్రజల అవసరాల కోసం పూర్తిగా ఉపయోగించుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం అందుకుగాను రాబోయే కాలంలో యాక్షన్ ప్లాన్ ను తయారు చేసేందుకు ప్రయారిటీస్ తప్పనిసరిగా ఇచ్చేందుకు దృష్టి కేంద్రీకరించాలి. ఆ విధంగా ఆలోచన చేస్తారా? భావితరాల ప్రయోజనం కోసం కొంత మంది ప్రాంతీయ సమస్యలను సృష్టించడానికి ప్రయత్నం చేసినా, ప్రాంతీయ విభేదాలు ఈ నీటి

వినియోగంలోకి తీసుకు వచ్చినా దయచేసి దీర్ఘ కాలిక ప్రయోజనాల దృష్ట్యా దయచేసి నీటిని ప్రక్కన పెడదాము. ఈ గోదావరి నీరు సద్వినియోగం కోసం తప్పనిసరిగా ఒక విధమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ధవళేశ్వరం వద్ద వృధాగా పోతున్న నీరు ప్రాంతీయ సమస్యలను తీసుకు రాదు. పోలవరం దగ్గర పోతున్న నీరు ఏ ప్రాంతానికి మనం ఉపయోగించినా అది ప్రాంతీయ సమస్యకు దారి తీయదు. ఎందుకంటే దిగువ వచ్చే నీటిని మళ్లీ మనం ఎగువకు తీసుకు పోవడం సాధ్యం కాదు. ఈ రోజు ధవళేశ్వరం వద్ద, పోలవరం వద్ద వృధాగా సముద్రంలోకి పోతున్న నీటిని వినియోగించుకునేందుకు మనం తప్పని సరిగా ఆలోచించి ఒక కార్యాచరణ ప్రణాళికను తీసురావలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాలకు అవసరాలను తీర్చే అవకాశం ఉంటుంది పోలవరం ప్రాజెక్టు ద్వారా ఎగువ ప్రాంతం అయినటువంటి తెలంగాణా, పశ్చిమ గోదావరి, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల నీటి అవసరాలను మనం తీర్చే అవకాశం ఉంది. అంతే కాదు ఈ రివర్ బేసిన్ వాటర్ ట్రాన్స్‌ఫర్ విషయంలో మనం దృష్టి పెట్టాలి ఆ విషయంలో ప్రాంతీయ సమస్యలు ప్రక్కన పెట్టి మన తెలుగు ప్రాంతాల యొక్క , ఆంధ్ర ప్రదేశ్ యొక్క అవసరాలన్నింటి దీర్ఘ కాలిక ప్రయోజనాల దృష్ట్యా మనం నీరు ఉపయోగించుకుని ముందుకు పోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

పోలవరం, ఇచ్చంపల్లి ద్వారా ఈ రోజు కృష్ణానదీ సమస్యను తీర్చడానికి అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం మన అందరి ముందు పెట్టిన నదీ అనుసంధాన ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఇచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టుల గురించి అనేక సంవత్సరాలుగా మనం మాట్లాడుతున్నాము. నిధుల లేమి కారణంగా , లేకపోతే అంతర్ రాష్ట్ర వివాదాల వలన మనం ముందుకు వెళ్లలేక పోతున్నాము. ఒక వేళ ఇచ్చంపల్లి, పోలవరం ఈ రెండూ కూడా అనుసంధాన ప్రాజెక్టులలో భాగం అయితే అంతరాష్ట్ర సమస్యలను తీర్చగలిగిన పరిస్థితి కేంద్ర ప్రభుత్వం కల్పిస్తే, నిధుల లేమిని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి తీర్చగలిగే పరిస్థితి వస్తే తప్పని సరిగా రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఒక సదవకాశంగా తీసుకుని, ఈ ప్రాజెక్టుల నిర్మాణం కొరకు ముందుకు పోవలసిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను.

కొన్ని అభిప్రాయ భేదాలు ఉంటే ఉండవచ్చు. అనుసంధాన ప్రాజెక్టు ఉపయోగం కాదనే అభిప్రాయం చాలా మందికి ఉండి ఉండవచ్చు. దీని వల్ల కొంత మందికి నష్టం జరుగుతుందని, కొంత మందికి ఉపయోగపడుతుందని చర్చ ఉండవచ్చు. అన్ని చర్చలను దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం , వృధాగా సముద్రంలోకి పోతున్న నీటిని ఉపయోగించుకునేందుకు గాను ప్రణాళిక సిద్ధం చేయవలసిన అవసరం ఉంది. అలాగే ముఖ్యమంత్రి గారు కర్ణాటకకు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రితో విషయం చర్చించి మన రాష్ట్రం యొక్క ప్రయోజనాలను పరిరక్షించడం కోసం, 50 టిఎమ్‌సిల నీటిని విడుదల చేయాలని కోరారు. వారి నుంచి సానుకూల స్పందన వచ్చింది. నీటి విషయంలో చర్చలు కొనసాగించి, మన రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడం కోసం అవసరమైతే కర్ణాటకతో మాట్లాడిన పరిస్థితి ఆసరా తీసుకుని 50 టిఎమ్‌సి నీటిని మన రాష్ట్రంలోకి తీసుకు వచ్చి రాష్ట్ర ప్రజల నీటి అవసరాలు, త్రాగునీటి అవసరం కోసం, సాగు నీటి అవసరాల కోసం ఏ విధంగా ఉపయోగించుకోగలమన్న ఒక మంచి నిర్ణయంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను.

ఉ.11.00

మీరు ఇచ్చిన నోటులో మరొక విషయాన్ని ప్రస్తావిస్తాను. నీరు మనం ఇవ్వలేనప్పుడు వరి పంట బదులు ప్రత్యామ్నాయ పంటలు వేయడం, ఆరుతడి పంటలు వేయాలి. 90 శాతం సబ్సిడితో మేము విత్తనాలు ఇస్తున్నామని చెప్పారు, చాలా సంతోషకరం . ఐ.డి. క్రాప్పు వినియోగానికి , వేయడానికి పనికిరాని కొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి కాబట్టి వాటిని కూడా ప్రత్యేక దృష్టితో తీసుకోండి. ఐ.డి. క్రాప్పు వేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఐ.డి. క్రాప్పు ప్రోత్సహించవలసిన అవసరం

వుంది. ఐ.డి. క్రాప్పుకు కూడా పనికి రాని నేలలు ఉన్న కొంత ప్రాంతం దృష్టితో ఆలోచించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈ విత్తనాల సమస్యల్లో నేను సభ దృష్టికి ఒక అంశాన్ని తీసుకొని వస్తున్నాను. మొన్న కడప జిల్లాలో ప్రొద్దుటూరు దగ్గర దువ్వూరు గ్రామంలో విత్తనాల విషయంలో ఒక రైతు మరణించారు. ఈ యొక్క విషయం చూసిన భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరెడ్డిగారు గత 20 సంవత్సరాలుగా వివాహం చేసుకోకుండా రైతుల సమస్యల మీద పోరాటం చేస్తూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ప్రచారికగా వుంటూ రైతాంగ ఉద్యమంలో పాల్గొనే వ్యక్తి. వారికి బలహీనమైన మనసత్వంలేదు. ఇవాళ రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో రైతులు అనుభవిస్తున్న కష్టాలను, వారియొక్క బాధలను చూసి మొన్న ఉదయం ప్రొద్దుటూరు పట్టణంలో ఒక లాడ్జీలో పురుగు మందు త్రాగి ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి ఏర్పడింది. నేను మంత్రిగారికి మనవిచేసేది రైతాంగానికి విత్తనాలను సబ్సిడీ మీద అందరికి అందుబాటులో ఉంచి విత్తనాలు కొరత లేకుండా చేసి నకిలీ విత్తనాలకు తావు లేకుండా చేయాలి. వేణుగోపాలరెడ్డిగారు తన జీవితాన్ని ఏ రైతాంగం శ్రేయస్సుకై ప్రాణాలు అర్పించారో, వారికి నివాళులు అర్పించే విధంగా విత్తనాలు కొరత లేకుండా కల్తీ మందులు సమస్య లేకుండా రైతాంగం సమస్యలను రాయలసీమలో పరిష్కారం కోసం దృష్టి పెట్టాలని నేను కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన నోట్ ప్రకారం చూస్తే నీరు లభ్యత అతి తక్కువగా వుంది. తక్కువగా ఉండడంవల్లనే మేము అవసరాలను తీర్చలేకపోతున్నాము ఈ తప్పు మాది కాదుఅంటున్నారు. ఇది ఇంప్లైడ్ మీనింగ్. వర్షాలు కురవకపోవడంవల్లనే అన్నట్టుగా నోట్‌లో వుంది. ప్రభుత్వాన్ని నేను తమరి ద్వారా కోరేది ఏమిటంటే నీటికి సంబంధించిన నిర్వహణ విషయంలో వారు తీసుకొన్నటువంటి చర్యలు వారు ఎంత చెప్పిన ప్రాజెక్టు అధికారులు మరొకరు, మరొకరు చెప్పినామని చెప్పేసి అంటున్నారు. ఆ ప్రాజక్టు అధికారులు నీటికి సంబంధించిన ఒక సమగ్రమైన వ్యవస్థను తయారు చేసి నీటి వృధాను కాపాడడానికి తోడ్పడుతున్నారా? లేదా? అనేది ఏ ఒక్క రోజు ఆలోచించకపోవడం, ఇది చాలా దురదృష్టకరం . అవసరం లేనప్పుడు నీరు వెళ్లిపోతూనే వుంటాయి, అవసరం ఉన్నప్పుడు మాత్రం అదే కాలువలో నీరు రాదు, ఎట్లా వుంది రాష్ట్ర ప్రభుత్వం తీరు మాదగ్గర చెబుతూ వుంటారు. ఒక అమ్మ ఎండా కాలం రోజుల్లో ఏకులు ఒడికింది అట వాన కాలం రోజుల్లో పత్తి తీసింది అట. ఈ ప్రభుత్వం నీటి నిర్వహణ విషయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంవల్ల ఈ రకమైన నీటి ఎద్దడి వస్తోంది. బయట రాష్ట్రాల నుంచి నీటి వివాదం, మనం నీటి నిర్వహణ లోపాలను గమనించకపోవడం చాలా బాధాకరం . ప్రత్యేకంగా దీనికి సంబంధించిన అంశం తమరు చెప్పాలి. ఈ రోజు అల్లాడుతున్నటువంటి కృష్ణా బ్యారేజికి సంబంధించిన రైతులు నాట్లు వేయకముందే సముద్రంలోకి నీరు కలిసిపోయింది. మీరు కాలువల్లోకి నీరు వదిలినట్లు ఘనంగా చెప్పారు. ఆ నీరు కాలువులకు కాదు సముద్రంలోకి పోయాయి. ఇది దేవుడు తప్పువల్ల సముద్రంలోకి పోయినాయా, రైతులు చేసుకొనే తప్పువల్ల పోయినాయా? అప్పుడు ఉన్నటువంటి తాతారావుగారు చెప్పారు. విజయవాడ విద్యుత్ కేంద్రానికి ఇస్తునటువంటి నీటికి సంబంధించి దీనిని వి సర్కిల్ చేయడం కోసం లిప్టు పెట్టండి, ఆ వృధాగా పోయే నీటిని కాపాడుకోవచ్చునని ఎప్పుడో చెప్పినారు. మేము ఇంకా మైనర్ పాలనలో ఉన్నామని చెప్పుకోవద్దు అండీ, మెజారిటి వయస్సు వచ్చింది, 20 సంవత్సరాలు దాటి పోయింది. అందరి కంటే ఎక్కువ కాలం పరిపాలన చేశానని మన ముఖ్యమంత్రిగారు ఘనంగా ప్రకటించారు. ఆ వృధా నీటిని కాపాడవలసిన బాధ్యత ఎవరిది? ఈ నీటి వృధాని ఎవర్నా బయట రాష్ట్రాల నుంచి వచ్చి కాపాడుతారా? దీనిని కాపాడమని పలుమార్లు ఈసభ ద్వారా చెప్పాము. కాని ప్రభుత్వానికి మాత్రం అసలు పట్టనేపట్టలేదు . ఎండిపోతే మాత్రం ఏదో పద్దతిలో ఆపత్‌బంధువులుగా చేస్తున్నామని నటన తప్పా నీటి వృధాని కాపాడటంలో విఫలం అయినారని చెప్పకతప్పదు. దీంట్లో ఉన్న కొన్ని అంశాలను గమనిస్తే నీటి వృధాకి కారణం ప్రాజెక్టుల్లో పూడికలు తీయలేకపోవడం, నీటిని నిల్వచేసుకొనేంత నిల్వ చేసుకోకపోవడం కారణం అని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి, అధికారుల దృష్టికి ఎంతసేవు ఇంకుడుగుంటలు తీయడం, చలమల్లో పూడికతీసే కార్యక్రమాల్లో ప్రొక్లైన్ ఎక్కి ఫోటోలు దిగడం తప్ప. వర్షాల సీజన్‌లో వచ్చిన నీటిని ఆపుకోడానికి ఆలోచన జరగలేదు. ఆ ఆలోచన జరిగివుంటే ఇంకా బాగుండేది. ఇప్పటి పరిస్థితులలో ఈ ప్రాజెక్టులకు సంబంధించి శంఖుస్థాపన

ఆర్భాటం తప్ప ప్రాజెక్టులు పూర్తి చేసిన పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. శంఖుస్థాపనలు డబుల్, త్రిబుల్ చేస్తున్నారు. ఈ పరిస్థితిని మనం గమనించకపోవడంవల్లనే ఈ రోజు అనేక రకాలుగా గొడవలు వస్తున్నాయి. సాగు నీరు కోసం, త్రాగు నీరు కోసం జిల్లాల మధ్యన, రాష్ట్రాల మధ్యన రక్తపాతం సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. ప్రత్యేకంగా రాజోలిబండ నీటికి సంబంధించి మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలకు సంబంధించినంతవరకు ప్రభుత్వం ఏమి ఆలోచించింది. అసలు ఆ సమస్య రావడానికి కారణం ఏమిటో లోతుగా వెళ్లి ఆలోచించిరా? కర్నూలు పట్టణానికి మంచినీరు ఇవ్వాలి. గాజులదిన్నె ప్రాజెక్టు క్రింద వేలాది ఎకరాలు పంట నాశనం అవుతుంటే మరి మనం ఎటు పోతున్నాము. ఈ రైతాంగానికి సంబంధించిన విషయంలో ఆలోచిస్తున్నట్టు లేదు, ప్రత్యామ్నాయ ఆలోచన వుండాలా? లేదా? ప్రాజెక్టుల క్రింద మొత్తం విస్తీర్ణానికి ఒక పంటకు నీరు గ్యారెంటీ చేయాలనే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మొదటి నుంచి ఈసభ ద్వారా తెలియచేశాము. దానికి మీరు ఏ రకమైన ఆలోచన చేస్తున్నారు చెప్పండి. మిగులు నీటికి సంబందించి కొత్త ప్రాంతాలకు తరలించడానికి వీలువుంది, కరువుతో అల్లాడే వానికి నీరు ఇవ్వడానికి వీలువుంది. దాని కోసం ఏ రకమైన ప్రయత్నం చేస్తున్నారు చెప్పండి. రాష్ట్రంలో కృష్ణా జలాల్లో వాడకం తక్కువ చేసుకొని కృష్ణా జలాలు పైన వాడుకోవడానికి వీలు ఉన్నటువంటి పరిస్థితి వుంది. దుమ్ముగూడెం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా? సోదరుడు హరిబాబుగారు చెప్పినట్టు 1800 టి.ఎం .సి. నీరు సముద్రంలోకి పోయింది. గత సంవత్సరం లక్ష ఎకరాలకు సరిపోయే నీరు సముద్రంలో కలిసింది. మీరు ఊరు, ఊరు తిరిగి మమ్ములను ఏమి చేయమంటారు అయ్యా దేవుడు వర్షం ఇవ్వడం లేదని చెబుతున్నారు. దేవుడు వర్షం ఇవ్వకుండానే నీరు పోతుందా సముద్రంలోకి అంతా. ఉ.11.10

మీ వైఫల్యంవల్ల పోయింది. ఈరోజు దుమ్మగూడెం మన రైతాంగానికి, ప్రజలకు ఒక వరంగా ఉన్నది. ఆనాడు నాగార్జునసాగర్ కట్టినప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ ఒక మాట చెప్పారు. ప్రాజెక్ట్‌లు దేవాలయాలని అన్నారు. ఈ దేవాలయాలపైన ఏదైనా స్వర్గం ఉందా? ఉంటే ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? గత సంవత్సరం నీరు సముద్రంలోకి పోయాయి, ఈ సంవత్సరం కూడా పోతున్నాయి. ఏడు కోట్లమందిని గోదావరి జలాల్లో ముంచి తీశామంటున్నారు. మొత్తం రాష్ట్రంలోనే ఎనిమిదిన్నర కోట్లమంది ఉన్నారు. డబుల్ లెక్కలు ఏమైనా వచ్చాయేమో మాకు తెలియదు. ఈ విషయంలో ప్రభుత్వానికి లెక్క తెలియటంలేదు. గోదావరి అమ్మ ఎంతో విలవిలా ఏడుస్తూ వెళ్లి సముద్రంలో కలసిపోతుంది. ఆ బాధ మాత్రం మన పాలకులకు పట్టలేదు. ఇప్పుడు పెరుగుతున్న జలవివాదాలను తగ్గించాలంటే గోదావరి నీటిని కృష్ణలో కలిపి కొంత వాడుకోవటానికి వీలుంది. ఆవిధంగా వాడుకోవటంవల్ల కొంత పరిష్కారమౌతుంది. తుంగభద్రా నదికి సంబంధించినంతవరకు ఇది కృష్ణానదినుండి వస్తున్న భాగమే. మీకు తెలుసు, ప్రాజెక్ట్ వారివద్ద, పొరకం మన వద్ద. "నేను మేత వేస్తాను, ఇంకొకాయన పాలు పిండుకుంటాడు" అన్నట్లుగా పరిస్థితి ఉంది. నీ పొరకం ఎక్కువ, ఆయన పొరకం తక్కువ. దీనిపై మీరు చెబితే వినే కేంద్రప్రభుత్వం ఉంది. మీకు శక్తి ఉంది. మేము ప్రచారంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. అంతకుముందు గుర్తింపు రాలేదని అన్నారు. గుర్తింపు వచ్చినట్లు చేసిన పెద్దలు దీనికి స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బోర్డు కోసం ఏమైనా ప్రయత్నం చేశారా? నీరు ఇవ్వటంలేదు. కర్ణాటకవారు అదనంగా సాగుచేసుకుంటున్నారు. మనకు నీరు రాకుండా చేశారు. దానికోసం మీరు ఏమైనా ప్రయత్నం చేశారా? ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మనకు, కర్ణాటకకు సంబంధించి కేటాయించిన నీరు పునఃపంపిణీ జరగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ రకంగా జరగాలంటే ప్రభుత్వానికి తగువిధమైన చిత్తశుద్ధి అవసరం. ప్రతి జిల్లాకు సాగునీరు తీసుకురావలసిన పరిస్థితిని అన్వయించమని చెబితే ఆ రకంగా అన్వయించే పరిస్థితి లేదు.

రాజోలుబండకు సంబంధించి అఖిలపక్షాన్ని పిలిచి ఏ రకంగా సమస్య పరిష్కారం చేస్తారో ఆ రకంగా పరిష్కారం చేయటానికి ముందుకు రమ్మన్నాము. దానికీ చిత్తశుద్ధి లేదు. కృష్ణాజలాలకు సంబంధించి అటు డెల్టా రైతులకు, ఇటు పై రైతులకు చేయటానికి సిద్ధంగా ఉన్నారట, ఎవరో చేయనీయటంలేదట. పులిచింతల ప్రాజెక్ట్‌ను ఎవరో కట్టనీయకపోతేనే ఆగిందట. పులిచింతల నిర్మాణం చేసినట్లయితే 40 టి.ఎం.సి.ల నీరు గ్యారంటీగా వస్తుంది. మూసీతో సహా ఉపనదులన్నీ

సముద్రంలోనే కలసిపోతున్నాయి. ఇది నాగార్జునసాగర్ క్రింద ఉంది. దీని నిర్మాణం చేయాలి. అదే సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా, కర్నూల్ జిల్లా, నల్గొండ జిల్లాలలోని జూరాల, శ్రీశైలం ఎడమకాలువ, కుడికాలువ, కల్వకుర్తి లిఫ్ట్, భీమా లిఫ్ట్, హంద్రీ–నీవా, గాలేరు–నగరి, జంజావతి, తోటపల్లి, వెలుగొండలు అన్నింటికీ సంబంధించి ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి. వీటిని పూర్తిచేయాలి.

పులిచింతలకు సంబంధించిన నిర్వాసితులు డబ్బులు ఇస్తే వెళ్లిపోతారు. అక్కడ చాలా కుగ్రామాలు ఉన్నాయి. వారికి ఎన్నో ప్రమాదాలు వస్తూ ఉంటాయి. నేను అక్కడకు వెళ్లి వచ్చాను. ఒక్క గ్రామానికి కూడా రోడ్డు లేదు. మునిగిపోతాయని రోడ్డు వేయరు, ఇళ్లు ఇవ్వరు. గ్రామ ప్రజలు అల్లాడుతున్నారు. ఏ రకమైన అభివృద్ధి లేదు. ఆ గ్రామాల్లో ఉన్న ఆడపిల్లలను చేసుకునే దిక్కులేదు. మగపిల్లలకు బిడ్డను ఇచ్చే దిక్కే లేదు. ఎందుకు? ఎప్పుడు ఏది వస్తుందో తెలియని పరిస్థితి అక్కడ నెలకొని ఉంది. వారికి ఇవ్వవలసిన నష్టపరిహారం వారికి ఇచ్చి మీరు పులిచింతలను నిర్మిస్తే ఎవరూ వద్దని అనరు. పులిచింతల కట్టటానికి చిత్తశుద్ధి తప్ప ఏమి అడ్డం వచ్చింది? అడ్డం వచ్చిందల్లా చిత్తశుద్దే. ఈ పరిస్థితిని ప్రభుత్వం గ్రహించలేకపోతోంది తప్ప మరొకటి కాదు. డబ్బులు ఎక్కడ ఉన్నాయని వారంటారు. నిన్ననే నేను చెప్పాను. వారు సమాధానం చెప్పలేదు. 8 సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రానికి ఉన్న అప్పు రూ.15 కోట్లు మాత్రమే. ప్రస్తుతానికి రూ.59 కోట్ల అప్పు ఉన్నది. ఇప్పుడు అదింకా పెరిగింది. అంటే సుమారు మూడింతల అప్పు పెరిగితే ఎన్ని సాగునీటి ప్రాజెక్ట్‌లు మీరు కట్టారు?

రాష్ట్రం, దేశం వ్యవసాయం మీదే అధారపడి ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా కరువు బియ్యం, కాలం బియ్యం తెచ్చుకుని తింటున్నాము. వ్యవసాయాన్ని ఆదరించదలచుకుంటే రూ.59 కోట్లు తెచ్చి మీరు చేసిన పని ఏమిటి? శ్రీశైలం ఎడమ కాలువ 19 టి.ఎం.సి.లతో వస్తుంది. కర్నూలు జిల్లాకు సంబంధించినంతవరకు 1.65 లక్షల ఎకరాలలో అది పారటానికి వీలుంది. రూ.1979 కోట్లు అవసరమైతే రూ.985 కోట్లు ఖర్చుపెట్టారు. సగానికిపైగా తక్కువ ఉంది. ఇప్పుడు రూ.135 కోట్లు కేటాయించారు. ఖర్చుపెడతారా, లేదా అనేది వారికే తెలియాలి. శ్రీశైలం ఎడమకాలువ క్రింద ఉండే నల్గొండజిల్లా కరువుతో అల్లాడే జిల్లా. 30 టి.ఎం.సి.లు మాత్రమే వాడుకునే జిల్లా. చివరి భూములకు నీరు ఆపితే సుమారు 12 టి.ఎం.సి.లు రీజనరేట్ చేసుకునే అవకాశం ఉంది. మిగులు జలాలు 18 టి.ఎం.సి.లకు సంబంధించి రూ.1269 కోట్లు ఖర్చవుతాయనుకుంటే అందులో రూ.476 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం రూ.92 కోట్లు ఇచ్చారు. మీరు చెప్పే పద్ధతులలోనే రోజురోజుకు నిర్వహణా వ్యయం పెరిగిపోతోన్నది. అన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. మీ ఖర్చు మాత్రం సగానికి రాలేదు. 8 సంవత్సరాల్లో మూడింతలు ఎక్కువగా అప్పు చేసిన పెద్దలు మీరే కదా? దీని మీద సమాధానం చెప్పాలి. మీరు ప్రజలకు బాధ్యులు కారా? ఈ విషయంపై కూడా ప్రభుత్వంవద్ద తగిన సమాధానం లేదు. నీటికి సంబంధించి ఇప్పుడు ఉన్న ఇబ్బందులన్నింటికీ కారణం మంది కాదు. ఆందోళనకు ఆజ్యం పోసింది మంది కాదు. వెనకటికి ఒక సామెత ఉంది, మీ అందరకూ బాగా తెలుసు. ''రెండిళ్లు తగలబెట్టి , వామ్మో ఇళ్లు తగలబడి పోతున్నాయని రొమ్ము గుద్దుకున్నారంట.'' ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వం తప్ప మరొకరు కానే కాదు. మీరు నీటిని విడుదలచేస్తున్నారు. ఎక్కడెక్కడ విడుదల చేయాలి, ఏయే ప్రాంతాలకు విడుదలచేయాలి అనే వివరాలు విశ్లేషించి నీటిని విడుదలచేసే బాధ్యత మీపైన ఉన్నది. ఆ రకంగా ఎక్కడైనా చేశారా? అది చేయకపోవటంవల్లనే ఇది జరిగింది.

మంత్రిగారు ఇచ్చిన నోట్‌లోనే ఉన్నది. నాగార్జునసాగర్ ఎడమకాలువక్రింద ఉన్న 36,000 ఎకరాల్లో నాటుపడిందని నోట్‌లో ఉంది. అక్కడి ప్రజలు చచ్చిపోతున్నారు. వారు ఆందోళనకు దిగటంవల్ల అనేక రకాలైన విధ్వంసాలు జరుగుతున్నాయి. మీకు ఆలోచనే లేదా? మీకు ఆలోచన రాకపోవటానికి కారణం ఏమిటి? మీవల్లనే కదా ప్రాంతీయతత్వాలు ఎగ్గొట్టబడ్డాయి? మీ చిత్తశుద్ధి లోపంవల్లనే ఇవి జరుగుతున్నాయి. అఖరకు డి.డి.ఆర్.సి.లో కూడా ఏకగ్రీవ తీర్మానం చేశాము. అన్ని పార్టీల ఎమ్.ఎల్.ఎ.లు, ఎమ్.పి.లు తీర్మానం చేశారు. సుమారు 3 టి.ఎం.సి.ల సాగునీరు తక్కువగా ఉన్నది, 50,000 ఎకరాల్లో నాట్లు పడ్డాయి, వీటికి నీరు ఇవ్వండని చెప్పారు. కాని డి.డి.ఆర్.సి.లో చెప్పింది కూడా ప్రభుత్వం చెవికి ఎక్కలేదు. ప్రభుత్వమే

ఎక్కడికక్కడ గొడవలు సృష్టిస్తుంది తప్ప మరొకటి కానే కాదు. రాష్ట్రం పూర్తిగా ఇబ్బందులకు గురవుతోంది. అది అందరకు తెలుసు.

వ్యవసాయరంగం దెబ్బతింది. అది అందరికీ తెలుసు. రైతులు కిడ్నీలు అమ్ముకుంటున్నారు. ఆకలి చావులు చూస్తున్నాము. జప్తులు, వేలం పాటలు చూస్తున్నాము. కొద్దోగొప్పో పంట పండితే దానికి గిట్టుబాటు ధర లేదు. పెసలు కొనేప్పుడు కిలో రూ.30 ఉంటే మనం ఇప్పుడు అమ్మాలంటే కిలో రూ.11 మాత్రమే. ఇది మీ లోపం కాదంటున్నారా? ఒళ్లు బలిసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంట. ఇది వీరి లోపం కాదంటున్నారు. ఈ పరిస్థితులు కూడా ప్రభుత్వం గమనించాలి. తెలుగుగంగను వెడల్పు చేయటంవల్ల ఇప్పుడున్న పరిస్థితుల్లో సుమారు 15 టి.ఎం.సి.ల నీటిని అదనంగా వాడుకోవటానికి అవకాశం ఉంది. నిరంతరం కరువుకు గురవుతున్న రాయలసీమ జిల్లాలకు ఇది ఉపయోగపడుతుందంటే అందుకు కేటాయించిన డబ్బు ఎంత? రూ.2,735 కోట్లు ఖర్చుపెడతామని అందులోరూ.1,447.55 మాత్రమే ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం రూ.84 కోట్లు ఇచ్చారు. ఇది చిత్తశుద్ధి ఉన్నట్లా?

ఉ.11.20

ఇది చిత్తశుద్ధి వున్నట్లా అధ్యక్షా? ఎవ్వరూ మా అంత బాగా చేయలేదు. మాకంటే ఎక్కువ ఎవరు చేశారో చెప్పండని అనడం కాదు. ఈ ప్రభుత్వానికి క్రిష్ణా జలాల వినియోగం , పంపిణీ కి సంబంధించినంతవరకు మేము కేటగారికల్‌గా ఎప్పుడో చెప్పాము. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించి మీకు చిత్తశుద్ధి వుంటే కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన బోర్డు ఒక దానిని ఏర్పాటు చేయించమని చెప్పాము. అలాంటి ఒక బోర్డు ఏర్పాటుకోసం ప్రయత్నించండి. ఎందుకంటే ఈ నీటికి సంబంధించి ఎప్పుడో ట్రిబ్యునల్ వస్తే ఆ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసేంతవరకు అనుసరించవలసిన విధానం గురించి కూడా ఆలోచించవలసిన అవసరముందని అనాడే చెప్పాము. ఆ ట్రిబ్యునల్ ఏర్పాటయ్యేంతవరకు అప్పుడున్న పరిస్థితులేమిటి?ఆ రోజునవుండే ఇబ్బందులను ఎదుర్కొనేమార్గాల గురించి ఆలోచించమని చెప్పాము. వాటిని పరిష్కరించమని చెప్పాము. కాని మీరు దానికి సుముఖంగా లేరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో శ్రీశైలం, శ్రీరాంసాగర్‌లలో వున్న నీటి నిల్వల గురించి ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపించవలసిన అవసరంలేదు. ప్రాంతాలవారీగా కాలువల ద్వారా అన్ని ప్రాంతాలకు నీరు ఇవ్వవలసిన అవసరముంది. అంతే కాకుండా ఆ కాలువల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ లెవెల్ మెయింటెయిన్ చేయవలసిన అవసరం కూడా వుంది. కాని మీకు అటువంటి ఆలోచన వుండకపోవడం వల్లనే ఈ ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పటికైనా మీకు ఆ ఆలోచన రాకపోవడం బాధాకరం. కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎమ్. క్రిష్ణ గారు చర్చలకోసం మిమ్మలను ఎప్పుడు పిలిచారండీ? నాకు తెలిసినంతవరకు పేపర్లలో వచ్చిన వార్తల మేరకు మీరు ఇటలీకి వెళ్లడానికి ముందు 15, 20 రోజుల ముందే పిలిచారు. కాని మీరు ఇక్కడ రైతుల సమస్యను పట్టించుకోకుండా, రోడ్డున పడ్డ రైతుల గురించి ఆలోచించకుండా ఇటలీ కార్ల రేసులకెళ్లారు. మీకు ఇక్కడ రైతులక్కర లేదు, వాళ్ల సమస్యలు, ఇబ్బందులు అక్కర లేదు. ఇక్కడి రైతుల సమస్యల కంటే అక్కడ కార్ల రేసులే మీకు అక్కర కొచ్చాయి. క్రిష్ణా వాటర్ విషయంలో కర్నాటక ప్రభుత్వంతో చర్చించడానికి గాను ఒకటికి నాలుగుసార్లు ఫ్లోర్ లీడర్స్‌ను, ఆల్ పార్టీ డెలిగేషన్‌ను అక్కడికి తీసుకెళ్లడానికి మీరు ఎందుకు సాహసించలేదు? వాళ్లు విద్యుత్ అడిగితే ఇవ్వడానికి ఎందుకు ఒప్పుకోలేదు? మనకు విద్యుత్తు పరిస్థితి బాగుంది కదా? కరువు పరిస్థితుల్లో కూడా మనం మన రాష్ట్ర విద్యుత్తు అవసరాలను మీట్ అయ్యాము కదా? మరి మనం విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించి వుంటే వాళ్లు మనకు నీళ్లిచ్చే వాళ్లు. వాళ్లిచ్చే నీళ్లతో మనం మరింత విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చు కదా? మరి కర్నాటకకు మన విద్యుత్తు ఇవ్వడానికి మీకు ఏమిటి ఇబ్బంది? నీళ్ల కోసం ఈ విషయాలన్నీ ఆలోచించాలి కదా? రోమ్ నగరం తగలబడిపోతుంటే రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించుకున్నట్లు మీకు ఇటలీ కార్ల రేసులు కావలసొచ్చాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో క్రిష్ణా వాటర్‌కు సంబంధించి మీరిచ్చన నోట్‌లో నీటి లెవెల్స్ ఇచ్చారు. వాటికి సంబంధించిన వివరాలన్నీ ఇచ్చారు. నీటికి సంబంధించి అన్ని పార్టీల వారు తమ తమ సూచలనలను గతంలోనే ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. నీటి లభ్యత ఆధారంగా ఎండిపోతున్న పైర్లను రక్షించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది

కాబట్టి అందుకు గాను ఏమేరకు నీరు అవసరమో ఆ మేరకు నీటిని ఆయా ప్రాంతాల వారికి విడుదల చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది. అందుకు గాను కర్నాటక నుండి మనకు రావలసిన మన వాటా నీటిని రాబట్టుకోవడమే కాకుండా ఇంకా అదనంగా నీటిని రాబట్టడానికి కూడా మనం చర్యలు తీసుకోవలసిన అవసరముంది. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడలేదని అనిపించుకోకుండా వుండడం కోసం ఏదో మాట్లాడామన్నట్లు మాట్లాడారు తప్ప మా దగ్గరున్న పరిస్థితి ఇది. మా పరిస్థితిని అర్థం చేసుకొని మాకు నీరివ్వవలసిన అవసరముందని వాళ్లను ఒప్పించేవిధంగా మనం వ్యవహరించవలసిన అవసరముంది. అవసరమైతే అందు కోసం ఆల్ పార్టీ డెలిగేషన్ వెళితే అది నామోషీనా? ఏమైనా అంటే ఈ ప్రభుత్వమూ, ఈ మంత్రులూ ముఖ్యమంత్రితో సహా ఒక మాట చెబుతారు. మన రాష్ట్రంలోనే కాదు. అన్ని రాష్ట్రాల్లోనూ అదే పరిస్థితి వుంది. మనం వేరే రాష్ట్రాల కంటే ఎక్కువ చేస్తున్నామని అంటారు. వెనకటికి ఒక మాట చెప్పేవారు. ఆంధ్రలో వున్న అప్పయ్యదీ బట్టతలే. నాదీ బట్టతలే అనుకునే వాడట ఒకాయన. కాని ఆంధ్రలో వున్న అప్పయ్యది ఐశ్వర్యం వల్ల వచ్చిన బట్టతల. తనది పేను కొరిగి తే వచ్చిన బట్టతల అని ఆయనకు తెలియదు పాపం. మీరు చేసిన తప్పిదాల వల్లనే ఈ రోజు రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు పడుతున్నది. అందుకే ప్రస్తుతమున్న పరిస్థితులలో ఎడమ కాలువకు సంబంధించి నల్గొండ జిల్లా DDRC మీటింగులో అన్ని పార్టీల వారు నీరివ్వాలని నిర్ణయం తీసుకున్న మేరకు ఆ తీర్మానానికి కట్టుబడి నీరివ్వాల్సిందే. అలా కాకుండా జిల్లాను మరొక్కసారి నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం జరుగుతుంది. మీకు క్రిష్ణా జలాలకు సంబంధించి చిత్తశుద్ధి లోపించడం వల్లే ఆల్ పార్టీ ఇచ్చిన సూచనలను తీసుకోకపోవడం వల్లే ఇలాంటి దుస్థితి ఏర్పడింది. వృథాగా సముద్రంలో కలిసే గోదావరి జలాలకు దిక్కు లేదు కాని రాని క్రిష్ణా జలాల కోసం ఎందుకింత పంచాయితీ? ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమే రాష్ట్రాల మధ్య, జిల్లాల మధ్య తగాదాలు రావడానికి మూలమని తెలియజేస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు(సిద్ధిపేట): అధ్యక్షా, క్రిష్ణా జలాలవినియోగానికి సంబంధించిన చర్చను చేపట్టే విషయంలో స్పీకర్ గారి దగ్గర జరిగిన BAC మీటింగ్ లో క్రిష్ణా జలాలకు సంబంధించి మళ్లీ ట్రిబ్యునల్ ఏర్పాటైంది కాబట్టి ఆ నేపథ్యంలో ఈ జలాల పునఃపంపిణీ మీద అనుసరించవలసిన వ్యూహం గురించి శాసనసభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలనుకున్నాము. కాని ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో ఎక్కడా ఆ ట్రిబ్యునల్ ఏర్పాటు విషయాన్ని స్పృసించకపోవడం చూస్తే ఈ విషయంలో ప్రభుత్వం పలాయనం చిత్తగించడానికి, మరొకసారి రాష్ట్ర ప్రజానీకాన్ని దారుణంగా మోసగించడానికి ప్రయత్నించబోతున్నదని నేను ఆరోపిస్తున్నాను. ఈ క్రిష్ణా జలాలకు సంబంధించి గతాన్ని, వర్తమానాన్ని, భవిష్యత్తును మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయంలో చాలా వాదోపవాదాలు, వితండ వాదాలూ వింటున్నాము. ప్రాంతాల వారీగా కేటాయింపులు చేయమంటే ముందు రాష్ట్రానికి నీళ్లు రానివ్వండి ఆ తరువాత చూద్దామనే వాదనలు వింటున్నాము. అది సరియైనది కాదు. తెలంగాణా ప్రాంతం అనేది ఈరాష్ట్రంలో ఏదైతే వుందో అది స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రంగా ఉన్న ప్రాంతం . The merger of Telangana into the present Andhra Pradesh is a conditional merger. దీనిని విస్మరించడానికి వీలు లేదు. ఇది చరిత్ర, కథ కాదు. కొన్ని నిబంధనలు, ఒప్పందాల వల్ల ఆ ప్రాంతం ఆంధ్రప్రదేశ్ లో కలిసిపోయింది. తన ఎంటిటీ కోల్పోయింది. కాబట్టి ఈరోజు ఆ ప్రాంతానికి నీరు కావాలని కోరుతున్నాం . కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం అనుసరించబోయే వ్యూహం గురించి చర్చించడానికి శాసనసభను మించిన పెద్ద వేదిక ఇంకొకటి లేదు కాబట్టి ఈ శాసనసభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంలో మీరు అనుసరించబోయే వ్యూహం ఏమిటి? మీ ప్రతిపాదనలు ఏమిటనేది ఈ శాసనసభకు తద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది. గతంలో తెలంగాణా ఒక రాష్ట్రంగా ఉన్న రోజుల్లో నందికొండ కాలువ ద్వారా 161 టిఎంసి, ఆర్‌డిఎస్ ద్వారా 15.90 టిఎంసి, అప్పర్ క్రిష్ణా ప్రాజక్టు ద్వారా 54.40 టిఎంసి, భీమా ప్రాజెక్టు ద్వారా 100 టిఎంసి, తుంగభద్ర దిగుల కాలువ ద్వారా 19.20 టిఎంసి, ఆర్‌డిఎస్ దిగువన తుంగభద్రలో లభ్యమయ్యే జలాలు 20 టిఎంసి, మధ్య తరహా ప్రాజక్టుల వినియోగం 41 టిఎంసి, చిన్న తరహా ప్రాజెక్టుల వినియోగం ద్వారా 140 టిఎంసి, జంట నగరాల త్రాగునీటి సరఫరా కోసం 3.90 టిఎంసి, మొత్తం 556 టిఎంసిలకు గాను ఆనాటి తెలంగాణాలోని బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వం , కేంద్ర జలవనురుల శాఖ,

కేంద్ర ప్రణాళిక సంఘం అనుమతితో ఎక్కడెక్కడ ఎంత నీరు పారుతుందనే విషయాలపై సర్వే పూర్తి అయి కాంటూర్స్ ఫిక్స్ అయి, ఇంజినీర్స్‌కు సంబంధించిన పోస్టింగ్స్ కూడా పూర్తి అయిన దశలో ఈ తెలంగాణా ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం దురదృష్టకరం . ఆ కారణాల వల్ల మనకు మహబూబ్‌నగర్ జిల్లాలో వలసలు, ఆకలి చావులు మొదలైనవి సంభవించి సర్వనాశనమైపోయింది, తెలంగాణా ప్రాజెక్టులకు దారుణమైన మోసం జరిగింది. స్టేట్ రీఆర్గనైజేషన్ కమిటీలో గతంలో తెలంగాణాలో కాంటెంప్లేట్ చేసిన ప్రాజెక్టులను ప్రక్కన పెట్టరాదని, వాటిని కొనసాగించాలని SRC కి సంబంధించిన యాక్ట్‌లో స్పష్టంగా చెప్పారు. అయినప్పటికీ దానిని బుల్‌డోజ్ చేశారు.

ఉ.11.30

బచావత్ ట్రిబ్యునల్ ఏర్పడినపుడు తెలంగాణా ప్రాంత ప్రాజెక్టుల గురించి ప్రస్తావన చేయకుండా, వాటికి కేటాయింపులు చేయకుండా ప్రభుత్వం కావాలని మోసం చేసింది కాబట్టే ఈరోజు తెలంగాణా ప్రాంతం ఈ విధంగా ఉంది. ఇది గతంలో జరిగిన మోసం . వర్తమానంలో బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులు చూస్తే – నాగార్జున సాగర్ ఎడవ కాలుకు 132 టిఎంసి లైతే తెలంగాణాలో వాస్తవంగా వినియోగించినది ఏతావాతా 70 టిఎంసిలే. రాజోలిబండ డైవర్షన్ స్కీము కు 15.90 టిఎంసిలు కాగా వినియోగం జరుగుతున్నది కేవలం 5 టిఎంసిలు మాత్రమే. జూరాలకు 17.84 టిఎంసిలైతే ఇప్పటివరకు వాడుకున్నది 30, 40 వేల ఎకరాలకు ఐదు నుచి ఆరు టిఎంసిలకు మించదు. రంగారెడ్డి జిల్లా లోని కోటిపల్లి వాగుకు రెండు టిఎంసిలుంటే ఒకటి నుంచి ఒకటిన్నర వరకు వినియోగం ఉంది. దిండి ప్రాజెక్టు కు 3.70 టింఎసిలైతే వినియోగించుకున్నది ఒకటిన్నర నుంచి రెండు టిఎంసిలు. కోయిల్‌సాగర్ ఎండిపోయింది, 3.90 టిఎంసిలుంటే కేవలం ఒక టిఎంసి మాత్రమే వినియోగం జరుగుతోంది. ఊకచెట్టు వాగు 1.90 టిఎంసిలైతే ఒక టిఎంసి మాత్రమే వినియోగం జరుగుతున్నది. నల్గొండ జిల్లాలో మూసీ ప్రాజెక్టుకు 9.40 టిఎంసిలుంటే మూడు, నాలుగు టిఎంసిల కంటె మించి వినియోగం జరగడం లేదు. పాలేరు సాగర్ ఎడమకాలువలో భాగం . వైరా 3.70 టిఎంసిలుంటే వినియోగం జరుగుతున్నది 3.07 టిఎంసిలు . ఖమ్మం జిల్లాలో లింగాసాగర్ ఒక టిఎంసి ఉంటే అది వినియోగం జరుగుతోంది. జంటనగరాలకు త్రాగునీటికోసం 3.09 టిఎంసిలైతే అది కూడా వినియోగం అవుతోంది. చిన్న తరహా ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్‌లో 90 టిఎంసిలు కేటాయింపులుంటే మైనర్ ఇరిగేషన్ సిస్టం మొత్తం నాశనం అయిపోతోంది కాబట్టి ఇందులో 20 టిఎంసిలకు మించి వినియోగం జరగడం లేదు. శ్రీశైలం నుంచి తెలంగాణాకు ఒక్క బొట్టు రావడం లేదు. అయితే శ్రీశైలం ప్రాజెక్టు ఆవిరి నష్టంలో తెలంగాణా వాటా 11 టిఎంసిలు . ఇది మాత్రం ఆవిరైపోతోంది. మొత్తం 302 టిఎంసిల కేటాయింపులుంటే వాస్తవంగా వినియోగం జరుగుతోంది 129 టిఎంసిలకు ఏనాడు మించలేదు. గతంలో మంత్రిగారిని అడిగితే, వారు కూడా ఇదే లెక్కలు చెప్పి ఫైనల్‌గా కొన్ని ప్రతిపాదిత ప్రాజెక్టులున్నాయి, ఎస్ఎల్‌బిసి కి 26, నెట్టెంపాడు – 20, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం – 25, హైదరాబాదు త్రాగు నీరు – 1.10 , ఇది గాకుండా మరో 72 టిఎంసిలు ప్రతిపాదించాం, మొత్తం కలిపి 367.38 టిఎంసిలు తెలంగాణాకు కృష్ణా నది జలాల్లో వాటా అని చెప్పారు. తెలంగాణాకు 367.38 టిఎంసిల కేటాయింపులని అధికారికంగా శాసనసభలో మంత్రిగారు చెబితే , ఆ నీటితో ఆరుతడి పంటైతే 31 లక్షల ఎకరాలు సాగు కావాలి, అదే వరి పంటైతే 20 నుంచి 22 లక్షల ఎకరాలు సాగు కావాలి. ప్రభుత్వ నీటిపారుదల రంగం చెప్పిన విషయం . కాని ఎక్కడ ఉందండీ అంత సాగు . భూతద్దం పెట్టుకుని చూసినా, టార్చ్ లైట్ పెట్టు వెతికినా తెలంగాణాలో ఎక్కడా కూడా సాగు జరుగలేదు. కాలంలో గాని, కరువులో గాని , వర్షాలు కురిసినా కురవకపోయినా 115 నుంచి 120 టిఎంసిలకు మించి ఎన్నడూ ఈ ప్రాంతంలో వినియోగం జరుగులేదు. ఇది వాస్తవం . మరెక్కడ జరుగుతోంది, కృష్ణా నదిలో నీళ్లు వస్త లేవా? ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం కరువు ఉంటే ఉండవచ్చు, అసలు నీరు వచ్చిఉండకపోవచ్చు. కాని వచ్చినపుడు నీరు ఎక్కడ పోతున్నది? ఎవరు వినియోగించుకున్నారు ఈ నీటిని? అధ్యక్షా, నాకున్న పరిజ్ఞానం మేరకు రాయలసీమలో వాళ్లకు తుంగభద్ర నుంచి 65 టిఎంసిలు రావలసివుంటే, అది ఏనాడూ పూర్తిగా రాదు . కె.సి. కెనాల్ నుంచి 39 టిఎంసిలు ఉంటే మోడ్రనైజేషన వల్ల అది 31 కి వచ్చింది. దాని గురించి వాళ్లు ఎప్పుడూ ఫైట్ చేస్తుంటారు. ఈ రెండు తప్ప వాళ్లకు మరొకటి లేదు. మీరే చిన్నచిన్నవి తలపెట్టారు గాని అవి ఎక్కడా కూడా కంప్లీట్ కాలేదు. నీరు వినియోగంలోకి వచ్చే పరిస్థితి లేదు.

అంటే ఏతావాతా తెలంగాణాలో 100, 110, 120 టిఎంసిలు, రాయలసీమకు 100 టిఎంసిలు మించి వినియోగం లేదు. అసలు మనం ఎక్కడికి పోతున్నాం . ఇంతకు ముందు గౌరవ సభ్యులు పిన్నమనేని వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, మాకు రైపేరియన్ రైట్స్ ఉన్నాయా, లేదా, మాకు నీరు ఇస్తారా లేదా అని మాట్లాడారు. ఈమధ్య మనం కొన్ని వితండ వాదాలు కూడా వింటున్నాం . కృష్ణా డెల్టాకు 181 టిఎంసిల నీటి కేటాయింపులున్నాయి. ఈ 181 టిఎంసిల నీటి కేటాయింపులు కూడా సాగర్‌కు ప్రకాశం బ్యారేజీకి మధ్య వచ్చే అనేక వాగులు, వంకలు వగైరా వగైరా వాటిల్లో వచ్చే free flows from river అని స్పష్టంగా చెప్పడం జరిగింది. బచావత్ ట్రిబ్యునల్‌లో ఎక్కడా కూడా ఏ పేరాగ్రాఫ్‌లో కూడా నాగార్జున సాగర్ నుంచి కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వాలని మెన్షన్ లేదు. ఇది మీకందరికీ తెలుసు . ఒక విడ్డూరమైన వితండ వాదం ఈ మధ్యన చేస్తున్నారు. ఎక్కడైనా చెరువులు, ప్రాజెక్టులు కడతారు. ఎందుకోసం కడతారు? ఒక చిన్న చెరువు త్రవ్వినా, ఒక చిన్న ప్రాజెక్టు కట్టినా, దానికి సంబందించి ఒక ప్రతిపాదిత ఆయకట్టు ఉంటుంది. ఆ ఆయకట్టుకు నీరు ఇవ్వకుండా క్రింది ప్రాంత ఆయకట్టుకు నీరు ఇవ్వడమంటూ ప్రపంచంలో ఎక్కడైనా ఉంటుందా? గతంలో తెలంగాణాలో చెరువులు త్రవ్వితే విలేజ్ ఆఫీసర్స్ లైబంది చేస్తూ ఏ చెరువు క్రింద ఎంత పొలం పారాలి, ఏ కాలువ క్రింద ఎంత నీరు ఇవ్వాలో నిర్ణయించేవారు. అయితే ఈ ఊరి చెరువు నీటిని ఈ ఊరి ఆయకట్టుకు ఇవ్వకుండా, ఈ ఊరి పంటలను ఎండబెట్టి క్రింది ఊరికి నీళ్లివ్వడమన్నది ఎంతవరకు న్యాయం? ఇటువంటిది ఎక్కడైనా ఉంటుందా? ఇదేమి డిమాండ్? గతంలో వాళ్లు వినియోగించుకున్నారు, అది కూడా దౌర్జన్యంగా, అది అక్రమమే తప్ప సక్రమం కాదు. ఇంత కాలంగా అక్రమంగా తింటున్నాం కదా మళ్లీ మేము తింటామంటే అదెలా కరెక్ట్ అవుతుంది? ఇక్కడ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యూహం, వైఖరిని మేము పూర్తిగా గర్హిస్తున్నాం, విమర్శిస్తున్నాం . గత మూడు సంవత్సరాల నుంచి కరువు ఉందని అంటున్నారు, మూడు సంవత్సరాల నుంచి కరువుంటే ఆ మూడు సంవత్సరాలూ నీటిని కృష్ణా డెల్టాకే ఇవ్వాలా? మూడు సంవత్సరాలపాటు ఇక్కడ ఆయకట్టు ఎండిపోవాలా? కరవున్న చోట కరవుండాలి, ఇచ్చేవాళ్లకు ఇవ్వాలా? ప్రభుత్వానికి అన్ని ప్రాంతాలను సమానంగా ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఉంటే, పక్షపాత వైఖరి లేకుంటే నీటిని ఒక సంవత్సరం అటు ఇవ్వండి, మరొక సంవత్సరం ఇటు ఇవ్వండి. స్కేర్‌సిటీ, డిస్ట్రెస్ ఉంటె ఏవిధంగా చేయాలో ఆవిధంగా చేయండి. ఇక్కడ కూడా మనుష్యులు బతకాలి, పశువులు బతకాలి . ఇక్కడి పొలాల్లో జిల్లేడు చెట్లు మొలుస్తున్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద గతంలో భూముల ధరలు అధికంగా ఉండేవి, ఎకరం భూమి లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఉండేది. ఈ మధ్యన ధర రూ. 50వేలకు తగ్గిపోయింది, అసలు కొనడానికి ముందుకు వచ్చేవాడే లేడు . దీన్ని బట్టి మనం ముందుకు పోతున్నామా, వెనక్కుపోతున్నామా ? ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. అధ్యక్షా, మొన్న నా పాద యాత్ర సందర్భంగా రైతులు తీసుకెళ్లి నాకు చూపించారు, కోదాడ ప్రాంతంలోని ఒక్క బాలాజీనగర్‌లోనే రూ. 3.5 కోట్లు పెట్టి బావులు త్రవ్వుతున్నారు . ఆర్తికి తట్టుకోలేక జెసిబిలు, ప్రొక్లెయినర్లు పెట్టి కొత్త బావులు త్రవ్వుకుంటున్నారు. ఈనాడు నాగార్జున సాగర్ ఆయకట్టు క్రింద ఎక్కడ చూసినా బావుల మొరం కుప్పలే కనబడతాయి. చాలా మంది రైతులు తట్టలు పట్టుకుని నీళ్లు చల్లుకుంటున్నారు. నేను మొన్న ఆప్రాంతంలో పాద యాత్ర చేసినపుడు, ఇక్కడ చూడండి సార్, మేము రీజనరేటెడ్ వాటర్‌ను ఏవిధంగా ఏతంతో తోడుకుంటున్నామో చూడండంటూ నాకు చూపించారు. 50 ఏళ్ల క్రితం మా తాతలు ఏతం తొక్కారు, మళ్లీ ఇప్పుడు ఈ ప్రభుత్వంలో రైతులకు ఈ గతి వచ్చిందని వాపోయారు. ఇవి కథలు కాదు, ఈనాడు నాగార్జున సాగర్ ఎడవ కాలువ క్రింద జరుగుతున్న సత్యాలు . పరిస్థితులు ఈవిధంగా ఉంటే మేము ఒక సైడు మాత్రమే నీరిస్తామంటే ఎలా? ఏం, ఒక పంట వేయకుండా మీరు ఊరుకోండి. ఇక్కడ ఉన్న వాళ్లు ప్రజలు కాదా? డెల్టా క్రింద ఒక పంట వేయకుండా ఉంటే సరిపోతుంది కదా . మూడు సంవత్సరాలు వరుసగా ఒకే ప్రాంతానికి నీరు ఇవ్వడం ఏ రకమైన న్యాయం? ఇక్కడ నీరు ఇవ్వండని అడిగితే ప్రాంతీయతత్వం అంటున్నారు. ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న వాళ్లం, ఈ రాష్ట్రంలో కలిసి నాశనమైన వాళ్లం, ఈరోజు కూడా నాశనమైపోతున్న వాళ్లం, డెఫనేట్‌గా, ఖచ్చితంగా అడుగుతాం, ఆ రైటు మాకుంది. ఎన్నాళ్లు ఈ అన్యాయాన్ని భరించాలి? వాస్తవాలు ఈవిధంగా ఉంటే వాటిని వక్రీకరించి తిమ్మిని బమ్మి చేసి రకరకాల మాటలు చెబుతున్నారు. అసలు ప్రభుత్వానికి ఈరోజు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, రెండు మూడు విషయాలను స్పష్టం చేయవలసిన అవసరం వుంది. ఇష్యూ నెం . 1ః కర్ణాటక మీద మనం నెపాలు పెడుతున్నాం, ఎక్కడ ఉందండీ మనకు ఆ అధికారం? Are we true to our heart? మన హృద

యంలో మనం కరెక్ట్‌గా ఉన్నామా? స్కీము –బి ను ఎవరు వద్దన్నారండీ ఇన్ని రోజులు? మనమే అపోజ్ చేశాం . సర్‌ప్లస్ వాటర్ వాడుకునే అడ్వాంటేజ్ మనకుందని ఇన్ని రోజులు మనం మాట్లాడలేదు. కాని సిచ్యుయేషన్స్ మారిపోతున్నాయి . Time is a dynamic situation. పరిస్థితులు ఒకే రకంగా ఉండవు. కర్ణాటక, మహారాష్ట్ర లలో గత పది సంవత్సరాల నుంచి వాళ్లు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి బ్రహ్మాండంగా ప్రాజెక్టులు కడుతున్నారు. వాళ్ల వాటా మేరకు ప్రాజెక్టులు కడుతున్నారు. ఏమి ఆప గలిగాము మనం? ఎగువ తుంగ అంటే ఎగిరెగిరి పడ్డాం, ఆగిందా? బాజాప్పు పర్మిషన్లు వచ్చాయి. మనం ఏమి చేశాం? పర గోడు మీద పడిపడి మాట్లాడారు, దానికి కూడా వాళ్లకు పర్మిషన్ వచ్చింది, ఆపామా? లేదే. అంటే మనం చేసిన వాదనలు డొల్ల వాదనలు, కల్లబొల్లి వాదనలు.. ఇక్కడి ప్రజలను మభ్య పెట్టే రాజకీయ వాదనలు ఒక్కటొక్కటే తెరలు తెరలుగా విడిపోతు న్నాయి. వాళ్లకు పర్మిషన్స్ ఎలా వస్తాయి? మీరుసపోర్టు చేస్తున్న గవర్నమెంటు కేంద్రంలో ఉంది కదా, ఎగువ తుంగకు ఎలా వారికి పర్మిషన్ వచ్చింది? ఎందుకంటే they are right, they are not wrong.

ఉ.11.40

టెక్నికల్ సంస్థ సిడబ్ల్యుసి చేసింది కరక్ట్. అందుకని వారికి క్లియరెన్సులు వస్తున్నాయి. మీరు ప్రాజెక్టులు కట్టలేక, మీకు చేతకాకప్రాధాన్యతా క్రమాన్ని విస్మరించి ఇరిగేషన్ రంగాన్ని విస్మరిస్తున్నారు. ఇరిగేషన్ రంగంలో దారుణంగా విఫలం అయ్యాము. మీ అసమర్థతను కప్పిపుచ్చుకోవడం కోసం కర్నాటక మీద నెపాలు పెడుతున్నారనేది లోకమంతా తెలిసిందే. ఇంతకు ముందు హరిబాబుగారు మాట్లాడుతూ 127 టిఎమ్‌సిలు ఆల్‌మట్టి కెపాసిటీ అయితే, 126 టిఎమ్‌సిలు ఉంది. They are on the right track. They are at liberty to do so. ఈ రోజున ఆల్‌మట్టి డామ్ ఎత్తు పెంచమని చెప్పాము. ఇప్పుడు కూడా ఆల్‌మట్టి ఎత్తు పెంచమని చెబుతాము.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః నర్సింహులు గారు మీకు అవకాశం ఇస్తాను కూర్చోండి.

(అంతరాయం)

మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మట్లాడండి. మంత్రిగారు మాట్లాడుతున్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద మంత్రిగారు మాట్లాడుతారు. డిస్ట్రబెన్స్ ఎందుకు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, చంద్రశేఖర్‌గారు ఇరిగేషన్ మీద ఆల్‌మట్టి ఎత్తు పెంచే విషయంలో ఇప్పుడు కూడా సమర్థిస్తున్నాడు. అది అతని ఆత్మహత్యా సదృశం అవుతుంది. ఆయన పది, పదిహేను సంవత్సరాలుగా గత క్యాబినెట్‌లో ఆల్‌మట్టి ఎత్తు పెంచితే ఆంధ్ర రాష్ట్రానికి నష్టం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వంతో రాజీ పడకుండా కేంద్ర ప్రభుత్వం పడిపోవడానికి కూడా మేము ఒప్పుకుంటాము తప్ప ఆల్‌మట్టి ఎత్తు పెంచే వీలు లేదని, ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలు కాపడడానికి పోరాటం చేస్తామని అన్నారు. ఆరోజు ఆయన క్యాబినెట్‌లో ఆల్‌మట్టి ఎత్తును తగ్గించడానికి సపోర్ట్ చేసిన వ్యక్తి. ఈ మూడు సంవత్సరాలలో ఏ పరిస్థితుల వల్లో, ఏ కాన్సిక్వెన్సెస్ వల్లనో ఆల్‌మట్టి ఎత్తు పెంచాలని అనుకుంటున్నారో? గత ప్రభుత్వ కాలంలో లేని పరిస్థితులను ఆ రోజు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజల యొక్క దౌర్భాగ్య స్థితిని వర్షాలు లేకపోవడం వల్ల, డెఫిసిట్ రెయిన్ ఫాల్ వల్ల వచ్చిన పరిస్థితులను ఆయన రాజకీయ పరిస్థితులకు మార్చుకుంటే ఏమి చెప్పలేము.

ఈ రాష్ట్రం యొక్క శాశ్వత ప్రయోజనాలు కాపాడడానికి మీరు ఖచ్చితంగా మాట్లాడండి. దానికి ఆ రోజు జరిగినచర్యలను మేము సమర్థిస్తున్నాము. ఈ రాష్ట్ర ప్రయోజనాలు ఏమి తాకట్టు పెట్టబడవు.

(అంతరాయం)

డా.కోడెల శివప్రసాదరావుఃఅధ్యక్షా, 1995వ సంవత్సరం నుండి కూడా ఆల్‌మట్టి యొక్క ప్రభావం ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ మీద ఎంత ఉంటుందో తీవ్రమైన పరిస్థితులు శాశ్వతమైన నష్టం ఆంధ్ర రైతాంగానికి జరుగుతుందని కేంద్ర ప్రభుత్వంతో, కర్నాటక ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నారు. మీరు చూస్తూనే ఉన్నారు. వాస్తవంగా 519 మీటర్లతో జరుగుతున్న నష్టాన్ని పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం నాగార్జున సాగర్ రైతాంగం, డెల్టా రైతాంగం, అక్కడ ఇరిగేషన్‌లో, పవర్ జనరేషన్‌లో మనం అనుభవిస్తున్నాం . గొంతు తడుపుకోవడానికి నీళ్లు లేని పరిస్థితి. చంద్రశేఖర్ రావుగారు అంతకుముందు మాట్లాడిన దానికి , ఇప్పుడు మాట్లాడిన దానికి పూర్తిగా సంబంధం లేకుండా ఉంది. సిద్దాంతపరమైన తేడాలుండవచ్చు. ఏమైనా ఉండవచ్చు. మన రాష్ట్రంలో ఉండి రాష్ట్ర ద్రోహానికి పాల్పడవద్దని కోరుతున్నాను. ఇప్పటికే 519 మీటర్లకే మనం నష్ట పోతున్నాము. ఇంకా ఏ మాత్రం అంగుళం ఎత్తు పెంచినా నష్టపోవడమే కాక నీళ్లు లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇంకా ఎత్తు తగ్గించాలనేది మన పోరాటం . ఆల్‌మట్టి ఎత్తు పెంచడానికి కారణం కాంగ్రెసు పార్టీ. కేంద్రంలో, కర్నాటకలో వారి ప్రభుత్వం ఉన్న రోజులలో శంఖుస్థాపన చేయడం జరిగింది. అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వమే ఉంది. వాళ్లు చేసే ఆరోపణలు క్రస్ట్ గేట్స్ పెట్టేటప్పుడు మాత్రమే తెలుగుదేశం ప్రభుత్వానికి తెలిసింది. అటువంటి వాస్తవాలను మరచి పోకుండా ఈ విధంగా మాట్లాడడం తప్పు. ఈ విధమైన ఆరోపణలు రాష్ట్ర ప్రభుత్వం మీద రుద్దకూడదని చంద్రశేఖర్ రావుగారికి తెలియ చేస్తున్నాను.

శ్రీ కె.చంద్ర శేఖర్ః అయామ్ నాట్ ఈల్డింగ్. ఇది పద్దతి కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అందరికీ అవకాశం ఇస్తాము.

(అంతరాయం)

శ్రీ కె.చంద్ర శేఖర్ః కోడెల శివప్రసాద్‌గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు మంచి సలహాఇచ్చారు. బయట ప్రజలు చూస్తున్నారు. ఈ విధంగా అరుపులతో తెలంగాణా ప్రజల గొంతు నొక్కుతామంటే పద్ధతి కాదు. మీ గొంతులు ఎప్పుడు మూయించాలో ప్రజలే మూయిస్తారు. డెఫినెట్‌గా వీరికి ఏ శిక్ష విధించాలో ప్రజలకు తెలుసు. మంచిది బైటపడనివ్వండి. వీరి పాత్ర ఏమిటో ప్రజలకు తెలియాలి ప్రజలు చూస్తున్నారు. వారికి తెలియాలి.

(అంతరాయం)

ఇది మంచి పరిణామము . ప్రజలు గమనిస్తున్నారు. మీకు అంగబలం ఉందని ఇక్కడ ఆపినా.......things are not going to work in your way. నేను అన్ పార్లమెంటరీ మాట్లాడలేదు. అయామ్ ఆస్కింగ్........... ఇది పద్దతి కాదు. నేను కంప్లీట్ చేసిన తరువాత ..............

**( Interruptions from Treasury Benches)**

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. మీరు కోపరేట్ చేయండి. నేను చెప్పేది వింటారా? వారిని మాట్లాడనివ్వమని మీరు చెప్పడం ఏమిటి? అతనికి అవకాశం ఇస్తాను . డిస్ట్రబ్ చేయకండి.

శ్రీ కె.చంద్ర శేఖర్ఃఆల్‌మట్టి ఏత్తు విషయంలో  కృష్ణా నది నీళ్ల విషయంలో మన ప్రభుత్వానికి ఒక స్పష్టత రావలసిన అవసరం ఉంది.  ఆల్‌మట్టి ఎత్తు పెంచడం, పెంచకపోవడం అనే అంశాన్ని ప్రక్కకు పెట్టి , గత సంవత్సరం ఆల్‌మట్టి నుండి నీళ్లు అడిగితే రాలేదు. మన ముఖ్యమంత్రిగారు తేగలిగారా?  ఈ సంవత్సరం నీళ్లు తేగలిగారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. మీరు ప్రపోజ్ చేయడమేమిటి?  మీకు అవకాశం ఇస్తాను. మీ రికమండేషన్ ఏమిటి?  ఇది పద్ధతి కాదు.  అవకాశం ఇస్తానన్న తరువాత ఇలా చేస్తే ఎలా?  ప్లీజ్ మీరు కూర్చోండి.
ఉ. 11.50

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ప్లీజ్ మీరు కూర్చోండి, నేను అవకాశం ఇస్తాను, మీరందరూ కూర్చోండి. ఇది ఏమి పద్ధతి అండి?

(అంతరాయం)

మీరు కూర్చోండి, ప్లీ జ్ మీరు కూర్చోండి.

(శ్రీ పాల్వాయి గోవర్ధన రెడ్డి గారిచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మీరు కూర్చోండి. అందరినీ కూర్చోమనే చెప్పేది, కూర్చోవాలి.  ప్లీజ్ కోపరేట్ చేయండి.

(అంతరాయం)

మీరు కూర్చోండి, దయాకర్ రెడ్డి గారు ప్లీజ్  కూర్చోండి. మీకు అవకాశం ఇస్తామని చెప్పాను కదా. మీరందరూ నిలబడితే ఎట్లా అవకాశం ఇస్తాను? ప్లీజ్ కూర్చోండి. అవకాశం ఇస్తాను. మీరు సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. దయాకర్ రెడ్డి గారు మీరు వినండి, ఎవరు మాట్లాడాలంటే వాళ్లు అడగాలి కాని, మీ రికమండేషన్ ఏమిటి?  నాకు గుర్తు లేదా? మీరందరూ కూర్చోండి, కూర్చోకపోతే అవకాశం రాదు.  నరసింహులు గారు  చెప్పండి.

(అంతరాయం)

పుష్పలీల గారు మీరు కూర్చోండి.

శ్రీ యం. నరసింహులు(ఆలేర్):   అధ్యక్షా, చంద్రశేఖర రావు గారు  ఆయనకు  తెలంగాణా ప్రజలను ........

(అంతరాయం)

SRI P. GOVARDHAN REDDY: Under what provision you are allowing అండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ కూర్చోండి, నరసింహులు గారు .........

శ్రీ యం. నరసింహులు : అధ్యక్షా, చంద్రశేఖర రావు కర్నాటకలో ఉండేటువంటి, మన రాష్ట్రానికి సంబంధించినటువంటి ఆల్మట్టి డ్యామ్ విషయంలో, అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వాన్ని ఎత్తి ఇక్కడ నాగార్జున సాగర్ నీళ్లు లేకుండా చేసి తెలంగాణాలో ఉన్నటువంటి నల్గొండ, ఖమ్మం జిల్లాలలో తీవ్రమైన అన్యాయం చేసే ప్రయత్నంలో వారు ఉన్నారు. ప్రజలను రెచ్చగొట్టి ప్రాంతీయ తత్వం రేపి రాజకీయ లబ్ధి పొందడానికి చూస్తున్నారు. పదేళ్ల క్యాబినెట్‌లో ఉన్నా ఎన్నడైనా ఈ సభలో ఏ సమస్య మీదైనా మాట్లాడారా, మాట్లాడలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఆల్మట్టి డ్యామ్ పెంచమన్నారే, తీరు ఏమిటి? ఈ సభకు ఆయన క్షమాపణ చెప్పాలి. తెలంగాణా ప్రజలకు చేస్తున్నటు వంటి అన్యాయం మీద చంద్రశేఖర రావు క్షమాపణ చెప్పి మాట్లాడాలి. అప్పుడే ఆయనకి మాట్లాడే అవకాశం ఉందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు కరవు ఉంది, ఒక ప్రక్క డ్యాం పెంచమని, ఒక ప్రక్క నీళ్లు వదలమని చెబుతున్నారు. ఈ ద్వంద్వ వైఖరికి ఏ విధమైన సమాదానము చెబుతాడో?

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ రోజు ............

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్ మాట్లాడనివ్వండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన పరిణామం. ఈ రకంగా హౌజ్‌లో ఈ ప్రవర్తన అంతా కూడా ప్రజలు గమనిస్తున్నారు.

Dr.M.V.MYSURA REDDY: Sir, Under Rule 277 sub-clause (ii) any Member shall not interrupt while speaking by disorderly expression or noises or in any other disorderly manner. కొంచం రూలింగ్ ఇవ్వండి, అప్పుడైనా వాళ్లకి బుద్ధి వస్తుంది. ఆయన అభిప్రాయాలు ఆయన చెప్పారు, మీ అభిప్రాయాలు మీరు చెప్పండి. అంతే కాని, సభను ఇలా డిస్టర్బ్ చెయడం బాగుండదు.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరా రెడ్డి గారు మాట్లాడుతూ, సభ్యులు మాట్లాడేటప్పుడు వారి అభిప్రాయాలను వారు వ్యక్తపరిచే స్వేచ్ఛ 277 రూల్ సబ్ క్లాజ్ (ii) ప్రకారం ఉందని చెప్పారు, దానితో మేము విభేదించడం లేదు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు ఏమిటి? ప్రకృతి ఏ రకంగా కూడా మనకు సహకరించడం లేదు, రుతుపవనాలు ఏ రకంగా కూడా సహకరించడం లేదు. కృష్ణా రివర్‌లో క్యాచ్‌మెంట్ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో గమనిస్తున్నాము. ఒకవైపు ప్రకృతి సహకరించడం లేదు, క్యాచ్‌మెంట్‌లో వర్షాలు లేవు. రెండవ వైపు ఆల్మట్టిలో నిండుగా నీటిని స్టోర్ చేసుకోవడం వల్ల దాదాపు, 128 టి.యం.సిల నీళ్లు వాళ్లు స్టోర్ చేసుకోవడం వల్ల మన ప్రాజెక్టులలోకి నీళ్లు రావడం లేదని మన ఆందోళన. అందుకే, ఆల్మట్టి హైట్ 524 మీటర్లు ఉంటే 227 టి.యం.సిల నీటిని స్టోర్ చేసుకోడానికి అవకాశం వస్తే, క్రింద రివర్ పైన ఏవైతే ప్రాజెక్ట్స్ ఉన్నాయో, శ్రీశైలం, నాగార్జున సాగర్, ప్రకాశం బ్యారేజ్, జూరాల తద్వారా 45 లక్షల ఎకరాలలోకి డైరక్ట్ అండ్ ఇన్‌డైరెక్ట్‌గా మనకు ఇరిగేషన్‌కి ఇబ్బంది అవుతుందని ప్రభుత్వం అన్ని ఆలోచించి అన్ని రాజకీయ పార్టీలతో కూడా ఆల్మట్టి విషయంలో చర్చించి, వాళ్లు 524 మీటర్ల హైటును 519కి కుదించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసి సుప్రీం కోర్టును అభ్యర్థిస్తే సుప్రీం కోర్టు మన వాదనల సరేనని ఇది రైపేరియన్ స్టేట్‌గా లోయర్ రైపేరియన్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరిగే అవకాశం ఉందని భావించి చాలా స్పష్టమైన జడ్జిమెంట్ ఇచ్చింది. అది 519 మీటర్ల వరకు కన్‌ఫైన్ కావాలి, 524 వరకు వెళ్లవలసిన అవసరం లేదు. 128 టి.యం.సిలు స్టోరేజ్ ఉన్నప్పుడే ఈ పరిస్థితులుంటే, రేపు 524 మీటర్ల హైటుకు పెంచి 227 టి.యం.సిల నీటిని స్టోర్ చేసుకునే పరిస్థితి పై

కర్నాటకలో వస్తే దిగువున ఉన్న రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రాలలో కృష్ణా రివర్ రిక్వయిర్‌మెంట్స్ ఉన్నాయి, పర్టిక్యులర్‌లీ శ్రీశైలంకి. శ్రీశైలం పైన, జూరాల పైన తెలంగాణాలో మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ కాని రిక్వయిర్‌మెంట్స్ ఉన్నాయి. అదే విధంగా, రైట్ కెనాల్ నాగార్జున సాగర్‌కు గుంటూరు, ప్రకాశం, కృష్ణా, వెస్ట్ గోదావరి ఇవన్నీ ఆధారపడి ఉన్నాయి. మొత్తం 47 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారుతుంది. హైదరాబాద్ పట్టణానికి త్రాగునీటిని అక్కడి నుండే తెచ్చుకుంటున్నాము. దయచేసి, సభ్యుల యొక్క ఆందోళనను మనం అర్థం చేసుకోవాలి. వారిని డిస్టర్బ్ చేయడం కాని ఇంకొక రకమైన ఆలోచన కాని కాదు. మనకు రాజకీయంగా భేదాభిప్రాయాలు ఉండవచ్చు, లేకపోతే సిద్ధాంతాలు వేరుగా ఉండవచ్చు, మీ ఆలోచన వేరుగా ఉండవచ్చు మా ఆలోచన వేరుగా ఉండవచ్చు. అన్ని రాజకీయ పార్టీలు కూడా పనిచేసేది ప్రజాప్రయోజనాలకేనని మరువొద్దు. రాష్ట్ర ప్రజల కోసమనే విషయాన్ని మరచిపోవద్దు. మన రాజకీయ స్వార్థం కోసం రాష్ట్రాన్ని బలిపెట్టే ప్రయత్నం చేయవద్దని చెబుతున్నాను. మనం రాష్ట్రాన్ని బలిపెట్టే ప్రయత్నం చేస్తే రాజకీయ చరిత్రలోనే దోషులుగా నిలబడతామని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. ఎన్ని రాజకీయాలైనా చేసుకోండి కాని రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రజల మనోభావాలకు దెబ్బ తగిలేలా అన్యాయం చేయవద్దని చెబుతున్నాను. దయచేసి దీనిని అర్థం చేసుకోవలసిందిగా చంద్రశేఖర రావుగారిని కోరుతున్నాను. ఆల్మట్టి హైట్ లేపడం వల్ల మీరు ఏదో ఒక జిల్లాకు న్యాయం చేస్తున్నారని మాట్లాడుతున్నారు కాని అన్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. నల్గొండకు అన్యాయం జరుగుతుంది.
మ. 12.00

కనీసం తెలంగాణా యాంగిల్‌లో ఆలోచించినా కూడా ఈ మూడు జిల్లాలకు అన్యాయం జరిగే అవకాశముంది. కాబట్టి ఆ ప్రతిపాదనను మొండిగా సమర్థించే ప్రయత్నం చెయ్యరాదు. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టే ఆలోచనలు చెయ్యవద్దు. కర్నాటక వాదనకు బలం చేకూర్చకండి. ఆల్‌మట్టి హైట్ విషయంలో పదే పదే చెప్పిన మాటలు రీయిటరేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అది ఏ విధంగా చూసినా, తెలంగాణా ప్రయోజనాల దృష్ట్యా కానీ, రాష్ట్ర ప్రజల సంక్షేమం దృష్ట్యా కానీ, రైతాంగం సంక్షేమం దృష్ట్యా కానీ ఏ రకంగా చూసినా అది సరైన ప్రతిపాదన కాదు. సభ్యుల ఆందోళన అర్థం చేసుకుని దాని గురించి మాట్లాడకపోతే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావుః అధ్యకా, వన్ సబ్మిషన్.

శ్రీ ఎం. నర్సింహులుః అధ్యక్షా ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నర్సింహులు గారూ కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను. కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ కె. చంద్రశేఖర రావుః ఇక్కడ విషయం ఏమంటే నదీ జలాల పంపకానికి సంబంధించి ఎప్పుడు ఏ ట్రిబ్యునల్ ఇచ్చినా కూడా సమస్య ఏమంటే, కృష్ణా నదీ జలాల కేటాయింపులో మనది 811 టి.ఎం.సి. స్కీమ్-ఎ అమలులోకి వచ్చింది. స్కీం - ఎ నికర జలాల కేటాయింపుల వరకే పరిమితం. స్కీమ్-బి ప్రకారం సర్‌ప్లస్ వాటర్‌ను డిస్ట్రెస్ కండిషన్స్‌లో, కరవు కాటకాలలో నీరు ఎట్లా వాడుకోవాలి అనే దానికి దానిలో చెబుతారు. కర్నాటక ఆల్‌మట్టి నుంచి నీరు వారు విడుదల చెయ్యకపోవడానికి, మనం తేలేని నిస్సహాయ స్థితిలో ఉండడానికి కారణం స్కీమ్-బి ఆపరేట్ కాకపోవడమే. గతంలో నేను శాసన సభలో కూడా చెప్పాను. ఆల్ పార్టీ మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారికి చెప్పాను. స్కీమ్-బి ఆపరేషన్‌లో లేదు కనుక అథారిటేటివ్‌గా నీరు మనం తెచ్చుకోలేము. గత సంవత్సరం సాగర్ ఎడమ కాలువ క్రింద పొలాలు ఎండిపోతే ఏమీ చెయ్యలేక నిస్సహాయులుగా ఉండిపోయాము. నీరు ఫుల్‌గా ఉన్నా ఈ సంవవత్సరం కూడా తేలేకపోతున్నాము. రీజన్ ఏమంటే స్కీమ్-బి ఆపరేషన్‌లో లేదు. స్కీమ్-బి ఆపరేషన్‌లోకి వస్తే తప్ప

కర్నాటక నుండి ముక్కు పిండి నీరు తెచ్చే పరిస్థితి రాదు. ఈ ప్రభుత్వం కూడా మాటలు చెప్పింది కానీ ఉత్తరాలు వ్రాశారు కానీ ఏం చెయ్యగలిగారు పోయిన సంవత్సరం? చెయ్యలేకపోయారు. చెయ్యలేరు.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఇక్కడ సమస్య ఏమంటే వాస్తవం ఈ విధంగా ఉంది. ఇష్యూ ఏమంటే, నదిలో నీరు ఏ ప్రాంతం నుంచి తీసుకోవచ్చు అనేది ఏ ప్రభుత్వమయినా, ఏ ప్రజలయినా అడ్వాన్‌టేజ్ సిట్యుయేషన్‌లో తీసుకుంటారు కానీ డిస్ అడ్వాన్‌టేజ్ సిట్యుయేషన్‌లో తీసుకోరు. తుంగభద్ర డ్యామ్ ఉంది. తుంగభద్ర బోర్డ్ పర్యవేక్షణలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్, ఇదే కర్నాటకతో నీరు వినియోగిస్తున్నది. మన 811 టి.ఎం.సిల నీరు తగ్గించుకోమని చెప్పడం లేదు. మేము చెప్పేది మహబూబ్ నగర్ జిల్లాకు గత తెలంగాణా ప్రభుత్వం ఉన్నప్పుడు 100 టి.ఎం.సిల నీరు కేటాయిస్తే, ఒక కాలువ ద్వారా 54 టి.ఎం.సిల నీరు కేటాయిస్తూ డిజైన్ చేసిన ప్రాజెక్టే అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్. ఆ అప్పర్ కృష్ణా ప్రాజెక్టే నేటి ఆల్‌మట్టి. వేరే కాదు. అదే సేమే. ఒక్క గజం అటూ, ఇటూ కట్టలేదు. సేమ్ డ్యామే, సేం హైట్. మ్యాప్స్ ఉన్నాయి. శాసన సభ లైబ్రరీలో రెడీగా మ్యాప్స్ ఉన్నాయి. మేము ప్రభుత్వానికి ఇచ్చాము. అన్ని పత్రికలలో ఇచ్చాము. హైట్ పెంచి కర్నాటకకు నీరు ఇవ్వమని మేము చెప్పడం లేదు. ముఖ్యమంత్రిగారు భీమ, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వాటి ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు 80 టి.ఎం.సిల వాటర్ ఇస్తామని మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఉంది. మేము అనేది మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు వలసపోతున్నారు. ఆకలి చావులకు బలి అవుతున్న విషయం అందరికీ తెలిసిందే. కరవు జిల్లా. ఈ జిల్లాకు మీరు ప్రతిపాదించిన లిఫ్ట్స్ ద్వారా నీరు ఇస్తే రు. 8000 నుండి రు. 9000 కోట్ల వరకూ ఖర్చవుతుంది. ప్రతి సంవత్సరం పవర్ బిల్స్‌తో సహా ఆ నీరు ఉన్నది ఉన్నట్లు ఇవ్వాలంటే సుమారు రు. 600 నుండి రు. 700 కోట్ల వరకూ నిర్వహణ వ్యయం అవుతుంది. ఇదే ఆల్‌మట్టి హైట్ పెంచి, దానిని ఇంటర్ స్టేట్ ప్రాజెక్ట్‌గా మార్చి అక్కడ నుంచి గ్రావిటీ ద్వారా నీరు తెస్తే రు. 3000 కోట్లతో పూర్తవుతుంది. ఆల్‌మట్టి ప్రాజెక్టును కర్నాటక ఆధీనంలో చేసుకోరాదు. ఇప్పుడు మహారాష్ట్రలో, కర్నాటకలో కృష్ణ మీద ప్రాజెక్టులు వచ్చాయి కనుక డెల్టాను కాపాడాలన్నా, తెలంగాణా, రాయలసీమలను కాపాడాలన్నా, ఖచ్చితంగా ఒక అటానమస్ రివర్ వ్యాలీ అథారిటీని వెయ్యాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం ఉంది. లేకపోతే తెలంగాణాకే కాదు, డెల్టా రైతాంగం నోట్లో కూడా మట్టి కొడతారు. వారు కూడా ఆరిపోతారు. ఈ రోజుకీ నీరు రావడం లేదు అంటే దానికి రీజన్ కేవలం స్కీమ్-బి ఆపరేషన్‌లో లేకపోవడమే. ఖచ్చితంగా ఈ ప్రాజెక్ట్స్ అటానమస్ రివర్ వ్యాలీ అథారిటీ కింద ఉంటే తప్ప వాటర్ వార్స్ ఆగవు. అం తవరకూ తప్పవు. కర్నాటక, తమిళనాడు కొట్టుకుంటున్నాయి అనేక రాష్ట్రాలు కొట్టుకుంటున్నాయి. ఈ బాధల నుంచి విముక్తి పొందాలంటే, రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలు కాపాడాలని నిజంగా ప్రభుత్వానికి ఉంటే, కాలానుగుణంగా స్పందించాలి. ఈ నాటి పరిస్థితులకు అనుకూలంగా స్పందించి రివర్ వ్యాలీ అథారిటీని ఏర్పాటు చేస్తే తప్ప, అన్ని రాష్ట్రాల పర్యవేక్షణ ఉంటే తప్ప, కర్నాటక దాదాగిరీ బంద్ కాదు. నేను ఆల్‌మట్టి ఎత్తు పెంచి నీరు స్టోర్ చేసి, నీరు కర్నాటకకు ఇవ్వాలని చెప్పడం లేదు. కర్నాటక వారు అంటున్నారు. సుప్రీంకోర్టులో ఇచ్చిన అఫిడవిట్‌లో స్పష్టంగా చెప్పారు, ఎత్తు పెంచేది వ్యవసాయానికి కాదు, పవర్ ప్రొడక్షన్‌కు అని చెప్పారు. దేశంలో పవర్ ప్రాధాన్యత ఉంది కనుక దానికని చెప్తామని అంటున్నారు. నీరు మళ్లీ నదిలోకి వదులుతున్నాము అని అంటున్నారు. నేను వారికి అప్పనంగా నీరు ఇవ్వమని అనడం లేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఆ నీరు మహబూబ్‌నగర్ జిల్లాకు ఇవ్వండి అంటున్నాము. మహబూబ్ నగర్ జిల్లాకు కాలువల ద్వారా నీరు ఇచ్చే అవకాశం పరిశీలించాలని అంటున్నాము. ఈ రోజు మీరు అటువైపు మనసు పెట్టకపోయినా, రివర్ వ్యాలీ అథారిటీ వస్తే తప్ప ......

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మీరు చెప్పేది తప్పు, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇంత కాలం తెలంగాణాకు మోసం జరిగింది. ఇక ముందు జరగడానికి ఒప్పుకోరు. నేను మళ్లీ మళ్లీ శాసన సభలో చెబుతున్నాను. ఈ రోజు కాకపోయినా, రేపయినా ఈ పద్ధతులు రాకపోత, నిజంగా నీరు రాకపోతే తెలంగాణా రాష్ట్రం తెచ్చుకుంటారు. అదే ఆల్‌మట్టి నుంచి నీరు తెచ్చుకుని, మహబూబ్‌నగర్ జిల్లాను పచ్చగా చేసుకుంటారు. చరిత్రలో నిలిచిపోతుంది. ఎవరూ కూడా ఆపలేరు. మొత్తం తెలంగాణా ప్రాజెక్టులు, మహబూబ్‌నగర్ ప్రాజెక్టులు గాలిలో ఉంటాయి. ఆర్.డి.ఎస్ తూముల నుంచి పోతూనే ఉంటాయి. మొత్తం తెలంగాణా ప్రాజెక్టులు గాలిలో ఉంటాయి.

(ఇంటరప్షన్స్)

I am not yielding.

శ్రీ కడియం శ్రీహరిః పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా ...

శ్రీ కె. జానారెడ్డి (చెలకుర్తి)ః అధ్యక్షా, నేను ఒక సజెషన్ ఇస్తాను. ఇరు పక్కల వారూ చెప్పే విషయాలు, వారు రిసీవ్ చేసుకున్న విషయాలు, వారు ప్రశ్నించే విషయాలు, వారు అర్థం చేసుకున్న విషయాలలో కొంత అవగాహనలో, రిసీవ్ చేసుకున్న దానిలో లోపం వచ్చి, ఆందోళ న పడుతున్నట్లు నేను ఫీల్ అవుతున్నాను. మిత్రులు కరెక్ట్ చేసుకుంటారేమోనని తెలియచేస్తున్నాను. చంద్రశేఖర్ గారి ఉద్దేశం ఆల్‌మట్టి ఎత్తును 519 నుంచీ 524కు పెంచుకోడానికి వారికి హక్కు ఉందని కాదు. నీటి పంపకాలలో ఉన్న హక్కు గురించి మాత్రమే అని నా ఉద్దేశం. ఎత్తు పెంచడానికి ఆయన కూడా వ్యతిరేకమే. ఒక నాడు అంగీకరించారు. అందుచేత ఆల్‌మట్టి ఎత్తు పెంచడానికి వారు భావిస్తున్నారని కాదని నా ఉద్దేశం. అదొకటి చంద్రశేఖర్ గారు క్లారిఫై చేసి, ఆయన ఉపన్యాసం కంటిన్యూ చెయ్యాలని కోరుతున్నాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, సుప్రీంకోర్టుకు కర్నాటక ప్రభుత్వం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఒ.ఎ 1 అండ్ 11 కింద 1987లో సుప్రీంకోర్టుకు పోతే వారు 524 మీటర్లకు హైట్ పెంచుకోడానికి అనుమతి కావాలని వారు అఫిడవిట్‌లో ఫైల్ చేసినప్పుడు, పవర్ జనరేషన్‌కు వాడతాము అని అన్నారు. కానీ వారి యొక్క కెనాల్స్ డిజైన్స్ చూసినా, ఏరియా ఆయకట్టు డెవలప్‌మెంట్ చూసినా, ఆల్‌మట్టి క్రింద 18 షుగర్ ఫ్యాక్టరీలకు పర్మిషన్స్ ఇచ్చిన వైనం చూసినా, టోటల్‌గా దానిని ఇరిగేషన్‌కే వాడతారని ఎస్టాబ్లిష్ చేశాము. కెనాల్స్ డిజైన్స్‌లో, కెనాల్స్ నుంచి డిస్చార్జ్ అయ్యే కెపాసిటీ, ఆయకట్ డెవలప్‌మెంట్ , 18 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు పర్మిషన్ ఇచ్చిన విధానం అన్నీ కూడా మన గవర్నమెంట్ వైపు నుంచి సుప్రీంకోర్టులో ఇదంతా ఇరిగేషన్ కోసం చెయ్యబోతున్నారని చాలా స్పష్టంగా ఎస్టాబ్లిష్ చేస్తే, సుప్రీం కోర్టు కూడా కన్విన్స్ అయింది.
మ.12.10

524 మీటర్ల ఎత్తుకు పెంచితే ఆ పవర్ జనరేషన్ ఆ ఆయకట్ అంతా కూడా అక్కడ యుటిలైజేషన్ జరిగితే ఇంకో ప్రమాదం కూడా మనం అర్థం చేసుకోవలసి ఉంది. స్టోర్ కెపాసిటీ 227 టిఎమ్‌సిలకు కడుతున్నారు అంటే ఆ తరువాత ఆ యుటిలైజేషన్ పెరిగితే ఆ తరువాత వచ్చే ఇన్‌ఫ్లోస్ కాని అంతా రిజర్వాయర్‌లో ఉండడానికి అవకాశం ఉంది. అంటే దాదాపు 350 టి.ఎమ్.సి లు కనుక ఆలమట్టి లో త్రూ అవుట్ ఇయర్ వాటర్ స్టోర్ చేసుకునే అవకాశం ఉంటుంది. 350 టిఎమ్.సి ల వాటర్‌ను మనం ఆలమట్టిలో స్టోర్ చేసుకునే అవకాశం ఇచ్చినట్లయితే మన ఆంధ్రప్రదేశ్ కి ఇన్‌పుట్స్ ఏ రకంగా వస్తాయి? దయచేసి నేను ఏమంటున్నాను దీని ద్వారా ఇక్కడ ఏదో ఒక ప్రాంతానికి అన్యాయం జరిగింది, ఇంకో ప్రాంతానికి అన్యాయం జరిగింది

అంటున్నారు. వీటిని అన్నిటినీ సరిచేసుకోవచ్చు. కాని మొత్తం రాష్ట్రానికి అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయి. కనుక మొత్తం రాష్ట్రాన్ని ముంచే ప్రయత్నం చేయవద్దు. అదే ఇస్యూ మీద, అదే అవసరం మీద దయచేసి ఇదేదో ప్రిజుడీస్ కొరకో, ప్రిస్టేజ్ కొరకో పట్టుపట్టి మాట్లాడడం కరక్టు కాదు. హార్ట్ ఇన్ హార్ట్ మీకు కూడా తెలుసు. మీరు చేస్తున్న ఆర్గ్యుమెంట్ సరైనది కాదని మీకు కూడా తెలుసు. కాకపోతే ఒకసారి కమిట్ అయ్యారు కాబట్టి దానికి సబ్‌స్టాన్షియేట్ చేసుకోవడానికి చేసే ప్రయత్నం చేస్తున్నారు. అది ఏ రకంగాను రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం అంత కన్నా కాదు. ఇది రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా దెబ్బతీసే ఆలోచన. కర్నాటకకు ఉపయోగపడే ఆలోచన. దయచేసి అటువంటి ఆలోచన చేయవద్దు. మన మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా మనం మాట్లాడుకుందాము. పరిష్కరించుకుందాము. ఇతర రాష్ట్రాలకు అనుకూలమైన వాదన చేయవద్దు. అది రాష్ట్ర ప్రజలకు మంచిది కాదు. దయచేసి దానిని ఇప్పటికైనా విరమించుకోవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, చంద్రశేఖర రావు గారు మా జిల్లా మీద అత్యంత ప్రేమ ఒలకబోస్తున్నారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆయన మా వెంట 16 సంవత్సరాలు ఉన్నారు. ఎన్నడూ మా జిల్లా గురించి, మ జిల్లాలో ఉన్న పేదరికం గురించి కాని మాట్లాడిన పాపాన పోలేదు. ఇదే అసెంబ్లీలో ఆలమట్టి యొక్క ఎత్తు గురించి చర్చించాము. ఎన్నడూ కూడా ఆలమట్టి ఎత్తును పెంచాలని మాట్లాడిన విషయం కూడా లేదు. క్యాబినెట్‌లో కూడా ఎన్నడూ చర్చించ లేదు. సూటిగా వారిని ప్రశ్నిస్తున్నాను. ఇప్పుడు హెచ్.ఎల్.సి లో ఏ విధంగా ఎదుర్కొంటున్నాము, కావేరి రివర్ ఏవిధంగా డిస్‌ప్యూట్స్ వస్తున్నాయి మద్రాసుకి ఇవన్ని ఉన్నాయి. ఈనాడు మొత్తం కర్నాటకలో వాటర్ స్టోర్ చేసుకున్నప్పుడు తరువాత మా జిల్లాలోనే అని కాదు తెలంగాణా లోని మిగతా ప్రాంతాలైన నల్గొండ, ఖమ్మంలో కూడా వారు నీరు ఒకసారి స్టోర్ చేసుకున్న తరువాత మళ్లీ వారి మీద ఆధారపడి బతక వలసిన పరిస్థితి. అధ్యక్షా, వారు మొన్న మా జిల్లా పర్యటించినప్పుడే కాదు ఏ జిల్లాకు పోయినా ఆలమట్టి ఎత్తు పెంచాలని చెప్పి ప్రజలను మోసం చేయడానికి, మభ్య పెట్టడానికి ప్రయత్నం చేశాడు. గతంలో మీరు కూడా మాట్లాడారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కావాలన్నారు. ముఖ్యమంత్రి గారు దయచేసి ఈనాడు శాంక్షన్ చేసి దాదపు రు.189 కోట్లతో టెండర్స్ పిలిచిన తరువాత ఏ విధంగా దానిని పూర్తి చేస్తారని ఈనాడు చంద్రశేఖర రావు గారు ప్రశ్నిస్తున్నారు. ఈ నాడు మాకు చిత్తశుద్ధి ఉంది. వారు ఈనాడు ఎలక్ట్రిసిటీ విషయంలో మాట్లాడుతున్నారు. 2.50 లక్షల ఎకరాలకు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీరు ఇస్తున్నప్పుడు అక్కడ బోర్ బావులకు కరెంటు వాటర్ లేదా? ఈ నాడు చంద్రశేఖర రావు గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. మా యొక్క జిల్లాలో ఒక బోర్ వేస్తున్నారు. ఆ బోర్ ఎండిపోతున్నది. మళ్లీ దాని పక్కన ఇంకో బోర్ వేస్తున్నారు. విపరీతంగా రైతులు నష్టపోతున్నారు.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి(మనుగోడు):- అధ్యక్షా, ----

(అంతరాయం)

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి:- గోవర్ధన్ రెడ్డి గారు మీరు కూర్చోండి. మీకు కాంగ్రెస్‌లో ఎన్ని సమస్యలు ఉన్నాయో తెలుసు. రెండు నిముషాలు వినండి. ఈనాడు చంద్రశేఖర రావు గారికి తెలంగాణా మీద ప్రేమ పుట్టుకు వచ్చింది. ఈనాడు ఆయనకు తెలంగాణా అబివృద్ధి కావాలా? రాజకీయం కావాలో తేల్చుకోవలసిన అవసరం ఉంది. ఈ నాడు వారు తెలంగాణా అభివృద్ధి అన్నప్పుడు ఏ రంగంలో ఎన్నడూ అభివృద్ధి జరగలేదా? ఈ 8 సంవత్సరాలలో అన్నిటా విద్యా రంగం గాని, వైద్య రంగం గాని ఇరిగేషన్ ప్రాజెక్టులు కాని ఎన్ని రాలేదు? వాటిని అన్నిటినీ పూర్తి చేసి తెలంగాణాను అన్నిటా అభివృద్ధి చేయడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అని నేను చంద్రశేఖర రావు గారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పకర్:- చంద్రశేఖర రావు గారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె. చంద్రశేఖర రావు:- అధ్యక్షా, ఇక్కడ ఉత్పన్నమైన పరిస్థితుల నేపధ్యంలో కడియం శ్రీహరి గారు ఒక మాట చెప్పారు.

డా. కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర రావు:- I am not yeilding. There is a limit for everything. బయట ప్రజలు చూస్తున్నారు. ఇంత వరుస పెట్టి ఇంటరప్షన్స్ ఎందుకు? కరక్టు కాదు. శివప్రసాద రావు గారు నాలుగు సార్లు లేస్తారా? ఎవరి వాదన వారు వినిపిస్తారు.

(అంతరాయం)

డా. కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, ఒక్క నిముషంలో ముగిస్తాను సర్.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- నో. It is not correct.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు కంటిన్యూ చేస్తే అయిపోతుంది కదా. ప్లీజ్ కూర్చోండి.

SRI K.R.SURESH REDDY; How can you allow him ?

శ్రీ కె. చంద్రశేఖర రావు:- ఒక్కటి మాత్రం సత్యం. ఇది ప్రపంచం అందరికీ తెలిసిన సత్యం. సత్యం ఏమిటంటే ఈరోజున కొత్త ట్రిబ్యునల్ ఏర్పడ్డ ఈ పరిణామ క్రమంలో మన రాష్ట్రానికి రావలసిన ప్రతి నీటిబొట్టు కూడా ఏ విధంగా మనం తీసుకోవాలన్న దానికి వివిధ సభ్యులు, వివిధ కోణాలలో వారు సూచనలు చేస్తారు. మేము అన్నది పెద్ద క్రైమ్ కాదు. మేము ఏమన్నామంటే – మహబూబ్‌నగర్‌కు ప్రధాన కాలువ ద్వారా నీరు వచ్చే అవకాశం ఉంది. ఇస్తారా? ఇవ్వరా? అని అడిగాము. దానికి ఇంత బొబ్బలెందుకు? మహబూబ్‌నగర్ జిల్లాకు లిఫ్ట్‌ల ద్వారా కాకుండా ప్రవాహ కాలువ ద్వారా నీరు తెచ్చే అవకాశం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాకు 300 నుంచి 400 మీటర్లు కాంటూర్‌లో భాగం ఉంది. దీనికి ప్రవాహ కాలువ ద్వారా నీరు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగాము. దయఉంచి ఇస్తారా, లేదా? పరిశీలన చేస్తారా, లేదా? అది ఈ ప్రభుత్వ విజ్ఞతకే వదిలివేస్తున్నాను. అధ్యక్షా, ఊరికే మాటలు చెప్పడం కాకుండా నీటి పారుదల రంగంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి కడియం శ్రీహరి గారు నిపుణులతో చర్చించి ఉత్తరాలు రాశారు. ఈ విధంగా మేము ఆల్‌పార్టీ మీటింగ్ కృష్ణా జలాల పైన పెడుతున్నాము మీ మీ అభిప్రాయాలు చెప్పండి అంటే రికార్డెడ్‌గా విత్ మై సిగ్నేచర్ ఎక్స్‌పర్ట్స్‌ను సంప్రదించి సిడబ్ల్యుసిలో పని చేసి రిటైర్ అయిన 14, 15 మంది ఛీఫ్ ఇంజనీర్లతో కూర్చుని తయారు చేసి వారికి పంపించాము. We leave it to the wisdom of the Government whether it will consider or not. అది ప్రజలే నిర్ణయించుకుంటారు. అది ప్రజల విజ్ఞతకే వదిలి వేస్తున్నాను.

గవర్నమెంట్ కరవు కాటకాలు ఏర్పడినప్పుడు ఒక్కవైపే నీరు ఇస్తూ పోవడం ఇంకో పక్క వరుసగా ఎండబెట్టడం ఏ రకంగా సమంజసం కాదు. నీళ్లు లేవు. ఒ. కె. కరవు వచ్చినది అందరికీ తెలుసు. ఒక సంవత్సరం డెల్టాకు ఇవ్వండి. ఒక సంవత్సరం రాయలసీమకు ఇవ్వండి. ఒక సంవత్సరం తెలంగాణాకు ఇవ్వండి. వారి పశువులు, మనుషులే బతకాలి అనుకోవడం న్యాయం కాదా? ఆ పద్ధతి ఇక్కడ జరుగుతున్నదా? ఉన్న కాస్త నీళ్లు ఇస్తున్నారా? ఇవ్వడం లేదు. మహబూబ్‌నగర్‌లో ఆర్‌డిఎస్ సమస్య. ఆర్.డి.ఎస్ క్రింద ఉన్న రైతాంగానికి రైట్స్ లేవు అనండి. ప్రపంచంలో నిర్మాణ సమయంలో వరద నీటికి పనులు జరగకుండా చూడడం, నిర్మించిన వరద నీటి తూములు మూసి వేయకుండా ఈ ప్రపంచంలో ఎక్కడైనా ఉంటుందా? మొత్తం ప్రపంచం మీద ఇటువంటి ప్రాజెక్టు ఎక్కడైనా ఉందీ అంటే అది ఒక్క ఆర్.డి.ఎస్. దానికి మీరు చెబుతారు – దానికి ఇంకో గజం ఆనకట్ట ఉంటే ఇబ్బందులంట. నేడు కర్నూలు, కడప కరవు ప్రాంతం కాదా? మహబూబ్‌నగర్ కరవు ప్రాంతం కాదా? చెప్పండి. నేను కె.సి కెనాల్‌కి నీళ్లు ఇవ్వవద్దు అనడం లేదు. కె.సి కెనాల్ కూడా కరవు ప్రాంతమే.

మ.12.20

నా పరిజ్ఞానం మేరకు , నిపుణులు చెబుతున్నదాన్ని బట్టి కృష్ణానదిలో తుంగభద్ర కంట్రిబ్యూట్ చేస్తే, రెయిన్ ఫాల్ కరెక్ట్‌గా వుంటే 200 టియంసి నీటిని కంట్రిబ్యూట్ చేస్తుంది. ఇఫ్ ఐ యాం రాంగ్, ఐ మేబీ కరెక్టెడ్. వంద టియంసిల నీటికంటే ఎక్కువ కంట్రిబ్యూట్ చేస్తుంది. కెసి కెనాల్, ఆర్‌డియస్ కలిస్తే ఒకటి 31 టియంసి, మరొకటి 16 టియంసి కలిపి మొత్తం 47 టియంసి వాటర్ వుండాలి. అక్కడ నీరు లేక కాదు. ఇవ్వదలచుకుంటే బందోబస్తు చేసి కర్ణాటకతో మాట్లాడి 47 టియంసి నీరు యివ్వలేరా? ఇది మహబూబ్ నగర్, నల్గొండ, ఈ రెండు జిల్లాలమధ్య వున్న వివాదం అని అంటున్నారు. మేము ప్రాంతీయంగా మాట్లాడుతున్నాము. మీరు యిండికేటెడ్‌గా మాట్లాడుతున్నారు. ఒరిజినల్‌గా యివ్వవలసిన 47 టియంసి మీరు ఎందుకు యివ్వరు? రకరకాల వ్యూహాలతో మాట్లాడి తిమ్మిని బమ్మి చేసే ప్రయత్నం చేస్తున్నారు. నీరు రావడంలేదు. జనార్దనరెడ్డి గారు మాట్లాడుతూ ఆర్‌డియస్ వివాదం వచ్చినప్పుడు గట్టిగా చెప్పారు ఈ సంవత్సరం 87 వేల 500 ఎకరాలకు నీరు యిచ్చే తీరతామని జబ్బలుచరుచుకున్నారు. ఖరీఫ్ పోయింది, సీజన్ పోయింది. ఎవరి మాటలు యింకా వినాలి? ఎన్ని దశాబ్దాలు వింటూ వుండాలి? మన రాష్ట్రంలో అత్యధికంగా జనాలు వలసపోయే జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా కాదా? ఇది ఫ్యాక్ట్ కాదా? మహబూబ్‌నగర్ జిల్లాలో ఆకలి చావులు సంభవించడం సత్యం కాదా? ఈరకంగా దశాబ్దాల తరబడి జరుగుతున్నది కాబట్టి నేను ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ చేస్తున్నాను. ఈరోజు కర్ణాటక నుండి .......

(ఇంటరప్షన్స్ )

ఈ రకంగా డిస్టర్బ్ చేయడం మంచి పద్ధతి కాదు. అధ్యక్షా నా డిమాండ్ చెప్పి ముగిస్తాను. అధ్యక్షా, మా డిమాండ్ ఒకటే. తెలంగాణా ప్రాంతానికి ఏ ప్రాజెక్టులయితే కడతామని చెప్పారో, ఆ ప్రాజెక్టులు కట్టేమాట నిజం అయితే మేము కోరుకునేది ఒకటే. ఈనాడు రాష్ట్రప్రభుత్వం దగ్గర నిధులు లేవు. కేంద్రం దగ్గర అంతకంటే లేవు. మేజర్ ప్రాజెక్టులు కట్టాలంటే వేల కోట్ల రూపాయల పెట్టుబడి కావాలి. అంత పెద్దమొత్తంలో పెట్టుబడి కావాలంటే ఫండింగ్ ఏజన్సీస్ దగ్గర అప్పుతేవడం తప్ప మరొక మార్గం లేదు. మనం ఆ రకంగా అప్పులు తెచ్చుకుంటున్నాము. ఐయంఎఫ్ , వరల్డ్ బ్యాంక్,నాబార్డ్ మొదలైన ఫండింగ్ ఏజన్సీస్ దగ్గరకు పోయినప్పుడు వారడిగే బేసిక్ క్వశ్చన్ ఏమంటే ఆయొక్క ప్రపోజ్డ్ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపు వుందా అనేది. నికర జలాల కేటాయింపు లేకుండా నయాపైస కూడా అప్పు యివ్వరు. ప్రాజెక్టులు కట్టేది వట్టిమాట, నికర జలాల కేటాయింపు లేకుండా ప్రాజెక్టులు కట్టడం అనేది వట్టి మాట అని సామాన్య ప్రజలు అనుకుంటారు. మీరు చెబుతున్న నీరు యిచ్చే మాట నిజమైతే మీరు తెలంగాణా ప్రజలకు నికర జలాల కేటాయింపు చేయండి. శాసనసభను విశ్వాసంలోకి తీసుకోండి. విస్తృత స్థాయి చర్చ చేయండి. కృష్ణా జలాలను పునః పంపిణీ చేసి ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేయండి. ఇందుకు ప్రభుత్వానికి సాహసం వుండాలి. ఈనాడు ఈ నీరంతా ఎక్కడికి పోతున్నదనేది గమనించాలి. కోస్తా ప్రాంతానికి కృష్ణా నది నుండి ప్రకాశం బ్యారేజ్

ద్వారా 181 టియంసి నీరు పెడుతోంది. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ నుండి 132 టియంసి, లెఫ్ట్ కెనాల్ నుండి 25 టియంసినో, 30 టియంసినో నీరు పెడుతోంది. మొత్తం ఎలకేషన్ 345 టియంసి. మీ అఫిషియల్ రికార్డులు ఏమి చెబుతున్నాయంటే నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి కాలువ క్రింద కోస్తాలో 11.18 లక్షల ఎకరాలు, ఎడమ కాలువ క్రింద 5 లక్షల ఎకరాలు, మొత్తం 16 లక్షల ఎకరాలు సాగు అవుతున్నట్లుగా చెబుతున్నాయి. కృష్ణా డెల్టాలో మొదటి పంట 13 లక్షల ఎకరాలు, రెండవ పంట సుమారు ఆరు లేక ఏడు లక్షల ఎకరాలు మొత్తం మీద 36 లక్షల ఎకరాలు సాగు అవుతోంది. నెల రోజుల నుండి పేపర్స్‌లో చదువుతున్నాము. మంత్రి, ముఖ్యమంత్రి అందరూ చెబుతున్నారు. డెల్టా ప్రాంతంలో వరి తప్ప మరొకటి వేయడానికి ఆస్కారం లేదు. 36 లక్షల ఎకరాలలో వరి పండాలంటే 640 టియంసి నీరు కావాలి. పంటలకు కంటిన్యుయస్‌గా నీరు వాడుతున్నారు. It is a fact on ground. It may not be concealed. లక్షల ఎకరాల పంటలకు తడి పెడతారు. ప్రభుత్వానికి ధైర్యం, సాహసం వుంటే ఎక్సెస్ నీరు వాడుతున్న వారికి కట్ చేసి, ఇక్కడ కేటాయించమనండి. సాహసం చేసి ముందుకు వస్తారా? అటువంటి ప్రయత్నం చేస్తారా? ఏ విధానం అవలంబించబోతున్నారు? నేను చెప్పేది అబద్ధం అవుతే ఖండించండి. మనకు 347 టియంసి వాటర్ కేటాయింపు వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కట్టిననాడు అది కేవలం యిరిగేషన్ ప్రాజెక్ట్ మాత్రమే. శ్రీశైలం ప్రాజెక్ట్ కేవలం హైడల్ విద్యుత్ ప్రాజెక్టు మాత్రమే. నాగార్జునసాగర్ లో పవర్ ప్రాజెక్ట్, శ్రీశైలంలో యిరిగేషన్ వచ్చింది పరిణామ క్రమంలో. పరిణామ క్రమంలో మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. విద్యుదుత్పాదన చేయగా ఎక్సెస్‌గా వున్న నీరు సముద్రంలోకి పోతున్నందున టెయిల్ ఎండ్ పాండ్స్ కట్టండని అడిగాము. అందుకు ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్, సిడబ్ల్యుసి క్లియరెన్స్ కూడా వచ్చింది. ఎందుకు ఆరకంగా టెయిల్ ఎండ్ పాండ్స్ కట్టరు? పుట్టంగండి వద్ద లిఫ్ట్ కడతారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వల మీద లిఫ్టులు కడతామని అంటారు. కల్వకుర్తి, నెట్టెంపాడు వద్ద లిఫ్టులు కడతామని అంటారు. యాజ్ ఆ టుడే మహబూబ్ నగర్ దగ్గర 40 లిఫ్టులను ప్రభుత్వం నిర్మించింది. అందులో నాలుగైదు లిఫ్టులు మాత్రమే పని చేస్తున్నాయి. ఈ రకంగా పరిస్థితులు వుంటే , వీటన్నింటిని కలగాపులగం చేసి , వాస్తవాలు ఒక రకంగా వుంటే మరొక రకంగా చెప్పి , శిలాఫలకాలకు పరిమితం చేశారు. ఆ శిలాఫలకాలన్నీ గాలిలో తేలుతున్నాయి. బడ్జెట్ కేటాయించినా ఖర్చు చేయడం లేదు. గత ఎనిమిది సంవత్సరాల్లో కేటాయించిన దానిలో ఎంత ఖర్చు చేశారు? ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. కల్వకుర్తికి సంబంధించి లెక్కలతో సహా చదివి చెప్పాను. మరలా చెబితే చర్విత చర్వణం అవుతుంది. నాలుగు సంవత్సరాలు వరుసగా బడ్జెట్ కేటాయించి ఒక్క పైసా కూడా ఖర్చు చేయంది ఈ ప్రభుత్వం కాదా? ఈ ప్రభుత్వం కొత్త ట్రిబ్యునల్‌కు వెళ్లేముందు అవసరమైతే శాసనసభను సమావేశపరచి, లేదా మరొక రోజు పొడిగించి , కృష్ణా జలాలను పునః పంపిణీ చేసి తెలంగాణా ప్రాజెక్టులకు నికర జలాలు, నీటి కేటాయింపు చేయండి. లేనట్లయితే ప్రాజెక్టులు కట్టరని అర్థం చేసుకోవలసి వుంటుంది. మీరెన్ని చెప్పినా ప్రజలు నమ్మరు. ఇది గత తెలంగాణా అనుభవం . వర్తమానం కూడా అదే విధంగా వుంది. మీరు వేసిన శిలా ఫలకాలు ఫలకాలుగానే మిగిలిపోతాయి. ప్రజల గొంతుకలను మీరు నొక్కలేరు. తెలంగాణా ప్రజలు మీకు ఏరకంగా బుద్ధి చెప్పాలో ఆరకంగా చెబుతారని మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, వారు నా పేరు తెచ్చారు, నాకు అవకాశం యివ్వండి. అధ్యక్షా, చంద్రశేఖరరావు గారు మాట్లాడుతూ ఆర్‌డియస్ గురించి ప్రస్తావించారు. ఆర్‌డియస్‌ను మొదలుపెట్టింది 1958లో . నేను మంత్రిని అయిన తరువాత టెయిల్ ఎండ్ ఏరియాస్‌కు నీరు రాని పరిస్థితి వుంటే, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే , లింక్ కెనాల్‌ను శాంక్షన్ చేసి పూర్తి చేయడం జరిగింది. ఈ సంవత్సరం రబీలో 30 నుండి 35 వేల ఎకరాల వరకు నీరు యిచ్చి తీరతాము. ఇంత కరువు వున్నా టెయిల్ ఎండ్ ఏరియాస్‌కు నీరు యిచ్చే పరిస్థితిని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం తీసుకువచ్చింది.

మ.12.30

అధ్యక్షా, అదే విధంగా కల్వకుర్తి విషయానికి వస్తే, గతంలో వేసిన ఎస్టిమేట్స్ ప్రకారం అయితే 13 సార్లు లిఫ్ట్ చేయవలసిన పరిస్థితి ఉండేది. అయితే మేమందరం పుట్టంగండి దగ్గర 100 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు చూసిన

తరువాత మాకు కూడ నమ్మకం వచ్చింది. దాని తరువాతనే ఈ కల్వకుర్తి ప్రాజెక్టు కూడ సాధ్యమవుతుందనే నమ్మకం కలిగి, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఈనాడు పూర్తి చేసేందుకు టెండర్లు పిలవడం జరిగింది. పనులు కూడ పూర్తవుతాయని చెప్పి మనవి చేస్తున్నాను. అదే విధంగా గత ఎనిమిది సంవత్సరాలలో 550 కోట్ల రూ.లు కేటాయించి జూరాల ప్రాజెక్టును ఈనాడు పూర్తి చేసుకున్న ఘనత కూడ తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మనవి చేస్తున్నాను. ఈనాడు భీమాలో అంతర్భాగమైన సంగంబండ ప్రాజెక్టును కూడ పూర్తి చేసుకోబోతున్నాం . వాస్తవానికి నిజాం సర్కారు తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక ఎకరానికి కూడ నీరు ఇవ్వని పరిస్థితి ఉంటే, ఈ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలో లక్షలాది ఎకరాలకు నీరు ఇచ్చే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అయితే ఈనాడు తెలంగాణా సెంటిమెంట్ తీసుకొని వచ్చి, ప్రజల్ని రెచ్చగొట్టే విధానం మంచిది కాదని చెప్పి చంద్రశేఖర్‌రావుగారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ బి. రాజశేఖర్ రెడ్డి (నందికొట్కూరు): అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని జిల్లాలు కూడ గత సంవత్సరం తీవ్ర కరవుకు గురయ్యాయి. హైదరాబాద్ జిల్లా తప్ప అన్ని జిల్లాల్లో తాగేందుకు కూడ నీరు లేని పరిస్థితి గత సంవత్సరం మనం చూశాం . చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజలు అలమటించారని చెప్పి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మళ్లీ ఈ సంవత్సరం ఏదో బ్రతుకు తెరువు బాగుంటుందని చెప్పి కొండంత ఆశతో ఎదురు చూస్తే, ముఖ్యంగా ఇప్పటికీ కూడ వర్షాలు సరిగా కురవడం లేదు. యావరేజ్ రేయిన్‌ఫాల్ కంటె తక్కువుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇది ఆందోళన కల్గిస్తున్న విషయం . ఈ సందర్భంగా కృష్ణా జలాల మీద ఈ రోజున ఈ చర్చను తీసుకొని రావడం ముదావహం . రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ ప్రాంతాల్లో, వివిధ జిల్లాల్లో కృష్ణా జలాల మీద ఆధారపడినటువంటి ప్రాంతపు ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మరి ఈ సమయంలో దీనిని శాసనసభలో చర్చకు తీసుకొని రావడంతో, ప్రజలంతా ఎదురుచూస్తున్నారు, ఇక్కడ ఏమి చర్చలు జరగబోతున్నాయో అని. ముఖ్యంగా మనం ఒకసారి చూసుకుంటే, కృష్ణా జలాలు మూడు రాష్ట్రాలకు సంబందించిన జలాలు. కృష్ణా నది మహారాష్ట్రలో పుట్టినా, అది ఆ తరువాత కర్ణాటక రాష్ట్రంలోకి ప్రవేశించి, ఆంధ్ర రాష్ట్రంలో మనం అనుకుంటున్నటువంటి మూడు ప్రాంతాలకూ త్రాగునీరు, సాగు నీరు అందిస్తూ, ఈ రోజు మనల్ని ఆదుకుంటున్న నది ఇది. దీంట్లో మనం గమనించవలసింది, ఈ రోజున మహారాష్ట్రలో వర్షాలు తక్కువ అయిపోయాయి. ఆ మాటకు వస్తే , కర్ణా టకలో కూడ ఎప్పుడూ లేని విధంగా
కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి జిల్లాలో అత్యంత తక్కువ వర్షపాతం నమోదు అవుతూ ఉంది. ఇది చాల భయంకరమైన విషయమని మీ దృష్టికి తీసుకొని వసున్నాను. ఈ రోజున మన రాష్ట్రంలో పడిన వర్షాలకు గాను అతి తక్కువ నీరు కృష్ణా నదిలోకి చేరుతున్నది. కాని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో పడినటువంటి వర్షాల వల్లనే కృష్ణా నది మీద మనం కట్టుకున్న ప్రాజెక్టులన్నీ ఆధారపడి ఉన్నాయనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. దురదృష్టం ఏమిటంటే, కర్ణాటకలోని కొన్ని జిల్లాల్లో అయితే (–) 67, మరి కొన్ని జిల్లాల్లో అయితే (–)34, అదే రకంగా మరి కొన్ని జిల్లాల్లో (–)51 చొప్పున రేయిన్ ఫాల్ నమోదయింది. దీనివల్ల చాల తీవ్రంగా నష్టపోయేది మన ఆంధ్ర రాష్ట్రమే అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా చూసినపుడు, అధ్యక్షా, ఎన్నడూ లేని విధంగా ఈ రోజు మనం యూరప్‌లో చూసినా, జర్మనీలో చూసినా, అక్కడ 43 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయి, గొప్ప హీట్ వేవ్స్ వచ్చి దాదాపు మూడు వేల మంది చనిపోయారు. అదే విధంగా ఫ్రాన్స్‌లో కూడ టెంపరేచర్ విపరీతంగా పెరిగిపోయి వందలాది మంది చనిపోతున్నట్లుగా మనకు న్యూస్ వస్తూ ఉన్నది. ఈ విధంగా ప్రపంచమంతటా నేచరల్ కెలామిటీస్ వల్ల, ఫెయిల్యుర్స్ వల్ల , ప్రకృతి కరుణించకపోవడం వల్ల ఇటువంటి వాతావరణ మార్పులు కలిగి, వర్షాలు కురవకపోవడం చాల ఆందోళన కల్గించే విషయం . ఇటువంటి పరిస్థితుల్లో అసలు విషయాన్ని ప్రక్కకు పెట్టి, రకరకాలైన ఆందోళనలు ..........

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టండి సార్ .

శ్రీ బి. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, వర్షాలు రాకపోవడం వల్ల రిజర్వాయర్లో నీరు చేరకపోవడం వల్ల సాగునీటి సమస్య ఏర్పడింది. అయితే దానిని రాజకీయంగా ఉపయోగించుకొనేందుకు ప్రయత్నం చేయడం చాల దురదృష్టకరమైన విషయమని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అధ్యక్షా, కృష్ణా జలాల మీద గతంలో మనం ఇదే సభలో చాలసార్లు చర్చించుకున్నాం . ఆలమ్మట్టి ప్రాజెక్టు విషయంలో కాని, అప్పర్ తుంగ ప్రాజెక్టు విషయంలో కాని మనం కృష్ణా జలాల గురించి చర్చించుకోవడం జరిగిందని చెప్పి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. కృష్ణా జలాలు మూడు రాష్ట్రాలకు సంబంధించినది కాబట్టి వివాదాలకు గురికాక తప్పదు. ఇక్కడే కాదు, అంతర్జాతీయంగా చూసినా కూడ జలాల విషయంలో ఇండియాకు పాకిస్థాన్‌కు, బంగ్లాదేశ్‌కు ఇండియాకు మధ్య, అదే విధంగా అమెరికాకు కెనాడాకు, నైల్ నది మీద అయితే తొమ్మిది దేశాల మధ్య వివాదాలు ఉన్న విషయం మీ అందరికీ తెలుసు. అదీ కాకుండా ఈ దేశంలో ఎన్ని నదులుంటే, అన్ని నదుల మీద వివాదాలు ఉన్నాయి. మొన్ననే మనం చూశాం కావేరి నదీ జలాల గురించి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య జరిగిన వివాదాం . చివరకు సుప్రీంకోర్టు దాని మీద కొంతవరకు ......సార్, సభను ఆర్డర్‌లో పెట్టండి.... అదే విధంగా మన దేశంలో ఉన్న ముఖ్యమైనటువంటి వివాదాలను ఒకసారి మీ దృష్టికి తీసుకొనివస్తాను. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల మీద వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. అదే రకంగా కావేరి నది మీద తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తూ ఉన్నది. నర్మదా నది మీద గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల నడుమ నడుస్తున్నది. అదే రకంగా తుంగభద్ర ప్రాజెక్టు మీద కర్ణాటకకు, ఆంధప్రదేశ్‌కు మధ్య వివాదం జరుగుతూ ఉన్నది. రంగవాన్ డామ్ విషయంలో, దాని నీటిపారుదల విషయంలో యు.పి., ఎం.పి.ల మధ్య జరుగుతున్నది. అదే రకంగా కోయనా రివర్ మీద బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం జరుగుతున్నది. అట్లాగే కిల్లారి నది మీద మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదం నడుస్తూ ఉన్నది. అంతకు ముందు డిసైడ్ అయిన మ్యాటర్స్ కూడా చాలా ఉన్నాయి, కాని నేను చెప్పేదేమింటంటే ఈ విధంగా అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదం ఈ దేశానికి కొత్త కాదని చెప్పి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వాస్తవానికి అంతర్జాతీయంగా నదీ జలాల పంపకం విషయంలో తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవడంలో సాధారణంగా హెల్సింకీ రూల్స్ ఎక్కువుగా పాటిస్తున్నారు. దాని ప్రకారం ట్రిబ్యునల్స్ అయితేనేమి, సుప్రీంకోర్టు అయితేనేమి, సెంట్రల్ గవర్నమెంట్ అయితేనమి వివాదాల పరిష్కారానికి కొంత వరకు సంప్రదింపుల ద్వారా చేసుకోవడం జరిగిందని కూడ మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వాస్తవంగా అన్ని ంటిలో ఈ హెల్సింకీ రూల్సే చాల వరకు పాటించామని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

మ.12.40

కొంతమంది ఇప్పుడే మాట్లాడుతూ, అధ్యక్షా, మా వద్ద ఉన్న నీరు కిందకి పోవడానికి వీలు లేదు, పక్కన ఉన్న మాకే హక్కు లభిస్తుందని అన్నారు. కాని ఇది చాల తప్పు. హెల్సింకీ రూల్సు ప్రకారం డ్యామ్సు కట్టే సందర్భంలో అంతకు ముందు దీని మీద ఎవరు ఆధారపడ్డారు, ఎవరు సాగు చేస్తూ జీవిస్తున్నారు అటువంటి అంశాలనన్నింటినీ కన్సిడర్ చేస్తారు. ఆ విధంగా పూర్తిగా వారికి న్యాయం చేశాక కొత్తగా డ్యామ్సు, రిజర్వాయర్సు కట్టి నీరివ్వాలని రూల్సులో పొందుపరచారు. వాస్తవంగా ఇంటర్నేషనల్ లెవెల్లో, నేషనల్ లెవెల్లో వివాదాలను పరిష్కరించేటప్పుడు ఈ రకంగా చూడాలి. ఆ రకంగా అమెరికా, కెనడాల మధ్య పరిష్కారం జరిగింది. ఈ దేశంలో ఉన్న నదుల మీద సమస్యలు వచ్చినపుడు ఆ విధంగా పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వాటన్నింటినీ చర్చకు తీసుకోవలసిన అవసరం ఉంది.

అంతేకాకుండా ముఖ్యంగా కృష్ణా జలాల విషయంలో మనం అనుకుంటున్నట్టు ఈ 3 ప్రాంతాల విషయానికి వస్తే, మనకు భాష ప్రాతిపదికన రాష్ట్రాలుగా రీఆర్గనైజ్ అయ్యాయి. చరిత్ర చూస్తే హైదరాబాదు స్టేట్‌లో రీఆర్గనైజ్ అయినపుడు ఆంధ్రప్రదేశ్‌గా మారినపుడు, హైదరాబాదు స్టేట్‌లో ఉన్న 3 భాగాలను 3 స్టేట్సులో కలిపిన విషయం నేను గుర్తు చేస్తున్నాను.

రీఆర్గనైజ్ అయినపుడు కర్ణాటకకు రాయలసీమలో కొన్ని ప్రాంతాలను ధారాదత్తం చేయడం జరిగింది. రీఆర్గనైజ్ చేసినపుడు భాష ప్రాతిపదికన చేశారే తప్ప, నీటిపారుదలను బేసిస్‌గా చేసుకుని చేయలేదు.

కృష్ణా జలాల పరీవాహక ప్రాంతాలను, గోదావరీ జలాల పరీవాహక ప్రాంతాలను స్టేట్స్‌గా మనం ఏర్పాటు చేసుకోవాలి. కేవలం భాషను మాత్రమే ప్రాతిపదికగా చేసుకుని ఈ స్టేట్సును ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దాని వల్ల ఈ రోజు అనేక రకాలైన సమస్యలను ఎదుర్కోవాల్సివస్తోంది. కృష్ణా జలాలను జస్టిస్ బచావత్ తీర్పు ప్రకారం ఆ రోజు నిర్ణయించిన ప్రకారం 811 టిఎంసిల నీరును 3 ప్రాంతాలకు కేటాయించుకోవడం జరిగింది. ప్రాజెక్టువైజుగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కృష్ణా డెల్టా , కోస్తా తీరం మున్నేరు, నాగార్జునసాగరు కుడి ఎడమ కాల్వలు, తుంగభద్ర, కెసి కెనాల్, తుంగభద్ర ఎగువ కాల్వ వంటివి. రాయలసీమ, కోస్తా, తెలంగాణా ప్రాంతాలకు బచావత్ అవార్డు ప్రకారం నీటికి కేటాయింపులు జరిగేయో ఒకసారి చూడాలి.

ముఖ్యంగా నేను తెలియజేసేది, కృష్ణా నది ఎక్కడో మహరాష్ట్రలో వెస్టరన్ ఘాట్సులో పుడుతుంది. అలా పుట్టిన కృష్ణా రివర్ కర్ణాటక రాష్ట్రంలో ప్రవేశించి, అక్కడ నుండి ఆంధ్రరాష్ట్రంలో ప్రవేశించే లోపు వారు అనేక రకాలైన డ్యామ్సును, రిజర్వాయర్సును కట్టుకోవడం జరిగింది. అనేక పవరు ప్రాజెక్ట్సును కట్టుకోవడం జరిగింది. కోయినా డ్యాం మహరాష్ట్రలో ఉంది. ఇరిగేషను డ్యాం కాదు అది పవర్ ప్రాజెక్టు డ్యాంగా కట్టారు. అది వాస్తవంగా బంగాళాఖాతంలోకి రావాల్సిన నది. కోర్సును ఛేంజ్ చేసి, కోయినా ప్రాజెక్టు ద్వారా అరేబియా సముద్రంలోకి మళ్లించారు. మహరాష్ట్ర లో నీరు రెడ్యూస్ అయిపోయింది. గౌరవ సభ్యులు చెప్పారు, కర్ణాటకలో అయితే ఇష్టం వచ్చినట్లు అల్మట్టి, నారాయణపూర్, తుంగభద్ర నది మీద అనేక రకాలైన డ్యామ్సు కట్టడం జరిగింది. ముఖ్యంగా మన రాష్ట్రంలో కృష్ణా నది మీద ఆధారపడిన ప్రజలు చాలా మంది ఉన్నారు. ఈ తుంగభద్ర డ్యాము ఎప్పుడో కృష్ణదేవరాయల కాలంలో కట్టినది. తర్వాత మోడర్నయిజు చేశారు. మార్పులు చేశారు. ఆ తర్వాత వచ్చినది శ్రీశైలం ప్రాజెక్టు. అంతకు ముందు నాగార్జున సాగరు ప్రాజెక్టు ఇరిగేషను కోసం రావడం జరిగింది.

150 సంవత్సరాల క్రితం సర్ ఆర్థర్ కాటన్ అనే మహానుభావుడు వచ్చారు. ఆయనకు మన ఆంధ్ర రాష్ట్రం అందరూ శాల్యూట్ చేయాలి. ఆయన మానవుడో దేవుడో నాకు అర్థం కాదు. ఎక్కడో తంజావూరులో డ్యాం కడితే, అక్కడ సక్సెస్ అయిందని ఆంధ్రరాష్ట్రానికి పిలిచారు. ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి నది మీద డ్యాం కట్టించి, లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయడం జరిగింది. కృష్ణా బ్యారేజి కట్టించారు. ప్రకాశం బ్యారేజిగా దానినిపుడు మనం మార్చుకున్నాం. దాని ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు వస్తోంది. మాకు ఉన్న కె.సి. కెనాల్ కూడా ఆర్థర్ కాటన్ గారి చలవే. ఇది కాకుండా ఉత్తర భారతదేశంలో కూడా చాలా ప్రాజెక్టులు వారు కట్టారు. ఇప్పుడున్న మెషీన్సు, టెక్నాలజీ, ఇంజనీరింగు స్కిల్సు అప్పుడు లేవు. కేవలం మేన్ పవర్‌తో వాటిని నిర్మాణం చేశారు. వాటి ద్వారా లక్షల ఎకరాలకు నీరు సప్లయి చేసుకుంటున్నారు. మా తుంగభద్ర, నాగార్జున సాగరు, కృష్ణా బ్యారేజీ, శ్రీశైలం ప్రాజెక్టు జవహర్లాల్ నెహ్రూ నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పవర్ ప్రాజెక్ట్సు ఏర్పాటు చేశారు.

ఇప్పుడు కొందరు గౌరవ సభ్యులు చెబుతున్నారు. అది చాలా బాధాకరంగా ఉంది. తెలంగాణా పోగొట్టుకుందని, మాకు ఏమీ దక్కలేదని అన్యాయంగా మాట్లాడుతున్నారు. నేనైతే వాస్తవంగా అప్పుడే మాట్లాడాలనుకున్నాను, కాని నాకు తమరు అవకాశం ఇవ్వలేదు. ఆ రోజు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసే టైములో దాదాపు 7 లక్షల 50 వేల ఎకరాలకు నీరు పారే సిస్టం ఉంటే, దానిని పూర్తిగా రద్దు చేసి, నాగార్జున సాగరు వద్ద కడితే ఈ రోజు సర్కారుకు, తెలంగాణాకు నీరు సప్లయి కావడం లేదా? మీ దృష్టికి తెస్తున్నాను. రాయలసీమ వాస్తవంగా బాగుపడాలి, ఆ రకంగా ఉండాలి, ప్రతి గ్రామం అంత అభివృద్ధి కావాలని అనుకుంటే తెలంగాణాలో ఉన్న మిర్యాలగూడాలా ఉండాలి. మిర్యాలగూడ ఏ రకంగా అభివృద్ధి చెందిందో స్టడీ చేయాలి. ఆ రకంగా ఆ ప్రాజెక్టును మేము పోగొట్టుకోవడం జరిగింది. ఈరోజు హైదరాబాదు రాష్ట్ర రాజధాని. ఆ రోజు రాజధానిని కర్నూలు

నుంచి తరలించుకు వచ్చి, హైదరాబాదుకు తెస్తే అడిగిన నాథుడు లేడు. ఈ రాష్ట్రం కోసం మేము త్యాగం చేశాం. పోగొట్టుకున్నది మేము.

రాయలసీమ గురించి ఈ రోజు లెక్కలు చూపిస్తాను. నీటి పారుదల విషయం చూస్తే కోస్తా ,రాయలసీమ, తెలంగాణా ఈ మూడు ప్రాంతాలను చూడాలి. కోస్తా ప్రాంతంలో ఉన్న సాగు భూమిలో దాదాపు 43 శాతం నీటిపారుదల కింద ఉంది. వివిధ రకాల ప్రాజెక్టులు, బోరువెల్సు, చెరువుల ద్వారా నీటి పారుదల సౌకర్యాలున్నాయి. తెలంగాణాలో అయితే బోరువెల్సు తీసుకోవాలి. ఇక్కడ 42 శాతం భూమి సాగులో ఉంది. తెలంగాణాలో సాగుచేస్తున్న భూమిలో 42 శాతం భూమికి నీటిపారుదల ఏర్పాటు ఉంది. సర్కారులో 43 శాతం, తెలంగాణాలో 42 శాతం భూమికి నీటిపారుదల సౌకర్యం ఉంది. కాని మా రాయలసీమలో కేవలం 15 శాతం మాత్రమే ఉంది. ఇది చాలా బాధాకరం.

ను . 12 . 50

ఈ రోజు చంద్రశేఖర రావుగారు హైదరాబాద్ గురించి చెప్పారు . బళ్లారి జిల్లాను అత్యంత కీలకమైన తుంగభద్ర డ్యాంతో సహా మీ ఆంధ్ర రాష్ట్రంలో కలుపుకోండి అని చెబితే రాజకీయ కారణాల వలన ఆ డ్యాంతో సహా బళ్లారిని తీసుకునిపోయి కర్ణాటకలో కలపడం వలన మాకు అన్యాయం జరగలేదా ? ఇన్ని అన్యాయాలకు గురియిన మేము మాత్రం ఆంధ్ర రాష్ట్రం కోసం అక్కడ ఒక ఉక్కు కర్మాగారం నిర్మాణం చేయాలని అంటే, జాప్యం జరుగుతుంటే , ఆందోళనకు గురి చేస్తుంటే, ఆ ప్రజలు ఆందోళన చేసేప్పుడు దాదాపు 20, 30 మంది మా రాయలసీమ వాసులు పోలీసు కాల్పులలో చనిపోయారు . ఏమి త్యాగాలు చేశారు చంద్రశేఖర రావుగారు . ఆల్మట్టి డ్యాం పెంచడం ఆంధ్రప్రదేశ్ను తొక్కి పారేయడం తప్ప మరొకటి కాదు . రిజర్వాయర్లలో పొజీషన్ తీసుకుంటే, శ్రీశైలంలో అయితే, 308 టిఎంసి కెపాసిటీ ఉండాల్సింది 111 టిఎంసి ఉంది . తుంగభద్ర డ్యాంలో అయితే 111 టిఎంసి కెపాసిటీ ఉండాల్సింది 65 టిఎంసి ఉంది . సూరారం రిజర్వాయరు కెపాసిటీ 11 . 94 టిఎంసి కాగా ఈ రోజున 7 . 74 ఉంది . నాగార్జున సాగర్లో 408 టిఎంసి, తుంగభద్రలో 179 టిఎంసి ఉన్నట్లు మీ దృష్టికి తెస్తున్నాను . ఆల్ మట్టి ఎత్తు, కెపాసిటీ పెంచితే, ఆంధ్రప్రదేశ్లో ఏడ్వనిరైతు ఉండడు . కృష్ణా డెల్టా నాగార్జున సాగర్లో ఉన్న రైతు గానీ, నా మాదిరిగా కెసి కెనాల్ క్రింద రైతుగా బ్రతుకుతెరువు సాగిస్తున్న నాలాంటి వాడయినా, ముంపుకు గురై సర్వస్వం కోల్పోయి, గట్టున ఇల్లు కట్టుకుని వుంటున్న వాలాంటి వారికి ఆల్మట్టి చూస్తే కన్నీళ్లు వస్తాయి . అక్కడ ఓవర్ఫ్లో అవుతున్నది . ఖచ్చితంగా ప్రతిరైతు కన్నీళ్లు కాదు, రక్తం కండ్ల నుండి కారుతుంది అని తెలియజేస్తున్నాను . హైట్ ఎక్కువ చేయాలని డిమాండ్ చేస్తున్నారు . ఇదే గౌరవసభ్యులు గతంలో ఆల్మట్టి హైట్ పెంచాలని అడిగారు . దానికి ఒక ప్రపోజల్ పెట్టారు . ఏమంటే ఉమ్మడి ప్రాజెక్టుగా చేయించి నీరు కంట్రోల్ అంతా సెంట్రల్ గవర్నమెంట్కు ఇవ్వండి అని అడుగుతున్నారు . ఈ నాడు మాట మారుస్తున్నారు రివర్ వ్యాలీ అథారిటీ ని ఏర్పాటుచేయాలని అన్నారు . ఆల్మట్టి నుండి కెనాల్ తెచ్చి తెలంగాణాకు పారిస్తూ, ఎత్తు పెంచాలని డిమాండ్ చేశారు . మర్చిపోతే రికార్డులు చూడండి ఎంత దారుణమో . ఈ రోజు శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం గురించి వారు చెప్పారు కరక్టుగా చెప్పారు . ఇంకొక విషయం . అది హైడల్ ప్రాజెక్టుగా ఉండగా ఎన్ టి రామారావుగారి హయాంలో కరువుకు గురౌతున్న రాయలసీమ కేవలం కొద్దిగా నీటిపారుదల ఉండి, త్రాగునీటి సౌకర్యం ఇవ్వాలని తెలుగుగంగ రావాలని, ఎస్ఆర్బిసి రావాలని కొన్ని ప్రాజెక్టులను ప్రతిపాదించడం, అందులో కొన్ని సర్వే స్టేజిలో ఉండడం వేరే విషయం . ఈ ప్రాజెక్టు రాయలసీమకు లక్షలాది ఎకరాల్లో నీరు పారించే ప్రాజెక్టు, కెనాల్ డ్రైవ్ ద్వారా చెన్నై నగరానికి నీళ్లు తీసుకుని పోవాలని స్కీం వేస్తున్నారు . కర్నూలు, కడప జిల్లాలకు నీరు పారాలనే ఉద్దేశ్యంతో ఈ స్కీముకు వేల కోట్లు ఖర్చుచేశారు . వాస్తవంగా ఈ రోజు 854 అడుగులు ఉన్నప్పుడు కెనాల్స్కు నీరు పారే అవకాశం లేదు . ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితే ఈ రోజు సెప్టెంబరు పూర్తి కావస్తున్నది, అక్టోబరు రాబోతుంది . అప్పటికి ఇంకా 75 టిఎంసి శ్రీశైలం ప్రాజెక్టుకు చేరితే తప్ప 754 అడుగులు చేరదు . అది చేరిన తరువాత మళ్లీ 10, 15, 20 టిఎంసి ల నీరు ఇవ్వాల్సి ఉంటుంది . ఇది సాధ్యమా ? కాదు . అందని ద్రాక్షపండు మాత్రమే . మీడియా మీటింగ్లలో చెప్పాను, పదే పదేచెప్పాను . 854 మ్యాజిక్

ఫిగరు . ఇది కర్ణాటక, మహారాష్ట్ర వారికి ఎక్కువ ఐపోయి కక్కిన నీళ్లు మనకు వస్తే తప్ప 854 ఉండే పరిస్థితి లేదు . మొదటి నుండి చెబుతున్నాను మాధవరెడ్డి కెనాల్ ఫ్లో నుండి లిఫ్ట్ ద్వారా నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్, భీమా , కల్వకుర్తి ఇచ్చంపల్లి ల మీద ఆధారపడిన వారికి 854 రావాలంటే , మనిషి పల్స్, హార్ట్ 72 సార్లు కొట్టుకుంటే మనిషి బ్రతుకుతాడు లేకపోతే లేదు అన్నట్లుగా ఈ 854 హైట్ వచ్చి నీరు విడుదల కాకపోతే రాయలసీమ బ్రతికే పరిస్థితి లేదు . బ్రతకాలంటే ఈ రోజు లిఫ్టే శరణ్యం . లిఫ్ట్ ద్వారా ఈ కెనాల్‌కు నీళ్లు ఇవ్వాలని ప్రతిసారి సలహా ఇచ్చాను . అది తప్ప వేరే మార్గం లేదని తెలియజేస్తున్నాను . ఆల్ మట్టి ఎత్తు పెంచితే లిఫ్ట్ చేసుకోడానికి వీలుంటుందా ? దీనిని నేను తీవ్రంగా రాయలసీమ రైతాంగం తరపున ఖండిస్తున్నాను . ఈ తప్పుడు సలహా ఏ దైతే ఉందో, అది రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమ వాసులకు అన్యాయం కలిగించే విషయం . నేను ఈ రోజు గౌరవసభ్యులను ఇంకొక ప్రశ్న వేస్తున్నాను . మా రాయలసీమలో ఉన్న భూములు ఎకరం రు 50, 60, 70 వేలు లేక ఒక లక్ష రూపాయంల వరకు ఉండగా పంజాగుట్ట కానీ, ఆబిడ్స్‌లో కానీ బంజారాహిల్స్‌లో చదరపు గజం విలువ ఒక గ్రామాన్ని కొనే పరిస్థితిలో రాయలసీమ ఉంది . ఇండస్ట్రియల్‌గా డెవలప్ అయింది . ఉద్యోగాలు ఉన్నాయి, 43 శాతం మేరకు నీటిపారుదల ఉంది . ఇన్ని చేసిన తరువాత కూడా ఇంకా రాజకీయ కారణాలతో ఈ రోజు మేము వెనుకబడ్డాము మాకు నీళ్లు ఇవ్వండి అంటే నీరు కాదు . ఆర్‌డిఎస్ గురించి చెబుతాను . కెసి కెనాల్ రైతు హక్కుల పరిరక్షణ సంఘం అని 10 సంవత్సరాల క్రితం స్థాపించితే, ఒక ఉద్యమం నడిచింది . దానిపై కమిటీ వేశారు . మా తండ్రిగారు శేషశయనా రెడ్డిగారు ఎంఎల్‌ఏగా వున్నారు రవీంద్రనాధ్ రెడ్డి, ఆలంపూర్, చిన్నారెడ్డి, వనపర్తి, వరదరాజులు రెడ్డి, మైదుకూరు ఎంఎల్ఏ కూడా వీరంతా ఆ కమిటిలో సభ్యులుగా ఉన్నారు . ఈ రోజు ట్యాంపరింగ్ చేశారని మాట్లాడుతున్నారు . ఆర్‌డి ఎస్ గురించి మాట్లాడింది ఏమిటి ? ఈ రోజున జరుగుతున్నది ఏమిటి ? స్లూయిస్ నిర్మాణం అన్నారు . నీటి పారుదల విషయంలో అత్యంత కీలకమైనది లోయర్ రైపేరియన్ రైట్స్ . క్రింద వున్న వాడిని బ్రతికించాలి, హక్కులు కలిగించాలనేది సిద్ధాంతం . ఇంటర్నేషనల్ లెవెల్లో గానీ, నేషనల్ లెవెల్లోగానీ ఇదే పద్ధతి ఉంటుంది . అక్కడ 9 తూములు ఉంటే సిమెంటు, కంకర తీసుకుని 7 తూములు మూసివేశారు . రెండు ఉంటే వాటిని కూడా మూసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . సుంకేశుల డ్యాంమీదకు ఎన్ని ప్లేసెస్‌లో చేస్తున్నారో ప్రచారం చేస్తున్నారు . నీటి పారుదల విషయంలో మీ నీరు మీరు తీసుకోండి, మిగతా ప్రాంతాలకు రావలసిన నీరు మా ప్రాంతానికి పంపాలని అడుగుతున్నాను . కెసి కెనాల్ ద్వారా 2 లక్షల 80 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించితే 1 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టు ఉంది . మా నీళ్లు దొంగతనం చేశారు, దోపిడీ చేశారని వారు ప్రచారం చేయడం నా రైతాంగాన్ని కించపరచడం తప్ప మరొకటి కాదని ఈ సభ దృష్టికి తెస్తున్నాను . ఈ రోజు ఈ పరిస్థితిలో రిజర్వాయర్ల ద్వారా మనకు ఉన్న కేటాయింపులలో మనకు వస్తున్న నీరు శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జున సాగర్‌కు నీరు 8 . 56 టిఎంసి .లు

మ.1.00

( డా. జి.చిన్నారెడ్డిచే తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, మీ దృష్టికి తీసుకువస్తున్నాను, నాగార్జునసాగర్‌కు కావలసిన నీరు ....

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి)ః సర్, బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు వ్యవసాయంపైన జరిగే చర్చలో కాని, ఇరిగేషన్‌పైన జరిగే చర్చలో కాని, లేక రైతాంగం యొక్క సమస్యలపైన కాని ఎప్పుడు మాట్లాడినా, వారంటే మా అందరికీ కూడా చాలా గౌరవం. నేను మీ ద్వారా వారికి చెప్పేది ఏమిటంటే, ఆర్.డి.ఎస్. విషయంలో వారు చెప్పిన వాటితో నేను ఏకీభవించడం లేదు. ఈరోజు లోయర్ రైపేరియన్ రైట్స్ గురించి వారు మాట్లాడుతున్నారే, what about the upper riparian rights? ఈ రోజు మహబూబ్‌నగర్ జిల్లా చాలా వర్షాభావ పరిస్థితులకు నిలయమైన జిల్లా. జిల్లాలో వుండే మూడవ వంతు జనాభా వలసలు పోతున్నారు. అటువంటి జిల్లాలో అతి పురాతనమైన ప్రాజక్ట్ ఆర్.డి.ఎస్. దీని క్రింద 87,500 ఎకరాల ఆయకట్టను నిర్ధారణ చేసారు. ఆ జిల్లాకు 16 టి.ఎం.సి.ల నీరు ఇవ్వాలని నిర్ధారణ జరిగింది.

గత 20 సంవత్సరాలనుంచీ చూడండి. ఏ సంవత్సరమైనా 6 టి.ఎం.సి.ల కంటే ఎక్కువ వాటర్ వచ్చిందా అని అడుగుతున్నాను. అంతే కాక వారు అడిగినట్లుగా లోయర్ రైపేరియన్ రైట్స్ ఏవైతే అంటున్నారో, ఆ ప్రకారం 39.9 టి.ఎం.సి.ల నీరు పోవాలి. మీరు 20 సంవత్సరాల చరిత్ర చూడండి. ఏ సంవత్సరం చూసినా 30 టి.ఎం.సి.ల కంటే ఎక్కువ నీరు తీసుకుని పోయారా ? ఇప్పటికీ కూడా గ్యాప్ ఆయకట్టు వుందని చెబుతున్నారు. కన్‌స్ట్రక్షన్ స్లూయిస్‌లు 19 వున్నాయి. నేను కాదని అనడం లేదు. వాటిలో 10 మాత్రమే మూసివేయడం జరిగింది. అవి కూడా రెండు వరుసలలో వున్నాయి. ఆ పైన వుండే 9 స్లూయిస్‌లను కన్‌స్ట్రక్షన్ అయిన తరువాత మూసివేయవలసిన అవసరం వుంది.

ఎం.ఎల్.ఎ.ల కమిటీ మీటింగ్ జరిగిందని వారు చెబుతున్నారు. ఆర్.డి.ఎస్. హెడ్ వర్క్స్ చూసిన తరువాత ఆనాడు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు గెస్ట్‌హౌజ్‌కు మమ్మల్ని తీసుకుని పోయినపుడు మేము కూర్చుని మాట్లాడిన తరువాత ఆ మినిట్స్‌ను వ్రాసారు. సంబంధిత ఎస్.ఇ.గారు ఆ వ్రాసిన మినిట్స్‌ను మాకు చదివి వినిపించి, అవన్నీ టైప్ చేయించుకొని వచ్చిన తరువాత, ఆయన ఏదైతే వ్రాతపూర్వకంగా చదివి వినిపించారో అందులో అదే వుందనుకుని మేము సంతకం పెట్టాము తప్ప అది ట్యాంపర్ చేస్తారని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఆ జిల్లాకు అన్యాయం జరుగుతోందనే విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

( మైక్ కట్ చేయబడింది )

( డా. జి.చిన్నారెడ్డిచే అంతరాయం )

చైర్మన్ ః మీరు కూర్చోండి, మీకు కూడా ఛాన్స్ వస్తుంది. You are one of the signatories.

డా. జి.చిన్నారెడ్డి ః సర్, వారిని అడుగుతున్నది ఒక్కటే. ఈనాడు ఆర్.డి.ఎస్.కు గత 20 సంవత్సరాల నుంచీ 6 టి.ఎం.సి.ల కంటే ఎక్కువగా నీరు వస్తున్నదేమో చెప్పమనండి. దిగువన వున్న కె.సి. కెనాల్ క్రింద వుండే వారు వారికి రావలసిన 39.9 టి.ఎం.సి.ల కంటే ఎక్కువ నీరు తీసుకుపోతున్న విషయం వాస్తవం కాదా అనేది చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కె.దయాకర రెడ్డి (అమరచింత)ః అధ్యక్షా, చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. వారు ఒకటే ఆలోచన చేసుకోవాలి. ఆర్.డి.ఎస్.లో గత 50 సంవత్సరాల నుంచీ ఈ జిల్లాకు ఏమైనా న్యాయం జరిగిందా అనేది వారు ఆలోచించుకోవాలి, వారు మరచిపోయారు. న్యాయం జరగలేదనే విషయం అసెంబ్లీలో చర్చకు వచ్చినపుడు గౌరవ స్పీకర్ గారు ఒక కమిటీని వేసారు. ఈ కమిటీ అక్కడకు వెళ్లి స్లూయిస్‌లు అన్నీ పనిచేస్తున్నాయని తీర్పు ఇచ్చారు. అది తెలియక మేము డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో నేను, గౌరవ జనార్ధన రెడ్డిగారూ కూర్చుని, రైతాంగం అవసరాల మేరకు అవి తప్పు వున్నాయి, పని చేయాలని నిర్ణయం తీసుకున్నాము. నిర్ణయం తీసుకునేటపుడు ఆ రోజు సంతకాలు చేసిన శాసన సభ్యులు అదే డి.డి.ఆర్.సి.లో వున్నారు.

వారు సంతకాలు చేసిన సంగతి మాకు చెప్పలేదు. ఒక గౌరవ సభలో గౌరవ స్పీకర్‌గారు వేసిన కమిటిని మేము వ్యతిరేకించే పరిస్థితులలో లేము. ఆ జిల్లాలో మాకు జరిగిన అన్యాయం అట్లా వుంది. 9 స్లూయస్‌లు పని చేయవని చెప్పి సంతకాలు పెట్టిన తరువాత మహబూబ్‌నగర్ జిల్లాలో 9 స్లూయస్‌లను తెరవమని మేము అడిగాము. అప్పటికే మూడు తెరచి వున్నాయి. మిగిలిన వాటిని కూడా తెరవమని అడిగాము. అత్యున్నతమైన ఈ సభ ద్వారా స్పీకర్‌గారు అపాయింట్ చేసిన

కమిటీతో అక్కడకు వెళ్లి సంతకాలు పెట్టారు. చిన్నారెడ్డిగారు ఒక మాట చెబుతున్నారు. వారంటే నాకు గౌరవం వుంది. లేదని కాదు. అయితే ఎంత గౌరవం వున్నా అవాస్తవాలు ఈ సభ ద్వారా ప్రజలకు చెబుతూ వుంటే మేము విని ఊరుకునే పరిస్థితులలో లేము.

వారు చెప్పిన తరువాత జిల్లా పరిషత్‌లో గొడవ అయితే మేము పరిశీలించాము, వారికి కూడా చూపించాము. వారికి తెలియకుండా ఎమ్మిగనూరు గెస్ట్‌హౌజ్‌కు వెళ్లి సంతకాలు పెట్టామని చెప్పారు. చివరి పేజీలోనే వుంది ఆ వర్డ్. ఎక్కడైతే సంతకాలు పెట్టారో దానికి ఒకే ఒక లైన్ పైన వుంది. మొత్తం 9 రివర్స్ స్లూయిస్‌లను తెరవండి అని వుంది. రవీంద్రనాథ్ రెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, శేషశయనా రెడ్డి గారు, వీరందరూ సంతకాలు పెట్టారు. జిల్లాకు అప్పటి నుంచీ అన్యాయం చేసి ఈ రోజు అన్యాయం జరుగుతోందని కన్నీరు పెడితే వినే పరిస్థితులలో లేము.

( డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డిచే అంతరాయం )

CHAIRMAN: Your name is here. You will get the chance. No interventions please. You will get a chance. Then you can explain. I cannot waste time like this.

( డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి పోడియం వద్దకు వెళ్లారు )

Nobody can ask for a chance as a matter of right. Do not come here. No, Ravindranath Reddy Garu, I cannot give you mike now. మీరిలా మధ్యలో లేచి అడగడం కాదు. Why do you worry about it? You are going to get a chance. Then you can speak. మీ పేరు వుంది ఇందులో. మీకూ చాన్స్ ఇస్తాను. స్పీచ్ మొదలు పెట్టిన తరువాత ప్రతి వారూ ప్రతి ఒక్కరి పేరు చెబుతారు. చెప్పారు కదా అని అందరికీ అవకాశం ఇవ్వమంటే ఎట్లా ?

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్): మెసేజ్ బయటకు ఎట్లా పోతోందో చూడండి.

CHAIRMAN: You will get the chance. ఒక్క 5 నిమిషాలలో ఆయన స్పీచ్ అవగానే మీకు ఇస్తాను. At least, do not argue like this. Kindly oblige. It is not the practice to be encouraged.

( డా. ఆర్.రవీంద్రనాథ్ రెడ్డి తమ స్థానానికి వెళ్లారు )

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి : ఈ రోజు ఈ సభ గమనించవలసిన విషయం ఒకటుంది. ఇప్పుడు తుంగభద్ర ప్రాజక్ట్ రివర్ ఫ్లో తీసుకున్నపుడు అధ్యక్షా, ఎక్కడా లేని విధంగా .........

(డా. జి.చిన్నారెడ్డి తన స్థానంలో లేచి నిలుచుని తనకు మట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు )

CHAIRMAN: Do not talk like this. Chinna Reddy Garu, do not make me feel that I should not give you a chance. I have given you a chance to explain your point. You have explained. I cannot give you another chance. మీరు అబద్ధం చెప్పారని వారు, వారు అబద్ధం చెప్పారని మీరు అనుకుంటూ పోతే ఎట్లా ? No please, do not ask.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి : ఈ రకమైన సిస్టమ్ 150 సంవత్సరాల క్రిందట ఏర్పాటైనది. తుంగభద్ర క్రింద నుంచి వచ్చే నీరు దాదాపు 120 కి.మీ. దూరం నదిలోనే ప్రవహించి ఆర్.డి.ఎస్. దగ్గర డైవర్ట్ అవుతుంది. కె.సి. కెనాల్‌కు వచ్చే నీరు మళ్లీ నదిలోకి ప్రవహించి సుంకేసుల బ్యారేజ్ దగ్గర కెనాల్‌లోకి వస్తుంది. అసలు వాస్తవంగా రిలీజ్ అయిన అసిస్టెన్స్ కాని, ఏమైనా కాని, తుంగభద్ర నదిలో పారడం వల్ల మనకు సేవింగ్స్ లేకుండా పోతున్నాయి. ఇదే కాకుండా ఇంకొకటి కూడా అర్థం చేసుకోవలసిన విషయం ఏమిటంటే ఆర్.డి.ఎస్. అనేది కర్ణాటకలో వుంది.

( డా. జి.చిన్నారెడ్డిచే తీవ్ర అంతరాయం )

డా. జి.చిన్నారెడ్డి : సర్ నా దగ్గర డాక్యుమెంటరీ ఎవిడెన్స్ వుంది. నాకు అవకాశం ఇవ్వండి. ...

CHAIRMAN: Chinna Reddy Garu, please resume your seat. You cannot intervene like this. Everybody has got documentary evidence. No. I am not allowing.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి : ఆర్.డి.ఎస్. కర్ణాటకలో వుంది. ఆర్.డి.ఎస్. ద్వారా కర్ణాటక స్టేట్‌లో 5000 ఎకరాలకు నీరు పారవలసి వుంది. ఆ తరువాత మహబూబ్‌నగర్‌లో 20000 ఎకరాలకు పారాలి.
మ.1.10

ఆ తరువాత మహబూబ్‌నగర్‌లో 80,000 ఎకరాలకు పారాలి. 5,000 ఎకరాలకు బదులు తప్పు చేసి క ర్ణాటక 40,000ఎకరాలకు పారించుకుంటున్నారా లేదా? ఈ విషయం మనం చూడాలి. ఈ రోజు మహబూబ్‌నగర్‌కి నీరు లేకుండా చేస్తున్నది కర్ణాటక రైతులు తప్పవేరే కాదు.

( అంతరాయం )

ఎన్నికలు దగ్గరకు వస్తేనే ఏదో జ్ఞాపకాలు వస్తాయి. ఎన్నికలు ఇంకో ఆరు నెలలకు, సంవత్సరానికి వస్తున్నాయంటే అప్పుడు ఈ ఇష్యూ వస్తుంది. మా జిల్లాలో శ్రీశైలం నీటి గురించి యాజిటేషన్ చేస్తున్నారు. శ్రీశైలం రిజర్వాయరులో 854 అడుగులు మెయిన్‌టైన్ చేయాలని అడుగుతున్నాము. ఇది సాధ్యం అవుతుందా? 70,80 టి.యం.సి. ఇస్తేతప్ప 854 అడుగులకు చేరే పరిస్థితి లేదు. కానీ ఒక వ్యాపారవేత్త వారికి ఒక సొంత పొలం కూడా లేదు, వ్యవసాయదారుడు కాదు. ఆయన పైపులు మ్యానుఫ్యాక్చర్ చేస్తూ, ఒక బిజినెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వీరికి ఒక సెంటు భూమి కూడా లేదు. వీరంతా కొంత మంది కూర్చొని రైతులను తప్పు దోవ పట్టిస్తూ, కర్నూలు జిల్లాలో యాజిటేషన్స్ చేస్తున్నారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇదంతా చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఈరోజు ఆల్‌మట్టి డ్యాం హైట్ పెంచాలని చెప్పి కొంత మంది చెబుతున్నప్పుడు మిగతా ప్రతిపక్షాలు ఖండించవలసిన అవసరం ఉంది. 854 అడుగుల లెవెల్ వచ్చేవరకూ నీరు వదలరాదు. పవర్‌ఛానల్ ఆపాలి. లేకపోతే అక్కడ పూర్తిగా నీటిని అక్కడ లేకుండా చేసినా 854 అడుగులు చేరే పరిస్థితి లేదు. దానికి ఒక్కటే మార్గం లిఫ్ట్ ఏర్పాటు చేయడమేనని మరొక్కసారి ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

ఇంకొక విషయం చెప్పదలచాను. ఈనాడు ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది అత్యంత కీలకమయినది. ఈ ట్రిబ్యునల్‌ని మనం ఎలా పెట్టాలి, ఏ రకంగా చేసుకోవాలని చూసుకోవడం అత్యంత ముఖ్యమయిన విషయం...

శ్రీ జి. చిన్నారెడ్డిః వారు నా పేరు తీసారు. నేను మాట్లాడతాను, డాక్యుమెంట్ ఉంది...

ఛైర్మన్ః ఇక నుండి ఇలా అయితే ఎలా? వారు మాట్లాడుతూ ఉంటే ఇలా చేస్తే ఎలా? వారిని పూర్తి చేయనివ్వండి.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డిః నేను వారి పేరు తీయలేదు. .

( అంతరాయం )

ఛైర్మన్ః ఇది ప్రాపర్ కాదు. You are going to get chance. You say something. He says something. This is continuing. You get a chance and you deny it. Rajasekhara Reddy garu, kindly conclude.

శ్రీ జి. చిన్నారెడ్డిః వారు తప్పు చెప్పారు.

ఛైర్మన్ః రాజశేఖరరెడ్డిగారూ కంక్లూడ్ చేయండి.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డిః ఇది అత్యంత ప్రధానమయినది. మనం గుర్తించుకోవాలి. కృష్ణా జలాల మీద చర్చ జరుగుతున్నప్పుడు మనం గుర్తించుకోవలసింది, ఈ అంతరాష్ట్ర వివాదాలు జరుగుతున్నాయి. దాని మీద ఒక ట్రిబ్యునల్ ఏర్పాటయింది. కొద్దిగా జాప్యం జరిగినప్పటికీ, దీని మీద మనం మన యొక్క వాదనను ఏ రకంగా వినిపించి మన హక్కులను కాపాడుకోవాలనేది అత్యంత ప్రధానమయిన విషయం. మనకు రావలసిన నీటిని సాధించుకొని ఆ తరువాత ఏ రకంగా మనం అంతకుముందే బచావత్ అవార్డ్ ద్వారా ప్రాంతాలవారీగా ఏ రకంగా నిర్ణయాలు తీసుకున్నామో ఆ రకమయిన నిర్ణయం తీసుకోవచ్చు. వాస్తవంగా ఈ నదీ జలాలనేది నేషనల్ ప్రాపర్టీ. వీటన్నింటినీ ఇంతకుముందు చెప్పినట్లు కేవలం ఒక ప్రాంతానికి ఒక రాష్ట్రానికి చెందినవిగా ఇవి మా ఆస్తులు, ఇది మాదిఅని చెప్పే పరిస్థితి ఉండకూడదు. ఈ రోజు వాస్తవంగా ఈ జలాల వివాదాలు అన్నీ చూసినట్లయితే ఈ మొత్తం పరీవాహక ప్రాంతాన్ని అంతా ఒక యూనిట్‌గా గుర్తించవలసిన అవసరం ఉంది. కృత్రిమమయిన రాష్ట్ర సరిహద్దులు మనం నిర్ణయించుకున్నవి. అయితే ఈ సరిహద్దులు నిన్న మొన్న పెట్టినవి. కానీ నదీ జలాల పరీవాహక ప్రాంతాలు మన నాగరికత ఉన్నప్పటినుండి ఉన్నవి. నేను తమ ద్వారా మనవిచేసేదేమంటే, ఈ పరీవాహక ప్రాంతాలు ముఖ్యంగా కృష్ణానది పారే ప్రాంతాలన్నింటిని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. దీనిని డివైడ్ చేసి చూడకుండా యూనిట్‌గా తీసుకుంటే బాగుంటుంది. ఈ ట్రిబ్యునల్ అనేది అప్పుడప్పుడు ఏర్పాటు అవుతుంది. వివాదం వచ్చినప్పుడు వస్తుంది. 20, 25 సంవత్సరాలు టైమ్ లిమిట్ పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నాము. అలా కాకుండా ఒక ట్రిబ్యునల్ శాశ్వతంగా ఏర్పాటు చేసుకోవాలి. ఒక్కో పరీవాహక ప్రాంతానికి పర్మనెంట్‌గా కంటిన్యూగా ఉండే ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందనీ, దానిలో నిపుణులు, సలహాదారులను, సుప్రీం కోర్ట్ జడ్జ్‌ను సభ్యులుగా పెట్టుకోవడం మంచిది. అది కంటిన్యూయస్‌గా ఉండాలితప్ప ఇప్పుడు ఫార్మ్ అయి ఒక అవార్డ్ ఇచ్చి మళ్లీ 25 సంవత్సరాల వరకూ పలకరించకపోవడం అనేది అన్యాయం అవుతుంది. వివిధ రాష్ట్రాల్లో ఈ పవర్ ఛానల్స్ ఈ నదీ మీద ఎంత అవుతుంది, ఎంత ఆయకట్టు ఉంది, ఎంత నీరు అందుబాటులోకి వస్తుంది, ఎన్ని లక్షల ఎకరాలకు నీరు పారాలి, ఇవన్నీ గమనించి, ఏ రాష్ట్రం ఎంత బెనిఫిట్‌తో ఉందనేది లెక్క కట్టవలసి ఉంది.అదీకాకుండా, ఒక టైమ్ లిమిట్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఏర్పాటయిన ట్రిబ్యునల్ గురించి చెప్పదలచాను. 1961లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు అయితే, తుది తీర్పు 16 సంవత్సరాలకు అంటే 1976లో వచ్చింది. అంటే దాదాపు 15 సంవత్సరాల వాల్యుబుల్ టైమ్ తీసుకుంది. తమ ద్వారా మనవిచేసేదేమంటే కె.సి కెనాల్ విషయంలో

నాగార్జునసాగర్, తెలుగుగంగ, ఎస్.ఆర్.బి.సి పవర్ ఛానల్, నాగార్జునసాగర్ లెఫ్ట్, రైట్ కెనాల్, కృష్ణా బ్యారేజ్ ఏవయినా ఈనాడు మనకు ఉన్న వనరులు, గోదావరి నది ఈ రాష్ట్రానికి అత్యంత కీలకమయినవి.

ము.1.20

ఒక వైపున ఫ్లడ్స్ వస్తున్నాయి. నేను ఒక విషయాన్ని స్టడీ చేయాల్సిందిగా కోరుతున్నాను. 1945వ సంవత్సరంలో శొంఠి రామమూర్తి గారు ఇచ్చిన ప్రపోజల్‌లో పైలవరం డ్యామ్ ఒకటి. దీని విషయం స్టడీ చేసి అక్కడ ఉన్న నీటిని కృష్ణా బ్యారేజీకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణాలో ఇబ్రహీం పట్నం ఉంది. అక్కడ ఒక వాగు ఉంది. ఈ వాగుని చిట్యాల దగ్గర ఎక్కడికైతే కృష్ణా నది వస్తుందో ఆ చిట్యాల గ్రామం దగ్గర ఈ కృష్ణా నదిలోకి గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రపోజల్ ఉంది. ఇది చీప్‌గా వర్కౌవుట్ అవుతుంది. దీనిని తీసురావాల్సిన అవసర ఉందని తెలియజేస్తున్నాను.

కె.సి. కెనాల్‌విషయానికి వస్తే, సుంకేసుల డ్యామ్ వద్ద ఒక కన్‌స్ట్రక్టెడ్ స్లూయిస్ ఉంది. 8,9వందల క్యూసెక్‌ల నీరు ఏదైతే డ్రా చేస్తున్నామో అది అత్యంత విలువైనది. 4.55 టిఎమ్‌సి ల నీరు తుంగభద్ర డ్యామ్‌లో కె.సి. కెనాల్‌కి మాత్రమే ఉంది. ఆ నీరు అత్యంత విలువైంది. కర్నూలు నుండి కడప వరకు నీరు తీసుకు వెళ్లాలంటే రీ జనరేషన్ చేయాలి. లేకపోతే తుంగభద్ర డ్యామ్‌లో ఉన్న 8,9 టిఎమ్‌సి లు రీజనరేషన్‌తో ఉంది. అది వదిలితే దాదాపు మూడు వేల క్యూసెక్కులు కెనాల్‌లోకి వెళ్లాలి. ఆ స్లూయిస్ ద్వారా మనం వదిలితే 9వందల క్యూసెక్‌లు నదిలోకి పోవడానికి వీలు ఉంది. అంతకు ముందు ఉన్న వెంట్ 67 క్యూసెక్కులు పోవడానికి మాత్రమే ఉంది. ఆ 67 క్యూసెక్కుల మాత్రమే కుదించి కెనాల్‌లోకి త్వరగా నీరు రిలీజ్ చేయాలి. కనీసం , ఒక పంటకైనా కడప జిల్లాకి నీరు ఇప్పించాలని ఇరిగేషన్ మంత్రి గార్ని కోరుతున్నాను.

కె.సి. కెనాల్‌ది ప్రత్యేకమైన కెనాల్ సిస్టం. దీంట్లో తుంగభద్ర నది నుండి వచ్చిన నీరు, రాజోలీ బండ ఆయకట్టుని దాటి సుంకేసులకు వచ్చే నీరంతా నదిలోనే ప్రవహించాలి. ఆ తరువాత 120 కిమీ లాకింగ్స్ వరకు కెనాల్ సిస్టమ్ ఉంది. మళ్లీ నిప్పుల వాగు నది ఉంది. నిప్పుల వాగులో కలిసిన నీరు మళ్లీ అక్కడ నుండి గాలేరులో కలిసి, ఆ తరువాత సంతజుట్టూరులో అప్‌డేట్టై కుందులో కలిసి కడప వరకు వెళుతుంది. ఈ కెనాల్ సిస్టమ్ పకడ్బందీగా ఏర్పాటైనది కాదు. నదులు, కెనాల్స్‌తో కూడుకొంది. కాబట్టి, చాలా వేస్టేజీ జరుగుతోంది. దీనిని త్వరలో లిఫ్ట్ ద్వారా సప్లిమెంట్ చేయాల్సిన అవసరం ఉంది. 39.9 టి.ఎమ్.సి.ల నీరు కెనాల్‌కి అందడం లేదు. ఈ నీరు వారుచూపిస్తున్న లెక్ఖల కంటే చాలా తక్కువగా ఉంది. కేవలం ఒక లక్షా20వేల ఎకరాలు పారుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ కెనాల్ సిస్టంని మనం పూర్తిగా రెండు లక్షల 80 వేల ఎకరాలకు పారాలంటే లిఫ్ట్ తప్ప మరొక మార్గం లేదు. అనేక రకాలుగా ప్రజానీకాన్ని తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఈ రోజు మాట్లాడుతున్న వారు కె.సి. కెనాల్ ద్వారా అన్యాయం జరుగుతోందంటే పట్టించుకోలేదు. తుంగభద్ర డ్యాం దగ్గర అన్యాయం జరుగుతందంటే పట్టించుకోలేదు, ఈనాడు ఆయకట్టు ఎలా రక్షించుకోవాలన్న విషయంలో సలహాలు ఇవ్వలేదు. వీరు ఇప్పుడు మాత్రం ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారు.

ఛైర్మన్ :- ముగించండి. గంటల గంటల సేపు మాట్లాడితే ఎట్లా? క్లోజ్ చేయండి. ట్రెజరీ బెంచెస్ వారే ఇట్లా చేస్తే ఎట్లా ?

శ్రీ బి. రాజశేఖరరెడ్డి :- ప్రతిపక్ష నాయకులు, గౌ. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు మా రాయలసీమ ప్రాంతంకి చెందిన వారు. మా దుస్థితిని దూరం చేయాలంటే ఒకటే మార్గం ఉంది. ముఖ్యమంత్రి గారు, రాజశేఖరరెడ్డి గారు ఇద్దరూ కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎమ్. కృష్ణ గారితో మాట్లాడి తొందరగా నీటిని విడుదల చేయించాల్సిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతంగం తరపున చేతులెత్తి వీరికి నమస్కారం చేస్తున్నాను. వెయ్యి దండాలు పెడుతున్నాను. ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష

నాయకులు కర్నాటక ముఖ్యమంత్రిని ఒప్పించి నీరు తీసుకురాకపోతే రాబోయే రోజులో త్రాగడానికి నీరు లభించని పరిస్థితిని ఎదురౌతుంది. దేవుడు కరుణించి వర్షాలు అక్టోబరు మాసంలో వస్తే చెప్పలేము కానీ, ఈ పరిస్థితులే కొనసాగితే చాలా దారుణంగా ఉంటుంది. రైతాంగాన్ని రెచ్చకొట్టి పెట్టారు. ఏ ప్రాంతంలో నీరు ఉన్నా మాకు నీరు ఇవ్వడం లేదన్న పద్ధతిలో ప్రజలు ఆందోళన కు గురి చేస్తున్నారు. లెక్కలు ఉన్నాయి. అందరం కలసి ఒక టీమ్ గా వెళ్లి ఆల్‌మట్టి, తుంగభద్ర డ్యామ్, నారాయణపూర్ వెళ్లి చూసి వద్దాము. కడుపు తరుక్కు పోతోంది. వాస్తవంగా విమర్శించాల్సింది ఆ ప్రభుత్వాలపై తప్ప ఇక్కడ కాదని తెలియజేస్తున్నాను. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందువల్లనూ, రాజశేఖరరెడ్డి గారు సీనియర్ నాయకులేకాక అపారమైన అనుభవం ఉన్నవారు కనుక, కర్నాటక ముఖ్యమంత్రి గార్ని ఒప్పించి నీటిని త్వరలోనే విడుదల చేయించి, మా ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాను. జై జవాన్.... జై కిసాన్.

## ప్రకటన

CHAIRMAN: I am to announce to the House that I have received a communication from the IV Additional First Class Judicial Magistrate, Chittoor stating that Sri C.K. Jayachandra Reddy, MLA was released on bail on 17.9.2003 by the High Court in Cr. Petition No. 4311/2003 dated 16.9.2003.

శ్రీ జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, దయాకరరెడ్డి గారు ఏదైతే రిపోర్టు గురించి చెప్పారో, ఆ రిపోర్టు ట్యాంపర్ చేయబడింది. మీటింగ్ జరిగినప్పుడు మినిట్స్‌ని రికార్డుచేసినప్పుడు, చేతితో వ్రాసిన మినిట్స్ మాకు చదివి వినిపించిన తరువాత టైప్ చేయించినప్పుడు మేము పూర్తిగా చదవకుండా దానిపై సంతకం పెట్టామనే మాట వారు చెపితే, వారు సంతకాలు పెట్టిన లాస్ట్ పేజీలోనే ఆ షైపులన్ని తెరవమన్న మాట వారు చెప్పడం జరిగింది. అదృష్టవశాత్తు ఆ రిపోర్టు కాపీ ఈ రోజు నాదగ్గర ఉంది. లాస్ట్ పాయింట్‌ని చదివి వినిపిస్తాను. "In the event of scarcity arising in the inflows of river the inflows may be regulated to safeguard the interests of the RDS ayacutdars in the ratio of allocation made in the Batchawat Award" అనే మాట ఉంది. మేము కోరింది అదే. బచావత్ అవార్డు ప్రకారంగా 16 టిఎమ్‌సిల నీరు మహబూబ్‌నగర్‌కి రావాలి. గద్వాల, అలంపూర్ ప్రాంతాలకు 87,500 ఎకరాలకు నీరు రావాలనే మాటపైనే మేము పెట్టిన సంతకం ఉంది. కానీ ఏవైతే షైపులన్ని క్లోజ్ చేయమనే మాట చెప్పామో, ఆ 'క్లోజ్' అన్న పదానికి బదులు 'ఓపెన్' అనే మాట వ్రాయడం జరిగింది. అది తప్పు అనే మాట మేముచెప్పడం జరిగింది. ఎవరో చెపితే, మీరు తెలియకుండా ఆ విధంగా చెప్పడం సరైంది కాదని మనవి చేస్తున్నాను.

మ. 1.30

మహబూబునగరులో డిడిఆర్‌సి సమావేశంలో ఆ జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఈ రంధ్రాలు మూయిస్తామని చెప్పడం జరిగింది. దాని తర్వాత, హైదరాబాదుకు వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి గారు మహబూబునగరు జిల్లాకు తెలంగాణా ప్రాంతానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేని సమయంలో ఇదేదో మేము సంతకాలు పెట్టాం, రిపోర్టు ఉంది అని మమ్మల్ని అడ్డం పెట్టుకుని నీళ్లు ఇవ్వడం జరగలేదు.

(అంతరాయం)

శ్రీ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, దయాకర రెడ్డి గారు మాట్లాడుతూ, మేమేదో ఘోర తప్పిదం చేసినట్లు, మా తప్పిదం వల్ల నోరు పెగలకుండా అయిందని, మేము ఏం చేయలేని పరిస్థితి వచ్చిందని చెప్పడం జరిగింది. ఇది నకిలీ ప్రపంచం.

(అంతరాయం)

సిగ్నేటరీలలో ఆయనా ఉన్నారు, నేనూ ఉన్నాను. ఇంకా ఆరుగురున్నారు. సంతకాలు పెట్టాము. మేము ఘోర తప్పిదం చేశామని దయాకరరెడ్డి గారంటున్నారు. అయ్యా, ఇది నకిలీల రాష్ట్రం అయింది. నిన్ననే నకిలీలలో ఎంత జరిగాయో మనం మాట్లాడుకున్నాం. మా పేపర్లను ట్యాంపర్ చేశారు. జీవో ఇష్యూ చేసి, కమిటీ వేశారు. కమిటీ వేసిన తర్వాత ...

(అంతరాయం)

ఛైర్మన్ : సంకినేని వెంకటేశ్వరరావు గారూ కూర్చోండి. ఆయన చెప్పే పాయింట్సు ఆయన చెప్పాలి కదా?

శ్రీ కె. దయాకరరెడ్డి : అధ్యక్షా, నేనిక్కడ చెప్పింది అత్యున్నతమైన శాసనసభలో. గౌరవ స్పీకరు గారు కమిటీ వేశారని చెప్పాను. 1991లోఆ కమిటీలో సభ్యులుగా ఉన్నటువంటి వారు వెళ్లి స్లూయిస్ తెరుద్దామని చెప్పి, ఆ నోట్‌లో సంతకం చేశారు. అది వాస్తవం. ఇప్పుడు వారు చూడకుండా సంతకం పెట్టామని, చివరి పేజీలో పెట్టామని ఇంకొకరూ అంటున్నారు. నకిలీ ప్రపంచం అని అంటున్నారు. అంటే అప్పుడున్నటువంటి గవర్నమెంటు నకిలీదా? ముఖ్యమంత్రి, మంత్రులు నకిలీలా? శాసనసభ్యులు నకిలీలా? ఎవరు నకిలీలు? ఈ శాసనసభను అవమానపరిచే విధంగా మాట్లాడితే ఎలా? గౌరవ స్పీకరు గారు వేసిన కమిటీలో ఆ సభ్యులు ఉండి, 1991లో సంతకాలు చేశారు. దాని వల్ల మహబూబునగరు జిల్లాకు అన్యాయం చేశారు. దానిని కాంపెన్సేట్ చేయడానికి ముఖ్యమంత్రి సప్లిమెంట్ చేస్తూ లింక్ కెనాల్ ఇచ్చారు. ఇదే లింక్ కెనాల్ కావాలని అడిగిన వారు వాళ్లు. ఇప్పుడిలా మాట్లాడుతున్నారు. 1991లో ఇది జరిగింది. కమిటీ రిపోర్టు ఇక్కడ ఉంది. చూసుకోవచ్చు. 3 సంవత్సరాలు వారు శాసనసభ్యులుగా ఉన్నారు. అప్పుడు కరెక్టు చేసుకోవాలన్న ఆలోచన వారికి లేదా? జిల్లాను తీసుకువెళ్లి తాకట్టు పెట్టి, ఈ రోజు దొంగ కన్నీరు కారిస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. వారు రాజకీయాల కోసం ఒక పార్టీలో ఒకరు, వేదిక లెక్కినపుడు ఇంకొకరు. వాస్తవంలో పద్ధతి ఒకటి. అడ్మినిస్ట్రేషను ప్రకారం ఒక శాసనసభ్యుడు గాని, అధికారి గాని, తప్పు అయినా, రైట్ అయినా చేసేటప్పుడు ఆలోచన చేయాలి. అప్పుడు చేయకుండా ఇప్పుడు తప్పు దోవ పట్టించడం మంచిది కాదు. ఆ పేపర్లు సభలో పెట్టండి. ఉన్నాయి.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి : ఇప్పుడు ఇది నకిలీ పేపరు. మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాము. 1991 లో మేము సంతకాలు పెట్టామని చెప్పారు. ఇది ఆ డాక్యుమెంటు. ఈ డాక్యుమెంటు చట్టబద్ధం అవ్వాలంటే ఆ రోజు జీవో ఇష్యూ చేసి, దానికి చట్ట బద్ధత ఎందుకు కలిగించలేదు? ఇది హైటెక్ గవర్నమెంటు. ఎక్కడ పేపరు ఉందో మీరు ఒక బటన్ నొక్కితే కనబడుతుంది. మరి, ఎందుకు 1991 డాక్యుమెంటు 2003 వరకూ కనబడలేదు? దాని తర్వాత మీరు ఎన్ని కమిటీలు వేశారు? ఎన్ని ఎక్స్‌పర్టు కమిటీలు ఎందుకు వేశారు? ఎక్స్‌పర్టు కమిటీ ఇచ్చిన రికమెండేషను మీద మీరు ఎందుకు స్పందించి రూ.70 లక్షలు రిలీజు చేశారు? ఎక్స్‌పర్టు కమిటీ రికమెండేషను ఆధారంగా మీరు తూములు మూయడానికి ఎందుకు ప్రయత్నం చేశారు? ఆ ప్రయత్నం చేసినపుడు ఎందుకు మీరు కత్తులు, కటారులు, బాంబులతో రైతుల మీద దాడులు చేయించారు? ఇవన్నీ మీకు తెలియవా? 1991 నుంచి 2002 వరకూ గవర్నమెంటు ఏం చేస్తున్నదని నేనడుగుతున్నాను. అంటే మీరు ఏది మీకు అనుకూలమైతే, ఏది మీకు అవసరమైతే ఆ పేపర్లను బయటకు తెస్తారు. అవసరం లేనివి మాత్రం బయటకు రావు. మంత్రి గారు డిడిఆర్‌సి మీటింగులో చెప్పారు. 24 గంటలలో మూయిస్తానని చెప్పారు. ఎస్‌పి గారు .. ..

డా. ఎన్. జనార్దనరెడ్డి : అధ్యక్షా, కమిటీలో మొట్టమొదట ఈ సంతకాలు ఫోర్జరీ చేశారా – అది ఒకసారి గౌరవ సభ్యులు చెప్పాల్సిన అవసరం ఉంది. ఒకవేళ అలాంటిదేదైనా చేస్తే చెప్పండి. మనం ఫారెన్సిక్ లేబరేటరీకి పోదాము. వెరిఫై చేద్దాము. కమిటీ రికమెండేషన్సు ఫస్టు రికమెండేషన్ అది. It has recommended that three feet pipes have to be opened immediately. ఇప్పుడు చిన్నారెడ్డి ఏం చెప్పారు? వెంటనే నేను చూడకుండా సంతకం పెట్టానన్నారు. అంటే, ఇంకొకరు లాస్టు

పేజీలో పెట్టామన్నారు.  ఇద్దరూ డాక్టర్సే.  ఇద్దరూ కలిసి చూడకుండా సంతకాలు పెట్టారా?  అలా ఎలా చేశారు?  ఆ నాడు ఈ విషయాలు తెలియక మేము మూయిస్తామని చెప్పాము.  ఈనాడు ఆర్డీఎస్ రైతులను ఆదుకోవాలని చెప్పాము.  వాళ్ల సంతకాలు మేము మూయడానికి అడ్డం వస్తున్నాయి.  వాళ్లు ఆ రోజు చేసిన రికమెండేషనే మాకు అడ్డం వస్తున్నది.  లేకపోతే ఈ రోజుకి అది పూర్తి అయ్యేది.  ఏది ఏమయినా కెసి కెనాల్ ఆర్డీఎస్ గాని, రైతలకు నష్టం కాకుండా వాటర్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. మేము ఇచ్చే తీరుతాము.  ఇంకో మాట లేదు.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 29th September, 2003.

(The House then adjourned at 1.38 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 29th September, 2003)